కై — మంథరా! ఇట్టిసంతోష సమయంబున నీముఖమట్లు వాడి యున్నదనుటకుఁ గారణమేమి?

మం— సరిసరి ఛీ! సంతోషమా! సంతోషమునకు మారు నీభర్త గారిపైని నాకెంత కోపము వచ్చుచున్నది

కై— (నవ్వి) పాపము మారాజుగారిపైఁ గోపమెందుకే?

మం— సరే, మగనిపై నింతైన ప్రేమలేనియవు కాఁబోలును.

"ఏనెట్టి నోములు నోచితినో మంథరా! రాజుగారికి నాపై గల ప్రేమ నాసవతులలో నెవ్వతెమీఁదను లేదుగదా! నామగఁడు నామాట కెదురుచెప్పిన జవదాఁటఁడు సుమీ! నే గీచిన గీతమీఁదనే నిలుచునుగాని మారునోరైన దీయఁడుగదా. ఇంతకు నా పూర్వపుణ్యమేమో కాని నామగనికి నే జెప్పినంత" అని యింత పలుకు డాబులు చెప్పికొనుచుఁ గులుకుచునే యుంటివి. ఎంతవెఱ్ఱిదానవమ్మా!

కై —(సిగ్గునభినయించి) మంథరా, నాయం దాయనకుఁగల వలపే వ్యాపించునని లేదను నా నమ్మకము. ఆయన నన్నుఁ జూడకుండ క్షణమైన నిలువఁగలరా?

మం—ఆ! తెలిసెను! మగువకు భాగ్యములుగల వానిని పిలోటి ముద్దరాలు నమ్మునేమో కాని నెవ్వరును నమ్మఁజాలరు సుమీ!

కై —(చిరునగవుతో), నాభర్తగారి వలపట్టిది కాదు!

మం—ఆ. తెల్లని దంతయుఁ బాలనుకొనుదానికి నంతయు నిక్కముగానే తోఁచును.

కై —మంథరా, అలాగున నిరసించి గుట్టించి చెప్పవద్దు గాని నాభర్తగారి విషయమున అట్లనకుము. నిన్నుఁ బ్రార్థించెదను.

మం—సరే నాకేమిటే. నిప్పునిమిషమే? ఎంతగడుసరి! ఎంతకైన దగినవాఁడే! మెల్లగాఁ నిన్నుఁ బోడిపాడిమాటలతో దువ్వెను, ఏమ

పూరితపుం జిఱునగవుల నవ్వుచు నీ ప్రేమోలం దక్కుచు దాగుచు నిజమైనప్రేమ గలవానివలె నెల్ల పుట్టినప్పటినుండి నటించుచు సమయమునకు మిక్కిలి సంతోషమునం నీ సవతికుమారునకుం బట్టము కట్టుచున్నాఁడు చూచితివా? ఇంతను కడుపులో లేని ప్రేమ గట్టిగఁ గలిగి యున్నచో వచ్చునా? వెఱ్ఱిదానా! నీ యేలితనమే నీ సవతి కదృష్టము పండించినదని ముమ్మాటికి నమ్ముము.

కైక — రఘురాముఁడు రాజుగారికి జ్యేష్ఠకుమారుఁడు గావున నతఁడే పట్టాభిషక్తుఁడు గావలెనుగదా! న్యాయము చేసినంతమాత్రాన రాజుగారికి నాపైఁ బ్రేమ లేదని చెప్పుటకెట్లు వలనుపడును?

మం — దేవీ! రాజుగారికి నీపైఁగల ప్రేమయంతయు నిన్నఁగూడిన యాలోచన సభలోనే వెల్లడియైనది.

కైక — ఏమేమీ! మంథరా. నిన్నటిదినమున సభకూడ నొకటి గూడెనా?

మం — ఆ. సభవంటిదే యొకటి గూడినది.

కైక — సభవంటిదే యననేల?

మం — దేవీ! సక్రమముగ వివరించెద వినుము. ఆలోచన సభకూడినప్పుడు వినయవిధేయతలతో రాజుగారికి "మహాప్రభూ! ఇది తప్పు ఇది ఒప్పు" అని మోమోటములేక తమతమ బుద్ధివిశేషముల నాలది స్పష్టముగా నొక్కి వక్కాణింప జాలిన సభికులున్న నేమి లేకపోయిననేమి. రాజసేవనములో మునిఁగి తేలుచు స్వార్థపరులై రాజానుగ్రహమెట్లైన నెక్కువగా సంపాదింపవలెనను గట్టికోర్కెతో రాజుగారు చెప్పాడినను దానికి వల్లెయని తలలూచుచు వందిమాగధులఁబల్కుచుండెడి విగ్రహపుష్టులతో నిండిన సభ గొల్లవాఁడు కాచెడి గొఱ్ఱెలమందగాని సభయా!

కైక—సఖి ! మరియాసభలో నేమిజరిగినది ?

మం—వెఱ్ఱిదానా ! ఇంకను పెరటిదారినే యుంటివా? సభికులం దఱు మహాడంబరముగావచ్చి సభదీర్చిన తరువాతి నీభర్త చూపినవగలనేమని చెప్పందును? తాను కడువృద్ధుఁడయ్యె నఁట ! రాజ్యముచేసిచేసి విసిగివేసారెనఁట ! ఇంతకు భర తుఁడు వచ్చునంతలోనే ఏమిమునిఁగిపోయినది ! ఇంతలోనే రాజుగారికి ముసలితనము వచ్చెనాయేమి? రాజ్యముపైనింత లోనే విసుగుదలపుట్టెనా? రాజుగారు రామునిఁగూర్చి సభి కులమ్రోలఁగొనియాడిరి. సభికులుగూడ చేతులు జోడించు కొని చిత్తము చిత్తము మీయభిప్రాయమే మాయభిప్రాయ మని తలలాడించి రాముఁడే పట్టాభిషిక్తుఁడు గావలెనని ఏక గ్రీవముగాఁ జెప్పి వెడలిపోయిరి.

కైక—అవును మంథరా ! వారందఱును సరియైన మార్గమునే పట్టి రని తోఁచుచున్నదే. రాముఁడే రాజుఁ కాదగినవాఁడనుటకు రెండభిప్రాయము లుండవుగదా?

మం—దేవి! ఇంత వెఱ్ఱిదాన వేమి ? నీకొడుకేనా అంత తక్కువ వాఁడు. సభలో రాజుగారు రాముడంతటి వాఁడు లేఁడని పెద్ద కృతిఁబాడిరి. కాదనినచో రాజుగారికేమి కోపము వచ్చునో యను భయముచేత నోరెత్తలేక సభికు లందఱును మేలు భళాయని అంగుగా దానికిఁదాళమువేయ సాగిరి. సుగుణ గణాంచితుఁడును శౌర్యసంపన్నుఁడును మహామహిమాన్వి తుఁడునైన నీముద్దు కుమారుఁడా భరతుఁ డీవిషయములో రాజునకుఁ దీసిపోవునో చెప్పుమని గట్టిగ బల్లగుద్ది యడుగుటకు నోరుగల మగవాఁ డొక్కఁడైనను సభయందు మచ్చునకైన లేక పోయె. వారి సొమ్మేమి పోయినది ! ఎవరెట్లు పోయిన వారికేమి ! రాజానుగ్రహమే ' వారికిఁ గావలసినది. రాజ

గాక భరతునకే పట్టము గట్టిద మని యుండినచో చిత్రము, చిత్రము దేవా యని చేతులు జోడించుకొని భరతుఁ డంతటి వాఁడు పృథివిపై లేఁడని గోరంతలు కొండంతలుచేసి యుండును. అంతటిదేకదా న్యాయము.

కైక — మరిథరా, రాతిని నాతిగఁ జేసిన శ్రీరాముఁ డెక్కడ, పిన్న వాఁడగు నాకుమారుఁడు భరతుఁ డెక్కడ ?

మం— దేవీ! మాహాత్మ్యమున కేమి! నీకుమారుఁ డొక్క యాడ రక్కసినిఁ జంపలేఁడా యేమి? నీగర్భమునఁ బుట్టినవాఁడు పిరికి పందయును, నీసవతులకుఁ బుట్టినవారు వీరవరేణ్యులునా? ఏమీ! తాటకను సంహారించుటకు భరతుని బంపమని కోరక విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులను బంపమని కోరుటకు కారణ మేమై యుండును? కారణముకొఱకు దూరము పోనక్కర లేదు. రాజుగారికిఁ గౌసల్యపైఁ గల పాక్షిక బుద్ధియే, చెప్పుడు మాటలవలన నాజడదారినిఁగూడ గట్టిగఁ బట్టుకొన్నది. అందువల్లనే నీసవతులను పెద్దసేసి నిన్ను బెందుసేసినాఁడు. పోనిమ్ము రాముఁడు గొప్ప మహానుభావుఁడందువేమో లక్ష్మణునికూడ నేల బంపమనవలయును. లక్ష్మణుని పాటిసేయఁడా భరతుఁడు? రామభరతులను గోరరాదా మునీశ్వరుఁడు? భరతుఁ డొక్కఁడే పదిమందితాటకలను దెబ్బకు గూల్చియుండునుగదా? రాముఁడు రాతిని నాతినిజేసెనఁట. పాసిబాగుగాసరిపోయినది. విరుద్ధపుమాటలువిరుద్ధపులోకము! ఎట్టివిపరీతములనైనను మునీశ్వరులు పుట్టింపగలరు. నీబోంట్లవద్దఁ జెల్లుబడిసేయఁగలరు. వారినన్న లాభమేమి. ఆమాటలను నమ్మెడివారి ననవలెనుగాని వెనుక, నాపైగోపమువచ్చి నన్నొకసారితిన్ని నా సిగపూవును దెబ్బచ లేకపోయిన రాముఁడు పాదధూళిచే రాతిని నాతిని జేయఁ

గల్గెనా? చాలుంజాలు. ఏటికీ వెఱ్ఱిమాటలు! మునీశ్వరులు చెప్పి
నంతమాత్రాన నమ్మవలయునా యేమి? అందులో సృష్టికిఁ బ్రతి
సృష్టి జేసెడి మునిమాటలనా నమ్మవలసినది.?

కైక—సరిసరి మంథరా! తపోధనుండైన విశ్వామిత్రుఁడబద్ధమాడునా?

మం—దేవి నీకిష్టమైనచో నా సంగతి నమ్ముము లేనిచో ద్రోసివేయుము.
నిన్నుఁ జూచిన నాకు దుఃఖము పొంగిపొరలివచ్చుచున్నది. లోక
మాతయగు నీ సవతి సుఖమువహించి ఆమె నూడిగము సేయు
చుండుటయు ఆగర్భశ్రీమంతముగా బెరిగిన నీవనామక స్త్రీవలె
నుండుటయు రాముఁడు ముందు వెన్కల నరయక రాజ్యమేలు
టయును నారసింహాకారతుల్యుఁడైన నీకుమారుండు పాత్రుఁడై
పిల్లిపిల్లవలె మూలమూలలఁ దిగి యుండుటయును నీ వేలాగు సైరిం
చెదవో కాని నాకుఁ దలపెట్టినచో గన్నులనీరు జొటజొట
గారును. రాముఁడు జ్యేష్ఠుఁడఁట. పెద్దవాఁడు భోగియగుటయు
చిన్నవాఁడు జోగి యగుటయునా? ఒకరికి సున్నమును ఒకరికి
బెల్లమునా! ఇది ఎక్కడి శాస్త్రము! ఎక్కడి న్యాయము!
దేవి ఈ సగతి గట్టిగ నాలోచింపుము. పరిచారిక ఏమోమో
చెప్పుచున్నదని త్రోసివేయకుము. అయిననింతవఱకుఁ జెప్ప
వలసిన యావసరము నాకేమియున్నది? ఏమో మీనాయన
గారు నీతోఁ గూడ నన్ను కరుణించి ఇచ్చుటకుఁ బంపినారుగనుక
చిన్ననాటనుండియు నీయొద్దనేయుండి నీసేవ నేచేయుచు నీవ
ల్లనే బ్రతుకుచు నీయందు ప్రేమ విశ్వాసములుగల దానను
గనుక నీకు గలుగు కీడు నీకిప్పటికిఁ జెప్పకుండినచో విశ్వాస
విహీనను కావలె. భయముచేత నాకు నేను చెప్ప వచ్చితినిగాని
వేరొండుగాదు. పురములో గట్టబడిన పచ్చని తోరణములు,
అలంకారవిభవములును నాకిప్పటికి కంటియెదుట దీపమువలె నాకు
గన్పట్టుచున్నవి. శుభమహోత్సవముఁ జూచి యోర్వలేకు

కూడునాయని అనుమవేమో! అట్లను. నాదేహమునాయు
నొకమూలనుంచి ఆమెసవతి సామ్రాజ్యముతో మహో
త్సవము జరుపుటజూచి సహించగలనా? దేవీ! రేపటినుండి
నీవు నాకు దేవివికావు. నీసవతియగు కౌసల్యయే దేవియును
అన్నియును. నేను నీపరిచారికనుగాను. కౌసల్యకుం బరిచారి
కను. నీపరిచారికనైనచో నన్నుం జూచువారెవ్వరు? రేపంటి
నుండి నీసవతి గర్వమునకుం బట్టపగ్గములుండునా? అమ్మ
య్యో! నన్నుం బ్రతుకనిచ్చునా? నన్ను లెక్కసేయునా? నీ
కుమారుండగు భరతుండూరలేని సమయముం గనిపెట్టిచూడుము
గడుసుది నీసవతిమగని నేలాగున వలలో వేసికొన్నదో? అంత
మాత్రము నీవు చేయలేకపోతివి కదా! భరతుండిప్పుడిచ్చట
నున్నచో నింతవిపరీతము పుట్టనిచ్చునా? ఇంతకుభరతసింహా
సనము పిల్లిపిల్ల కావలసి వచ్చినది. పురుహూతశంబరులకై
ఘోరయుద్ధములో దశరథ మహారాజతనానికి సహాయము
జేసివరములందిన రాజపత్ని, సవతికినొదిగి కూర్చుండవలసి
వచ్చినది. నాకేమిలే, ఏయొడకాం గొడుగు పట్టగలను. ఈచా
కిరియే ఆకౌసల్యకుం జేతును. ఆమెకిష్టముండకపోయెనా, యేలు
టకూళ్ళుదొరకవుగాని బిక్షమెత్తుకొనుటకు దొరకకపోవుగదా!
మొదటినుండియు నాగర్భశ్రీమంతముగ బెరుగలేదు. అందముల
నెక్కలేదు. అప్పుడు పరిచారికను. ఇప్పుడు పరిచారికను. ఎప్పు
డును పరిచారికనే. దేవీ! చెప్పవలసినదంతయు జెప్పితిని. ఇది
యంతయు నీసవతి కౌసల్య చేసిన మోసమని ముమ్మాటికి జెప్పు
చున్నాను. నీ కుమారుండైనం బురమున లేడయ్యె. బాగుగ
నాలోచించుము. తరువాత నీయిష్టము.

కైక—మంథరా! ఏమియు, దోంచకున్నదే. అయిన నేమనెదవే?

మం—వెఱ్ఱిదానా! నేను నీకుం జెడుగు చెప్పుదానను కాను అన్యాయ

ము నాకక్కఱలేదు. రామునియందు నాకు స్పర్థయాయేమి? యెవరినిఁ జూచి యోర్వలేక పోతినో యేమో యిప్పుడీపరిచారికనై యుండవలసి వచ్చినదిగదా! ఈ శిక్షచాలకనా యేమి మఱల పాపము మూటగట్టుకొనుట. కావున నా మాటవినుము. ఆనాఁడు యుద్ధరంగమున నీవందిన వరముల నిప్పుడీయ్యుమని నేఁటిరాత్రి నీభర్తను వేఁడికొనుము.

కైక—ఏవరముల నిమ్మని యడుగుదును ?

మం—దేవీ! దానినిఁగూడ నేనే చెప్పవలెనా? భర్తగారి ముఖముఁ జూడగనే తమకములోఁబడి మఱచెదవేమో జ్ఞాపకముంచుకొనుము. ఒకటి, నీకుమారుఁడగు భరతునకు బట్టముఁగట్ట వలెననియు, రెండు, రాముఁడు పదునాల్గు సంవత్సరములు వనవాసము జేయవలెననియు. జ్ఞాపకమున్నవా? మరచిపోవుగద?

కైక—సరియే. ఆలాగుననే చేసెదనులే నీవిఁకఁబొమ్ము.

మం—(స్వగతము) అబ్బా! ఈకైకనొప్పించుటకు నాతలప్రాణము తోఁకకువచ్చినది. ఓదాశరథీ! చిన్నఁటనాఁట నీవు నన్నుదన్నినందు కిప్పుడా కసిఁదీర్చుకొనుచున్నాను చూడుము. నీపట్టాభిషేకమహోత్సవమంతయు వట్టి బూటకప్రాయమై నాటకతుల్యమైపోవుచున్నది చూడుము. పంటవంటి సూర్యవంశక్షేత్రమున నేను నాటిన ఈకలహబీజమెట్లు మొలచి చిగిర్చి పూచి కాయునో చూడుము. (అని నిష్క్రమించును.)

కైక—ఈమంథర చెప్పినదానిలో కొంత నిజమున్నది కాని లేకపోలేదు. దీనిమాట త్రోసివేయుటకు వీలులేదు. ఇది నాస్వలాభమును నన్నుఁజూచుకొమ్మని చెప్పినది. ఇందుఁ దప్పేమియున్నది? నాక్షేమము చూచునది కనుకను నాయందభిమానమున్నది కనుకను నాకుమారుఁడు రాజైనఁ జూడవలెనని కోరినది. సరియే రాముని నడవులకంపు మనుచున్నదేల?

మొదటికోర్కెకు రాజు నాపై నంతగఁ గోపముఁ దెచ్చుకొనక పోవుసుగాక. రెండవకోర్కెను రాజు విన్నతోడనే నన్నుఁ బ్రతుకనిచ్చునా? అట్టికోరిక నాకొసంగునా? అయిన, ఈరెండవ కోర్కెవలన నాకేమి లాభమున్నది! ఒకవేళ రాముఁడిక్కడనే యున్నచో నన్నదమ్ములకుఁ గలఁతలు పుట్టునని కాఁబోలు నీకోర్కెఁగూడ మంథర బోధించినది. అదియు నొకవిధముగ బాగుగనే యున్నది. ఈవితర్కము నాకేల? "తన్ను మాలిన ధర్మము మొదలు చెడ్డ బేరము" లేదుకదా మంథర చెప్పినట్లు నాస్వలాభమును నేను చూచుకొనియెద. రాజుగారు నా యంతఃపురమునకు వచ్చువేళైనది. నేనామూల ముసుంగువెట్టుకొని కోపమువచ్చినట్లు పరుండియుండెద.

(అని ముసుఁగు వెట్టుకొని పండుకొనుచున్నది.)

ప్రథమాంకము. ద్వితీయరంగము.

(ప్రవేశము. దశరథమహారాజు)

దశ— (అంతిపురముఁ గలయఁబరికించి) ఔరా! నేఁడు కైకాంతఃపురము నలినహీనంబైన సరోవరంబువలెఁ జెన్నఱియుండుటకుఁ గారణమేమియోకదా!

చ॥ తెలివలిపంబునుండి మెయి ♦ దీవియ బంగరు జగ్గుసిగ్గులం
దళుకు తళుక్కనంగఁ దెలి ♦ దంతఁపు గాంతులు వీటికారుచిం
గలసి మెలంగ, చెంగలువ ♦ కన్నులు ముద్దులు మూటగట్టఁగాఁ
గలకల నవ్వు మోముఁగొని ♦ కైక యెదుర్పడదేమి హేతువో!

(కొంచెము ముందునడిచి) మఱి యిచ్చోటెంత చిందరవందఱ నున్నదేమి?

ఉ॥ విప్పిన పుస్తకంబులను ♦ విప్పినరీతిన త్రోసి, గుప్పెటం
గుప్పిన సారెలన్నిఁటిని ♦ గుప్పినరీతినె వీడి, యల్లికం

ద్రిప్పిన సూదులన్నిటిని • దీయక గ్రుచ్చినచొప్పునుంచి నా
యొప్పులకుప్ప కైక యెట • కో చన సౌధము చిన్నవోవఁగన్

ఇందొక్క చెలికత్తెయైనను గానరాదేమి ?

చ॥ కలవగ మ్రొప్పఁ దియ్యవిలు • కాని గుణాలకు విద్య నేర్ప దం
డెలు రవణిల్ల వెంటఁజని • నెన్నడలంచల కిమ్ము నేయఁ దిం
పల మఱగమై నగుర్పొసువ, హాయుగ శిరియ గోటమీట దా
చిలుకల కొల్కి కైక కనుఁ • జిత్రము కానగరాదు నేఁడిటుల్

కై కాంతఃపురమున నాకనాఁడినమును జరుగుచుండెడి యుపచా
రము లేవియు నేఁడు జరుగకుండుటకుఁ గారణమేమైయుండును?

సీ॥ ననుఁ గాంచిలేచి కాం • చన పీఠి గూర్చుండఁ బెట్టి వీచోపుల • వ్విసరదేమొ
సొన్నారి నగిషీలఁ • జెన్నొప్పు పళ్లెమందిడి ఫలాహారమ్ము • నీయదేమొ
గమగమలాడు చె • క్కలపొడిఁ గూర్చిన తెల నాకు మడుపులఁ • దిర్చదేమొ
చలువ పన్నీరుఁ బై • జిలికి యత్తరువిచ్చి యింపుగా వీణ వా • యింపదేమొ
ఎదుటఁ గూర్చుండి హాయిగాఁ • జదువదేమొ
అవనిఁగల వార్తలేమని • యడుగదేమొ
ఇంచుకనిఁ గూర్చి యిట ముచ్చ • టించదేమొ
వలపు తళుకొత్తు నాక్రొమోల • నిలువదేమొ॥

ఔరా! మదీయ ప్రేయసీరత్నము కేకయరాజపుత్రిక నేఁడేమి
వాటిల్లెనోకాని, ఇదిగో, ఈమూలఁ బరుండియున్నది. అకటా!

ఉ॥ మాసినచీరఁగట్టి మతి • మాలిన దానివిధంబుగా నిటుల్
బూసరమైన క్రోధమున • మే నవియం గఠినస్థలంబునం
దీసరణిం బరుండుటకు • నేమికతంబొకొ యేమియాడెనో
గాసిలి కైక యీతెఱఁగ • గాఢపుఁ గోపముఁ జెంద దెన్నఁడున్॥

[సమీపించి] ప్రియకాంతామణీ! అకటా నేఁడేమియో
నావలపులాడి నన్నుఁ జూడకున్నది; పలుకకున్నది. ఇంత దీర్ఘకోప
మునకుఁ గారణభూతుఁ డెవ్వఁడో కదా! నేనిచ్చటకు వచ్చువఱకు

మంధరతోఁగవఁగూడి కైక విలాసముగా నున్నదని వింటిని. ఇంతలో నిమెకీ కోపమెట్లువచ్చినది? నేనేమైన నపరాధము చేసియుంటినా యేమి? కలికీ! నీకేమి యపచారమొనర్చితిని? సత్వరితముగా జెప్పుము.

సీ॥ మిసిమి బంగరుబోలు • మే నేమిచేసెనో పలుకు బంగరుజేసి • ప్రాలెవవని
కలువపూవుల నేలు • కనులేమిచేసెనో శీతకాలఁపుఁజూపు • జిమ్ముచుండె
కెంపులహారము • ల్గిడేమిచేసెనో కెంపులఁ గ్రిగంట • గీటుకొనితె
కొదమతేంట్లనుఁ గేరు • కురులేమిచేసెనో బలవంతముగఁ జిక్కు • పఱచి విడిచె॥
దిద్ది తీర్చిన సిందూర • తిలక మెల్ల
చెమట చిత్తడిలోఁ బడి • చెఱిగిపోయె
కైకను మిగులఁ గోపంబు • గలిగె నకట
విడిచిపెట్టునె వన్నెఁ బూ • విల్తుఁ డీఁకను?॥

ప్రేయసీ నీకుఁగోప మెక్కువైన కొలఁది విషమసాయకుఁడు నాపై మఱింత కినుకఁజెందుచున్నాఁడుసుమీ?

మ॥ తరుణీ ముక్కునఁ గ్రోధమూని చిలుకల్ • దండెత్తిరానిమ్ము; స
త్వరత న్గన్నులనెఱ్ఱజేసి పికముల్ • బర్వెత్తి రానిమ్ము; బం
భరముల్ మాధ్వినిఁ ద్రావి కూఁతలిడుచుం • బైకేఁగి రానిమ్మహా
మరుఁడేమైనను జేయనిమ్మిఁక భయం • బా నీకు నన్నేలినన్॥

కటకటా! ఈతరుణీలలామ కన్నీరు మున్నీరగు నట్లేడ్చుచున్నది.

తే॥ మగువ నీవేఁడికన్నీట • మదనుఁడకట
కఱకు టమ్ములఁ బదునొప్పి • మెఱయునట్లు
కడగుచున్నాఁడు నాగుండె • లడలిపడఁగ
కంటఁ దడిపెట్టఁబోకుమీ • కలువకంటి॥

కైక—(స్వగతము) ఈరాజిప్పుడు మన్మథాయత్తచిత్తుండై యున్నవాఁడు. ఇతనికి మనోజ వికారమును హెచ్చించుటకిదియే సమయము. [ప్రకాశముగా]

ఉ॥ ఈవయునాగారఁపుం జనవు • లీబయకార్యము లిన్నియుం గ్రియా
హీనము, లింక నిక్కవము • లెయ్యవి; నీటను వ్రాయువ్రాఁతలై
అనగరాని త్రైనెలయి • యాకసపు స్నిటి పూవుగుత్తులై
జానగు గాజుపూసలయి • చక్కఁగనుండును కైకపట్టునన్॥

అయ్యో! నన్నేల యలయించెదవు! చక్కఁగా కౌసల్య యింటికిఁ బొండు; మీకు హాయిగానుండును.

దశ — ప్రియురాలా! నీకన్నఁ గౌసల్య యెక్కువదనియా? కౌసల్యా సుమిత్రల యందుకంటె నీయందే నాకెక్కువ తలఁపు వలపును. ప్రియుం డెంతమిక్కుటమైన ప్రేమతో నున్నను నీలాగున దెప్పుచుండుట నీబోఁటి వగలాడికి స్వభావసిద్ధమే కదా.

తే॥ గీ॥ అన్ని మహిమల మాకైక • యెన్నమీరు
నందకత్తియలందున • నందకత్తె
సుగుణముల కెక్క చక్కని • చుక్క కైక
కాలిగోరునఁబోలరే • కాంతలైన॥

కైక — ఇస్సీ! ఏటికీ వట్టిమాటలు?

ఉ॥ కంగులు దేలఁజీరలను • గట్టి చొకారముగా విలాస సౌ
భాంగణము న్వసించు వ • లాతులఁగాంతురెగాని మీకు నా
సంగరమందు ధీరనయి • సాయముఁ జేసిన ముద్దరాలి నె
భంగినిఁ జూతురింకఁ బోఁడి • పల్కులనన్నలయింపఁ బోకుఁడీ

దశ — ఔనౌను, కాంతామణీ! యుద్ధరంగమున నీవు నాకుఁ జేసిన సాయమును స్వప్నమందైనను మఱతునా?

చ॥ అరదముసీలవీడి నడ • యాడకయున్నడ, యుద్ధమధ్యమం
దరమరలేక నీ వ్రేలికి, • యారథ్య లముగాఁగ నీదు వ్రే
లిరవుగఁజొన్పి, శాంతి వహి • యించి, రథంబు జయప్రదంబుగా
జరిపితివీవు, నీకెవరు • సామ్యలు గారు సుమీ తలోదరీ!॥

కైక—పోనిండు, ఆయుద్ధము సంగతియైనను జ్ఞాపకమున్నది అంతియా చాలును.

దశ—ప్రేయసీ! ఆసంగరరంగ మొక్కటియే కాదు. ఆనాఁటి నీసో యగమిప్పటికిని కన్నులంగట్టినట్లున్నది సుమీ!

చ॥ చిడిముడిపడి, లేఁగవునుఁ • జీరచెఱంగు బిగించి, కన్బొమల్ ముడివడఁజూచి ముద్దుమొగ • ముం గదురక్రమ మొప్ప గన్గొనల్ వడివడిఁ గెంపులంగురియ • వైళము శత్రు రిగిన్ప శౌర్యము కడఁ దనువొంది నిల్చెవనఁ • గాఁ దనరారితివీవు కోమలీ!

కైక—నాథా, సిగ్గు మువచింపుము. నీకది యొక్కటియే నా జ్ఞాపకమున్నది?

దశ—ప్రేయసీ! అదొక్కటియే కాదు.

సీ॥ చెలువ నీచెక్కిళ్ళ • నెలకొన్న చెమటబిందువుల రుమాలుచేఁ • దుడిచినాను
పడఁతిరో నీమోముఁ • బైకొన్న కురులొత్తి కొప్పుగాఁ జక్కఁగఁ • గూర్చినాను
తెలఁది నీముత్యాల • పేరులఁ బిరివిప్పి వక్షస్థలిం బొందు • పఱచినాను
అతివ నీయొలివాటు • పరజారకుండఁగా నొయ్యారము గనుండ • నొత్తినాను
ఆచెలువమా చోకారఁపు • టాస్యమా, న
వీనరూపమా, సౌఖ్యమా, • వేయికన్నుల
వానికైన లభించునే • వాలుగంటి
మఱపురావు సుమీ నాఁటి • మురువు లెపుడు॥

కైక—నాథా! అందుకే పొడిమాట లేగదా నాకులాభము?

దశ—ప్రియురాలా! నీవంటి పత్ని నాకుఁ జేకూరినది గదాయని నేను గర్వపడుటయే నీకులాభము.

కైక—మాటలకేమిగాని ఆనాఁడు నాకు రెండువరంబుల నొసంగితిరి జ్ఞాపకమున్నదికద?

దశ—కాంతామణీ! శాత్రవరాజన్య భయంకరుండైన యీ దశరథునిఁ జేపట్టినదానవు నీకులోటు మేమి? రెండువరములుగాదు;

నూరువరములనిచ్చెదఁ బుచ్చుకొమ్ము. లలనామణీ! అప్పటి శత్రునిపై మాటకేమిగాని ఇప్పుడా ఘోరశత్రునిపునన్ను మిక్కిలి బాధించుచున్న వాఁడు. ఎవ్వఁడనవా ? ఘోరమారుఁడు.

చ॥ ధృతి యను మేకుఁ బీడి యరు ♦ దందకనిల్చెను నామనోరథం
బతనుని దాడి కేనిలువ ♦ నాలమునందున వ్రేలుఁ జీలగా
నతికి జయంబు గూర్చిన మ ♦ హాగుణశీలవు నీవు సీలవై
బతపడి తేరుగాసి నను ♦ సాఁగనిచ్చి మరుఁ జయింపుమీ॥

కైక—నాథా! నూరువరములు నాకేల? నా రెండువరములు నాకిచ్చి నఁజాలును.

దశ—రామామణీ! నీకేమిలోపమున్నది?

సీ॥ కళ్యాణగోత్రంబుఁ ♦ గావలెననెదవా కళ్యాణగోత్రంబె ♦ కలదు నీకు
కలితసంతానంబుఁ ♦ గావలెననెదవా కలితసంతానంబె ♦ కలదు నీకు
ఘనతరుపోషణఁ ♦ గావలెననెదవా ఘనతరుపోషణ ♦ కలదు నీకు
కటకసౌభాగ్యంబుఁ ♦ గావలెననెదవా కటకసౌభాగ్యంబె ♦ కలదు నీకు
నేను నీవాఁడనై యెప్డు ♦ నెగడియుండ
గొంతి లేదు నీకెందునఁ ♦ గువలయాక్షి
గొంతి చేయుచున్నాఁడు న ♦ ఘోరమరుఁడు
అతివ లే లెమ్ము నీపుణ్య ♦ మాయె నింక॥

కైక—ఇప్పుడా వరములనుగోరెదను. తప్పక యిచ్చెదరుగద!

దశ—సాధ్వీ! ఏమంత గట్టిపట్టు పట్టితివి? నీకోర్కెలను నేఁ దీర్చ లేననియా?

తే॥ గీ॥ నాకనదిలోనఁ బెరుగు బొం♦దమ్మనైన
మూఁడు కన్నులదొర సిగ ♦ పూవునైన
బడఁతి పాతాళ్ళమణులుగా ♦ పట్టి తెచ్చి
నీయెదుట నిప్పుడుంతునో ♦ నీరజాక్షి॥

కాంతామణీ, సత్యోక్తముగాఁ గోరుకొను మిచ్చెదను. వెట్టివా

నా, ఇంతమాత్రమున కింత జేయవలెనా? ఇదిగో నీచేతిలో జేయివేయు చున్నాను [అటుచేయును]

కైకే — నాథా, ఒకటి, నాకుమారుఁడగు భరతునకుఁ బట్టము గట్టవలెను, రెండు రామునిఁ బదునాలుగు వత్సరములు వనవాసమునకు పంపవలెను.

దశ — హా దైవమా! (అని చెవులు మూసికొని) హరిహరీ! ఎంతమాటాడితివే? ఛీ! ఎంతనీచంపుఁ గోర్కెఁ గోరితివే? పాపము శమించుఁగాత. (సక్రోధుఁడై)

ఉ॥ ఓసి దురాత్మురాల! మహి • మోన్నతధాముఁడు రాముఁ డింతకుం
జేసిన దేమి నీకుఁ దగఁ • జెప్పుము; నోటికివచ్చినట్లుగాఁ
గూసితి వీసుజెంది కుటిల • గొబ్బున నీడుదు ప్రాణమైన నే
నాసుగుణోత్తమున్ స్వదుతు • నా పెఱమాటలఁ గట్టిపెట్టుమీ॥

కైక — నాథా! అంతకష్టమేమునకు? వరములీయనని జెప్పరాదా

దశ — ఓసీ! కాలసర్పమా! నీకుమారునకుఁ బట్టముఁ గట్టుమని కోరుమంటిమే కాని రామచంద్రుని డవులకుఁ బంపుమని కోరదవేలనే, పాపిష్ఠురాలా?

కైక — పుణ్యమునకు నన్నుఁదిట్టెద రేల? మీరే కోరుకొమ్మంటిరి, నేను కోరుకొంటిని. ఇందు నాతప్పేమియున్నది?

దశ — ఓసీ!

శా॥ నీకేతోఁచినదా? విరోధిజనముల్ • నీకిట్లు బోధించిరా?
లోకుల్ కాకులువంటివారలు సతీ • లోలుండు రాజంచు న
న్నేకాంతంబుగ నైనఁ జెప్పికొనరా? • యీ స్వైరిచ్ఛలన్వీడుమో
కైకా! యీనుడు లేరువిన్ననుఁ దిర • సాత్కారంబుగా నవ్వరే?॥

ప్రియసీ! ఇతరవరంబుల వేఁడికొనుము. నామాట వినుము. ఈ తుచ్ఛపుఁ గోర్కెలను విన్నచో ముజ్జగము లట్టుడికిన రీతి నుడికిపోవును.

రాముఁడు మహనీయగుణాభిరాముఁడు, జ్యేష్ఠుఁడు కదా. అట్టివానికిఁ బట్టముకట్టుట తప్పు కాదుగదా?

చ॥ అవమతిగాఁడు నీకుఁ గడుఁ బారఁగ • గన్న కుమారుకంటె నె
క్కువయగు భక్తిఁ గూర్చుఁ • గడుఁ గూరిమితోఁ గనుఁ దమ్ముఁ డాదట
భువి రఘురాముఁ డెల్లరకుఁ • బూసలఁ గూర్చిన దారమైచనున్
సవతికొమారుఁ డంచు మది • సంశయమందకు మబ్జలోచనా॥

కైక—రెండువరములను జెల్లించలేని వారు మీరు నాకు వేయివరములనిచ్చెదరా?

దశ—సతీ! నేనే రాజ్యము చేయుట కియ్యకొన్నచో నీకింతతోఁ జక్క పోవునుగదా? అయినను

చ॥ వసుమతి నింతదాఁక పరి • పాలన మొప్పఁగఁ జేసి చేసి నే
విసికితి దానధర్మముల • పిడకసల్పితి; బీదసాదలన్
వసతులసల్పినాఁడ; మది • వాంఛలు తీరెను నాదుపుత్రులో
పసగల ప్రాజ్ఞులై రి మగు • వా శ్రమఁ జెందఁగ నాకిఁ కేటికిన్॥

చ॥ కొడుకులు తల్లిదండ్రులను • గూరిమి మీఱెడి భక్తితోడుతన్
విడువక పూజ సేయుచు, వి • పర్మలకీర్తుల కెక్కుఁ బృథ్వి న
ల్లడలను రాజ్యమేలుచు, సు • ఖంపడుచుండఁగ లోన సంతసం
బడరఁగఁ జూచుకంటె కల • దా మిథునంబుల కన్యమిద్ధరన్॥

కైక—అట్టిసంతసము నాకెట్లుగలుగును?

దశ—అటులైనచో భరతునకుఁ బట్టము గట్టుమనుము రాముని వనంబులకంపమనెద వేలనే?

కైక—నాథా! ఇనవంశంబున జనియించిన వారలెవ్వరు నింతవఱకు మాటతప్పినవారు కారు పెద్దకుమారునిపైఁ గల ప్రేమచేతఁ దరతరంబులనాఁటినుండియు వచ్చుచున్న సద్యశమంతయు నున్నఁ జుట్టఁదలంచితిరా యేమి?

దశ—ఓసీ! రాకాసీ! ఎన్నిసార్లు చెప్పినను నీమాటనీదేనా? ఇదియే

మికర్మమే ! నీవునాకెక్కడ దాపరించితివే [అనిపంక్తులానుచు]

కైక—

తే॥ గీ॥ వేగ మీామోాల బ్రాణంబు • విడుతునేను
వద్దుముద్దుగ రాముని • మురిపెమిల్లఁ
గనుచుఁ గౌసల్యతో మీారు • కలసిమెలసి
చిలుక గోరింకవలె హాయిఁ • గులుకుఁడికను॥

[అంత నేపథ్యమున వసిష్ఠుఁడు]

చ॥ ఇనకులమందుఁ బుట్టిన న • రేంద్రుని రాజొనరించుపట్టి మే
లినదిదియంచుఁ దమ్మి చెలి • దేంట్లకు చాపి,మరుత్కుమారులఁ
దనిపి; నిశాచరప్రథ న • దల్చి, ద్విజాతి రథాంగమొంటి రాఁ
జనదని పెంటితోఁగలిపి; సారసమిత్రుఁడుదోఁచెఁ; నింత జా
గొనరుచుటేల రండు సుము • హూర్తపు వేళయతిక్రమించెడిఁ॥

కైక—[స్వగతము] అదిగో పురోహితుఁడు వసిష్ఠుఁడు సుముహూర్తపు వేళ దాఁటుచున్నదని తొందరజేయుచున్నాఁడు. [ప్రకాశముగా] అయ్యా వసిష్ఠా, రాముని నొక్కసారి తండ్రిగారు సత్వరితముగ రమ్మనిరని చెప్పి యిచ్చుటకేఁ బంపుము.

[ప్రవేశము రామ లక్ష్మణులు.]

[రామ లక్ష్మణులు నమస్కరించుచున్నారు]

రాము—అమ్మా, ఇంత త్వరితముగ నన్నిచ్చుటకుఁ బిల్చుటకుఁ గారణమేమి? నాయనగారు మమ్ము దీవించక యూరక పడియుండిరేమమ్మా? [అని తండ్రినిఁ జూచి]

శా॥ అమ్మా! నాయనగారు నేఁడిటు విచ • ర్ణాకారులైయుండిరే
మమ్మా! దేహముదార్ఢ్యమంతముగలే • దా! యాప్తులేర్రైనన్

సమోహ్లాదంబుగ నుండలేద! మఱియొ • న్నండైన రవ్వంతయే
మమ్మా నేజనకాజ్ఞదాటితిను స్వ • ప్నావస్థయందైననున్॥

లక్ష్మ—అన్నయ్యా! నాయనగారికి నేఁడేదియో గట్టికోపము వచ్చి
నట్లు వారిముఖారవిందమే చెప్పక చెప్పుచున్నది సు !

కైక—రామా! నాయనగారి యాజ్ఞఁ బరిపాలింతువా ?

రామ—తల్లీ! తల్లి దండ్రులయాజ్ఞ నెరవేర్పని కొడుకుండిననేమి
లేకేమి?

లక్ష్మ—జననీ! తండ్రిగారి సెలవేమని?

కైక—వారియాజ్ఞ యిది. మీలో రాముఁడు పదునాలుగుసంవత్సరము
లరణ్యావాసముఁ జేయవలయుననియు నాకుమారుఁడు భరతు
నకుఁ బట్టముఁగట్టవలెననియు

రాము—ఓ ఇంతేకద! ఇంతమాత్రమునకే నాయనగా రిట్లుండిరే
మమ్మా?

లక్ష్మ—మఱి నాయనగారా సంగతిఁజెప్పక మిన్నకుంటి రేలనమ్మా?

కైక—ఆయన యాజ్ఞ నాయనగారికిమారు నేఁజెప్పినఁజాలదా?

రాము—నాయనగారే చెప్పనక్కఱలేదు. తల్లీ నీవుచెప్పినఁ జాలును

కైక—రామా! దశరథమహారాజుగారన్న మాడితప్పనివారని ప్రసిద్ధి
యేకదా? వారు నాకిచ్చినవరములను నీవుపాటించి యాయన
కీర్తిని శాశ్వతంబుగ నిల్పుము.

లక్ష్మ—రాముఁడరణ్యావాసముఁ జేయవలయుననియా నీకోరిక? నీకా
వర మెుసంగి నాయనగారాసంగతి నన్నయ్యకుఁ జెప్పలేనం
దున దల్లీ నీవుచెప్పుచుంటివా ?

కైక—ఆ. అదియే సంగతి

రాము—జననీ !

చ॥ పితయుఁను సత్యవంతుఁడను • పేరునకెక్కఁగఁ జూచుకొంటె స
మ్మతిముగ నాకు తమ్ముఁడు స • మస్త మహిం దగ నేలుకొంటె నే

స్తుతమతులైన తాపసుల • తో వనివాసముఁ జేయుకంటెనా
కితరఁపుఁగోర్కె లేదు ప్రతి • కించితివమ్మ కృతార్థుఁ జేయుచున్॥

నాయనగారు! లెండు. భూవరంబుల దప్పక పరిపాలించు వాఁడను. ఇంతమాత్రమున కట్లు విచారించుచుఁ బండుకొనెదరా? రాజ్యమేలుటకు నేనైననేమి మాభరతుఁడైన నేమి? ఏలాగునైన మీకుమారుఁడే రాజ్యము చేయువాఁడుగాని యితరుఁడు కాఁడుకదా! తల్లీ! రాజ్యభారము నాభుజములపై బడకుండఁ జేసినందుకు నీకు వేనవేలు నమస్కారముల నాచరించుచున్నాను నమ్మము.

చ॥ జనులకు నెప్పుడొక్కొరువు • సంధిలునో యనుచింత; తెల్లవా
ఱిన దన గుండెఝల్లనుట • రేయిఁబవళ్ళు సుషుప్తిహారము౦
జనమియు; న్యాయమెద్దియను • సంశయమేర్పడుట; రాజ్యపాలనం
బనుటయె కాసి యున్న సుఖ • మందున ధన్యుఁడనైతి నీదయన్॥

తల్లీ! అరణ్యవాసము నీవు నాకుఁ గల్పించినందుకు నీపైని నాకించుకైనఁ గోపము లేదని నమ్మము అరణ్యవాసముఁ జేసియేకదా అనేకసంయమీంద్రులు ముక్తిఁబడసిరి.

చ॥ ఇనరుచి వింతనైనఁ జొర • నీయక పాంథశకుంతరక్షణన్
నెనరునఁ జేయువృక్షముల • నీడలు శైలనిపాతనిర్ఝరీ
జనిత హిమాంబుఫేనములు • చల్లఁగఁజిమ్ముడు చోట్లు స్వైరవ
ర్తనమును బ్రహ్మముంగను పథంబు లొసంగితివమ్మ మొక్కెదన్

నాయనగారు! ఏమట్లువిచారించెదరు? నేను దూరవనాంతరాళమునకుఁ బోవలసివచ్చినదనియా?

శా॥ పోరా! పుత్రులుదూరదేశములకుం • బోల్పొంది సుజ్ఞానులై
రారా! యెప్పుడుఁ దల్లిదండ్రులకడన్ • రంజిల్లుచుం గాలము౦

గారాబంబుగ వెళ్లబుచ్చెదుసుతుల్ • కన్గాన కజ్ఞానకాం
తారంబుంబడి పోవరా! తుద్కిమన • స్తాపంబునం గుందరా!"

నాయనగారు! తల్లిదండ్రులు కొడుకుల నింటనే నిలిపియు
విడువజాలకున్నచో వారెట్లు ప్రాజ్ఞులగుదురు?

శా॥ కారే సూనులు! జ్ఞానహీనులగుచుం • గారాముగానుండరే
వార ల్కీర్తి కెక్కఁ గల్గిరె? వనా • వాసంబుఁ గావించి దు
ర్వారాభీలము మృత్యువుం గెలిచి మా • ర్కండేయుఁడుఁ జ్ఞానియై
సారూప్యంబును గాంచి యాధ్రువుఁడు; శాశ్వత్కీర్తుల న్నిల్పరే?

నాయనగారు! అరణ్యమన నొకవిద్యాలయ మనుకొనుఁడు.
అందరణ్య నివాసుఁడగు మునిబాలకున కెంతలాభము కలుగు
చున్నదో చూడుఁడు.

చ॥ చదువును జంతుశాస్త్రముచు • జక్కనివన్యమృగాళిఁ జూచుచుం
జదువును వృక్షశాస్త్రమును • సాంద్రవిశాల మహీరుహాళిలోఁ
జదువునుచాల నాటికర • సాయన శాస్త్రము లద్రిసీమలం
జదువును సచ్చరిత్రముల • సంయమిచంద్రులలో వసించుచున్॥

తండ్రిగారు! ఒకటిగాదు, రెండుగాదు, పదునాల్గు సంవత్సర
ములడవిలో నేనుండవలసి వచ్చినదను భయమూ లేక, కాంతారవా
సము ప్రాణసంత్రాసమని భయమూ?

చ॥ ముదమునఁబోయి కాన ముని • ముఖ్యునియజ్ఞముఁ గావఁ దాటకన్
సదసద జేసి భూతపతి • చాపమునొందిన పుత్రుఁడెప్పుడే
సదనమునందునున్న నువి • చారమదేటికిఁ దండ్రి! లెమ్మికం
బదియును నాలుగేండ్లలోన • పక్షముగావసియించి వచ్చెదన్॥

నాయనగారూ! లేచి సంతోషముగ నన్నడవికి బంపుఁడు
తమ్ముఁడా! లక్ష్మణా! జానకినొకసారి సృచ్చటకుఁ గొనిరమ్ము
లక్ష్మ—భాగ్యము (అని నిష్క్రమించును)

(లక్ష్మణునితో సీత ప్రవేశించి అందఱికిని నమస్కరించును)

రామ—ప్రేయసీ! తండ్రిగారి యనుజ్ఞ చొప్పున నేనడవిలోఁ జతుర్దశాబ్దంబులు నివాసముఁ జేయఁబోవుచున్నాఁడను. నీవిచ్చటనే యుండుము. నీకేమియు లోపముగలుగదు.

సీత—నాథా! నన్నుఁగూడ మీ వెంటఁ గొనిపొండు.

రామ—ప్రియురాలా!

సీ॥ షడ్రసంబులమీఱు • చవులిచ్చునట్టివే అతివరో కందమూ • లాదులనఁగ
కలరవంబుల దీను • లలరించునట్టివే యబ్జాక్షి ఘోరమృ • గాళులనఁగ
మృదువులై సొగసులై • మెయిదీఁగఁ జెన్నొప్పఁ జేయునట్టివె నార • చీరలనఁగ
కనుసన్న మెలఁగి వి • న్ననువొప్పఁగొల్చెడి చెలిమికత్తెలె క్రించు • చెంచులనఁగ

వింతరంగులచీరల • వేఁడికొంద్రు
వేఁడికొందురు బంగారు • మేడలైన
కోరుకొందురు నారులు • క్రొత్తలరసి
వనికిఁగొంపోవఁగోరదే • వనితయైన

సీత—ప్రాణేశ్వరా! ఏటికీమాటలు!

సీ॥ కందమూలాదులు • కమ్మనివిందులౌ పతిఁగూడి భుజియించు • పడఁతికెపుడు
ఘనమృగారవములు • కలరవంబులగును పతిఁగూడి వినియెడి • పడఁతికెపుడు
నారచీరలు పట్టు • చీరలై తనరారు పతిగూడిధరియించు • పడఁతికెపుడు
క్రించుచెంచుల భయ • మించుకేనియులేదు పతిఁగూడివసియించు • పడఁతికెపుడు

నగలు వగలౌను చీరలు • నారలౌను
మగనివీడి చరించెడి • మగువకెపుడు
కాంతువీడినసతికి సిం • గారమేల
పతియెసర్వంబు దైవంబు • పడఁతికెపుడు॥

నాథా! వేరొండుఁ జెప్పక నన్నుఁ గూడ దీసికొని పొండు. నా ప్రార్థన మంగీకరింపుఁడు॥

రామ—ప్రియే! అట్లనఁబోకుము! దూరమాలోచింపుము.

ఉ॥ అత్తలు మంచివారు, నిను • నాదరమొప్పఁగఁ జూచువారు, నో
రెత్తరు నీకుమాట కౌక • యింత మరందులు గేహమందు నీ
పెత్తనముంచువారెగద • వృద్ధుఁడు మామయు సత్కరంబ నే
వత్తు గృహంబునన్ నిలిచి • భక్తి భజింపుము నత్తమామలన్॥

సీత—హృదయేశ్వరా!

తే॥ గీ॥ అగ్ని సాక్షిగఁ బరిణయం • బైనమిమ్ము
విడిచి గడె యొకయేఁడుగా • గడుపుకొనుచు
సదనమందునుండుటకంటెఁ • జావు మేలు
కావ మీవెంటఁగొనిపొండు • కరుణతోడ

రాము—మనోనాయికా? కొట్టకొనమాటఁజెప్పెదవినుము.

చ॥ ఉరుమృగసంకులంబయిన • యుగ్రవనాంతర మేడయందు న
న్నిరుపమకోమలాంగివగు • నీవుశ్రమింపఁడు టేడ యెంతయో
విరివిగ నీకు మద్దముఱి • పెంబులు సాగుచు పుట్టనింట ని
వరకును వేగమచ్చటకు • నైన మదీప్సితసిద్ధిఁగూర్చుచున్

సీత—ప్రాణేశ్వరా! నేను మీకంతభారముగానొప్పుచున్నాను కదా

ఉ॥ చుట్టఁపుఁజూపుగా సతులు • చూడఁగఁబోదురు పుట్టినింటికి కా
పట్టునఁబెద్దకాలము ని • వాసముఁజేసిన గౌరవంబె? చే
పట్టినదానిఁగూర్చి యిటు • వంటికిచారము లేకయుండ నేఁ
గి బట్టదనిష్టి గూరడవిలోన జని తీర్చుఁడు తండ్రియాజ్ఞనున్

రాము—(స్వ) ఆహా! స్త్రీలెంతకయిన సాహసురాండ్రు (ప్రకాశ
ముగా) కాంతామణీ!

చ॥ మునిపతితోడ నేనరిగి • మున్పడియుంటిని కష్టమందుచే
వనితలు కాననంబునకు • వచ్చుటకుం దగరంచు నింతగా

ననియెదఁగాని వీడఁగల • నా నిను నొక్కనిమేషమైన నో
వనజదళాక్షి యీపగిదిఁ • బల్కెదవేల కఠోరవాక్యముల్॥

అట్లైన నీవుఁగూడ నాతోవచ్చుటకు సిద్ధముగ నుండుము, పొమ్ము.

సీత—భాగ్యము. (నిష్క్రమించును.)

రాము—తమ్ముఁడా, లక్ష్మణా! నామాటవినుము

చ॥ భరతుఁడు పిన్నవాఁడు పరి • పాలనభంగినెఱుంగనట్టి ధీ
వరుఁడగు నా సుమిత్రుఁడును • వైరిపరాక్రమనాశనుండవై
పరగెడినీవునుంగలసి • వానికి సాయముఁజేయుచుండుఁ డే
నరిగెదఁగాననకిప్పుడొక • యడ్డముఁ జెప్పకుమన్న లక్ష్మణా!॥

లక్ష్మ—అన్నయ్యా! నేఁడంతయుఁ జిత్రముగానే యున్నది. (సక్రోధుఁడై) ఇంత ఘోరమా! ఇంత మాయదారితనమా! ఇట్టి ఘోరకృత్యము లిట్టి దుష్టవాంఛలీ సత్కీర్తిగాంచిన సూర్యకులంబునను పుట్టెగా మహారాజైన పంక్తిరథునిఁ జేపట్టిన కేకయరాజపుత్రి కింతతగునా? మనాయనగారియాజ్ఞయందించుకైన సదసద్వివేకముకలదా? ఇంతమాత్రము నొక్కియడుగుటకు మానకర్తలేదా? ఇంతమాత్రముననే తల్లిదండ్రుల కవిధేయత యగునా? ఇంతవఱకేలాగునహో కోపము దిగమ్రింగి యెట్టెట్టులో మీకు భయఁపడి యూరకుంటిని,

చ॥ నలుగురిమ్రోల నిన్నటిది • నంబున నిండగుకొల్వులోపలం
బలికినతండ్రి నేఁడిచట • భార్యవచించినదాని కింతమా
ర్వలుకఁగఁజాలకుండి సభఁ • బల్కినమాటమృషోక్తిఁజేసి యి
ప్పొలఁతుకమాటనిల్పెనిదె • హో మహిఁ గామమహాత్మ్య మెచ్చుటల్

వనవాసమునకేమి! పదునాలుగు సంవత్సరములుగాదు. వేనవేలు సంవత్సరములు చేయవచ్చును. కాని మన తెల్వితేటలఁజూచి దేశమంతయు పరిహాసముఁజేయకుండునా?

ఆ. వె. ఆఁడదానికేమి ♦ యట్టిట్టిదన రాని
కోర్కె దేనినైనఁ ♦ గోరుఁబతిని
తండ్రియూరకుండఁ ♦ దనయుఁ డీలాగునఁ
బంపుసేతుననుట ♦ తెంపుగాదె॥

తే. గీ. సవతితల్లి చెప్పినమాట ♦ సరకు జేసి
వనుల కేగుచున్నాఁడు ♦ తనయుఁ డింత
తెలివితక్కువసుతుఁ డెందుఁ ♦ గలఁడటంచు
నల్గురనఁగూడి పకపక ♦ నవ్వరొకొ నరె॥

ఆ. వె. వనము జ్యేష్ఠునకొగిఁ ♦ బట్టంబుగట్టించి
నిజకుమారుఁ బురికి ♦ నేత జేసె
సవతితల్లి ప్రేమ ♦ చాలగలదుగాన
కైక చేసెనింత ♦ ఘనత మనకు॥

రామ—తమ్ముఁడా! సౌమిత్రి! అంతకోపమెందుకోయి, పిచ్చివాఁడా ఇంతలోఁబోయిన దేమున్నది? సూక్ష్మముగ నాలోచించుము.

తే. గీ. వనికిఁజనుమన్న కైకేయి ♦ మనకుఁదల్లి
మారువలుకకున్న నృపుడు ♦ మనకుఁదండ్రి
నాకుఁదమ్ముఁడు నీకు న ♦ న్న భరతుఁ డిల
నేలు బరులెవ్వరో యిందు ♦ నెంచి చెపుమ?॥

లక్ష్మ—అన్నయ్యా! అట్లైనచో నిన్ను విడిచి క్షణమైన నుండఁజాల, నేనును నీవెంటనంటి యుండెదను, ఛీ, నీవు లేనిచో నాకీ యయోధ్యాపురమేటికి? ఇఁక నీవెన్ని చెప్పినను విననుగాక వినను.

రామ—సరే, అట్లైనచో నీవును సిద్ధముగానుండుము. పొమ్ము.

లక్ష్మ—భాగ్యము (నిష్క్రమించును)

కైక—ఏమి, రామా! ఇంతయాలస్యముఁ జేసిదవు? వల్కలాజినములు ధరించి మునివేషముతో నేనుసూచుచుండఁ బోవలయును సుమీ?

రామ—జననీ!

తే॥ గీ॥ వల్కలమ్ములఁ బైఁదాల్చి • వచ్చువఱకుఁ
కొంచముతడవు నీవక్ష • ల్గించినావు
ఉన్నరీతినె పొమ్మన్న • మిన్నకేను
పట్టణమువీడియుందు • నీపాటి కమ్మ,
అమ్మా! మునివేషముతో వచ్చెదను. సెలవిమ్ము.
(నిష్క్రమించును.)

దశ—ఓసీ! రాకాసీ!

ఉ॥ ఇంతటిక్రూరచిత్తవని • యెన్నఁడెఱుంగక పోతి నింతిగాఁ
బంతమునీవు మత్సుతునిఁ • బాములఁబెట్టుట మేలుగాదు ర
వ్వంతయుఁ జాలిఁబొందవక • టా కులశీలముఁ గూల్చినావు నే
నింతకువల్గురందుఁదల - నెత్తి చరింపకయుండునట్లుగన్
అక్కటా! ఎంతకఠినహృదయమే!

(ప్రవేశము కౌసల్య)

కౌస—హా! నాథా! నేఁగడుపారఁగన్నకుమారుఁడు నీకింత వెక్కసమాయెనా? రాముఁడింతకను వేగయ్యెనా? సుకుమారశరీరుఁడగు నాముద్దుకుమారుఁడు కాంతారములో నుండఁగలఁడా? కొడుకులు లేరని మనమెంతకాలము కొందలమందితిమి ఎన్ని నోముల నెన్ని వ్రతముల నాచరించితిమి; పుత్రకామేష్టి సలిపి యబ్బురముగాఁగన్నకుమారునేనా చతుర్దశాబ్దంబులు విపిన సీమనుండుమట ఇందునకేనా పుత్రులను దలిదండ్రులు కని పెంచుట. భరతునికే పట్టముగట్టరాదా? నాథా! నాముద్దు చెల్లించి రాముని డవ్వులఁ బంపక భరతునకే పట్టముగట్టుఁడు

నేను సంతోషించెదను. కైకా! నాకుమారుఁడైననేమి, నీకుమారుఁడైననేమి, రాజ్యమేలుటకు. భరతుఁడు రాజ్య మేలుట నాకిష్టము లేదంటినా? ఇట్టికోరికలఁగోరుకొందురా? కైకా! నామాటవినుము. భరతునకే పట్టముగట్టుమనుము. కాని రామునిమాత్రము నడవికిఁ బంపవద్దనుము. నిన్ను వేఁడి కొనియెద.

(అనికడ్డముపట్టుకొనును. కైకదూరముపోవును)

దశ—ప్రేయసీ, కోసలరాజపుత్రీ!

మ॥ అతివా! యేమనిచెప్పువాఁడ నిఁక నాయవ్యాజప్రాహంబె యీ
గతికింగారణమయ్యెఁ గైకయొక దు ♦ ష్పాపలోకప్రసర్వంబు గా
జలగూడె న్నను నేమిసేతు నకటా! ♦ సత్యంబుపోనాడ నా
సుతుసన్ప్రియుతసద్గుణాంచితుని నే ♦ జొప్పింపనాకానలోౕ

కైక—ఏమినాథా! వరములియ్యననుము. అంతియగాని నన్నేటికినా సవతిముండలఁ బెండుచేసెదవు;

కౌస—నీవరములెంతనహేతుకములుగనోయున్నవి.

కైక—నామాటనీకెందుకు? నీతోనేనుమాట్లాడితినా యేమి?

దశ—కోసలరాజపుత్రీ! ఎవ్వరినన్న నేమిప్రయోజనము? ఇంతయు నాగతియే నన్నింతవరకుఁ దెచ్చుకొనివచ్చినది.

చ॥ ముదుసలి బంధులోకపరుఁడై ♦ పుత్రుఁడు వానిన వాఁజీవనా
స్పదునిగ నెంచుచుం బ్రతుకు ♦ సజ్జనమాన్యులు తల్లిదండ్రులం
గదఁ దృమఁదొట్టియుండ నుద ♦ కంబులఁదేజనినట్టిపుత్రునిం
బ్రిదరమునేసి కూల్చితి ని ♦ భంబని; యాయుసు దూరకుందునే॥

కౌస—నాథా! ఈచెడుకోర్కెనేదీర్చునని కైకకు గట్టిగఁజెప్పవల దా? నాకుఁ బుత్రవియోగదుఃఖము నెన్నోసఁటిపై వ్రాయఁ బడియుండ మీరెట్లెల వర్ణింతురు?

కైక—నీమగనితో మాట్లాడుకొనునప్పుడు నాపేరెత్తెదవేల?

దశ—ప్రియురాలా! ఇంతకు,

శా॥ వీరాగ్రేసరులైన రాజులడవి • న్వేటాడఁగాఁబోవరే.
లేరే పత్నులకోర్కెలిచ్చుపతులుఁ • లీలావినోదంబుగా
నారా నాకుఁ ఘటిల్లెనింతగతి యు • న్యాయానుసందర్భమై
వేదంబబ్జజ బ్రహ్మకే కలుగఁగా • వజ్జెవ్వఁడో చెప్పుమా॥

అకటా!

తే॥ గీ॥ నేఁడు రాముని రాజుగాఁ • జూడ నెంచి
యనుపుచున్నాను వనవాస • మునకు నతని
దానొకటిదలపఁగ నన్య • థాతలంచు
దైవమింతెపో పురుషయ • త్నంబులనఁగ॥

కైకా! ఇట్టి విరసంపుఁ గోర్కెలనుఁ గోరుదువని యెఱుంగనైతినే నన్నింత మోసముఁ జేసితివి కదా.

తే॥ గీ॥ సతులఁబల్వురఁ జేపట్టు • పతికి నిట్టి
దుర్దశలుఁ దలవంపులుఁ • దోఁచుచుండు
వానినాడించుచుందురు • భార్యలెంతొ
పాలుపుదప్పినవట్టికీ • ల్బొమ్మవలెను॥

(సీతా రామలక్ష్మణులు ముని వేషములతోఁ బ్రవే
అందఱకు నమస్కరించిన తర్వాత)

దశ—హా! యెంతకష్ట మెంతకష్టము. అకటా నేను బ్రతికిననేమి బ్రతుకకున్ననేమి! ఇంతమహానియుఁడైన యీశ్రీరాము నిటులఁ జూచుచున్నానుగదా! ఛీ! నాజన్మమేల కాల్పనా,

సీ॥ అలరులతావులం • జెలువుగ్రొమ్ముడివీడి నెట్టెమ్ముగాజడల్ • జుట్టిరకట
కస్తూరికాగురు • గంధంబుఁ బోఁబెట్టి వెలిమిడిమైనిండ • నలఁదిరకట
కోమలైనపట్టుదు • కూలంబు లెడలించి కఠినవల్కలములఁ • గట్టిరకట
మణిమయాంచితహేమ • మండనంబులుమాని రుద్రాక్షపేర్ల మైఁ • బొదివిరకట
అకట కరములరాజచి • హ్నములవీడి
దండముఁగమండలువుఁ జేతఁ • దాల్చిరకట

కైకచేసినదొగులై • కన్నతండ్రు
ల్లార నాడవులకేగుచు • న్నారె మీరు॥

కైక— నాథా! నన్నింతకు కట్లనరానిమాటలాడెదరు? మీకుమారునిఁ గానకు వెళ్ళవద్దని చెప్పవలెనుగాని నన్నెత్తిపొడిచెదరా?

కౌస- హా! కుమారా! నేనెంతయభాగ్యురాలను. మహావైభవముతోఁ గిరీటముధరించి రాజగుదువనుకొంటిఁగాని యిట్టి సన్యాసివేషముతో నడవికిఁ బయనమై నన్నుఁజూడవత్తువని కలలోనైన నెఱుఁగకపోతిని గదా కుమారా! అకటా! కొడుకును గోడలిని నిట్టివేషములతోఁ జూచుటకుఁ గాఁబోలు నేఁబ్రతికి యుంటిని. హా! దైవమా! ఎవనికైఁ బ్రాణములు పెట్టికొని యుంటినో, ఎవనికిఁ జీమకుట్టినంతమాత్రాన లోకము మునింగెనని యెంచుచుందునో అట్టినాకుమారునకే యిట్టి వ్రాత వ్రాసి పెట్టితివా! హా కుమారా! నేనిఁక జీవింపఁజాలను. నీతల్లినిఁగాంచియైన నేనిట్టి చెఱుపుచేయనని తండ్రితోఁ జెప్పరాద! అకటా!

తే॥ గీ॥ తల్లిఁ గొడుకుల నెవ్వరినో • దయదొలంగి
యెపుడొయెడబాపియుంటినే • నెఱుకమాలి
లేకపోయిన నాకిట్టి • క్లేశమేల
కూడునో చెప్పుఁడీ ముద్దు • కుఱ్ఱలార!

ఓ కేకయరాజపుత్రీ! నామాట వినుము. ఈ ప్రయాణము మాన్పింపుము. కన్నమోహముచేత నిన్నింత వేడికొనుచున్నాను. కాని వేరొంటు కాను.

కైక—(గింజుకొని వెనుకకుఁ బోవును)

కౌస—

తే॥ గీ॥ మగఁడు నీ చెప్పినట్లు • మసలు నేని
నిప్పు మాకంటఁబడి రెట్లు • బాపుకొనుచుఁ

దోడుగఁ బూయఁగఁ గట్టఁగా • నడుగ రాదె
యిట్టివడుగఁగఁ దగునటే • గట్టివాయి॥

రాము — అమ్మా! యేటికీమాటల వ్రియము,

తే॥ గీ॥ కొడుకుపైఁగల ప్రేమ ము • క్కువగ నెంచి
సత్కులాచారముల వీడి • సవతికొడుఁ
గయ్యమాడఁ దగునటమ్మ • కన్నతల్లి
ధవునియాజ్ఞల జవదాటఁ • దగునె సతికి॥

కౌస — హా! కుమారా! ఇట్టి గురాజ్ఞ నెరవేర్చుట కీవేటికయ్యకొం
టివి నాయనా!

రాము — అమ్మా!

మ॥ జననిన్భార్గవుఁ డేమికారణముచే • సంహారముం జేసె; నే
మనిగోవుం దెగటార్చెఁ గుండినుఁడు, నే • నా హేతువుం బట్టియే
జనని! పోవుచున్నవాఁడ వనస • ఞ్చారంబుగా వీఁకఁగా
జనకాజ్ఞన్నెరవేర్చుచో మనసులో • శంకింతురే సత్సుతుల్॥
నాయనగారు! నాకు సెలవొసంగుఁడు నమస్కారము.

(నమస్కరించును)

దశ — హా! కుమారా!

చ॥ శిరముపయిం గిరీటు మభి • షేకపుఁబట్టము ఫాలమందునన్
నిరుపమకాంతులం దెసల • నింపఁగ [illegible]దువరాంబ్రము మంగళా
చరణముఁ బాడి సేసలను • జల్లఁగ వాయిదముల్మ్రోలఁగ సం
బరముగ నాకు మ్రొక్కుటకు • వచ్చుటయా యిది నేఁడు పుత్రకా॥

సీత — మామగారు! నమస్కారము! నాకు సెలవొసంగుఁడు,

దశ —

చ॥ కొలిచితివత్తమామలను • గూర్మి మతింపదుఁ జూచి తెంతయుం
బొలుపగు గీర్తిఁ దెచ్చితివి • పుట్టినయింటికి మెట్టినింటికిన్.

బాలఁతులమిన్న! నీకుసరి • పోలెడు నారులు పుట్టఁబోరు; కోం
దలఁగడకమ్మ దేవుఁడీఁడు • తం దయనీకుఁ జిరాయురున్నతుల్॥

సీత—అత్తగారూ! నమస్కారము- (కౌసల్యకుఁ గైకకు నమస్క-
రించును.)

కౌస—సీతా!

చ॥ పలుకవుమాఱుమాఁట నొక • పట్టున నైనను నాకు; నెప్పుడుం
దలఁగలనాల్కలాగున స • దాచరియించితి వమ్మ! భూమి నీ
వలననె నిల్చియున్నయది • పావనసద్గుణశీల వాపదల్
నిలుచునె పెద్దకాలమిఁక • నీకగుఁగాత శుభంబు కోమలీ!

లక్ష్మ—తండ్రిగారూ! నమస్కారము నేనుఁగూడ అన్నయ్యతోఁ
బోయెదను.

దశ—నాయనా! లక్ష్మణా! కడసారి నే నీకుఁ జెప్పునది వినుము.

చ॥ అరయుము రామునిం జనకు • డట్టుల; జానకిఁదల్లిఁబోలె; భీ
కరమగు క్రూరజంతువులు • కానజరించును నిద్రవీడి రా
తిరి ధను వెక్కువెట్టికడు • దిట్టతఁగావుము వీరి జాగ్రత౯
సురరిపువరాయలున్నవట • సూక్ష్మముగా మది నమ్మఁబోకుమీ॥
అబ్బాయీ శ్రీరామచంద్ర!

చ॥ ఎఱుఁగనివాఁడు లక్ష్మణుఁడొ • కింతయు సీతయు ముద్దరాలు; నీ
వెఱమరలేక వీరి వన • మందునఁ గంటికి ఱెప్పఁబోలె నే
మఱిలక కాచుచుండు మిఁక • మాతయుఁదండ్రియు నీవె వీరికి౯
మఱవకుమయ్య నామతుది • మాటలివేసుమి నీకు రాఘవా!

రాము—తల్లీ! కోసలరాజపుత్రీ! కడసారినీకునమస్కరించుచున్నాను

కైక—నాయనా! (శిరముదువ్వుచు) ఈవనవాసప్రవాహ మెట్టులు
త్తరించెదవో కదా!

రాము—తల్లీ!

మ॥ వనవాసంబు నదీప్రవాహము; తదా • పత్తుల్ తరంగంబు లీ
  తనువే జోకగునావ, సద్విగమనో • ధైర్యంబె చుక్కాను; యీ
  జనుఁడే మారిమికాఁడు మత్పితరునా • జ్ఞాన భక్త్యేచాప, చ
  య్యన నీసత్కృపవాయువుప్పిన ననా • యాసంబుగా దాటెదన్,
అక్కా, తమ్ములు భరత శత్రుఘ్నులు గ్రామాంతరముండిరి.
అమ్మా! కైకమ్మా! వారింటికి వచ్చినవెంటనే మేమీలాగున వెళ్లితి
మని చెప్పుము (అని అందఱకు నమస్కరించి వెళ్ళుచున్నారు.)

అవనిక జారును.

ఇది ప్రథమాంకము.

ద్వితీయాంకము.

ప్రథమరంగము.

(గంగానదీతీరము- రేవు నావ)

ప్రవేశము. గుహుఁడు- మఱిద్దరుపల్లెవాండ్రు.

గుహు___ఓ రేయ్! ఓర్నె గేస్! యామగాలి మాజాయుగా ఎత్తొందేస్
  సా పెత్తు సా పెత్తు.

మొప___ఓర్ కూరలోకి ఏమీ కాపడలేదురా బాబూ! ఓరుంచ్చోస్.
  కూస్ని జల్లలై నా మట్టు కొత్తాను.

రెంప___ఓ రేయ్! నేను కొరమీలు, మట్టగిడసలు, అలుగులు, రొయ్య
  లు, ఇందాకిడినుంచి వలేసిమట్టేను. నేనిత్తానులేరా యియ్యా
  లకు కూసిన్ని.

గుహ___ఓ రేయ్! కొయ్యొత్తోన్. గాలికొత్తామోతే రెక్కలిరిగిమో
  తయి తెడ్డెయ్య లేక.

ముష—ఓర్ ముద్రా మొక్కు కెయ్యేస్

రెం—ఓర్ 'డమ్మార్ తాళ్ళ గట్టిగా మట్టరా

గుహు—ఓరక్క కొత్తా వేటాగ్రిగెడ;

మొ—దెబ్బకాయి, దెబ్బకాయి

రెం—ఓరేయ్, సాప్పిరాయిద్దాకి!

గుహు—ఓరేయ్, తెడ్లమార్ సెయ్యండ్రా

మొ—ఓస్, గాలడిపోయింది రా బాబూ,

రెం—ఓరిందా కేసిన గాల్కి పడమాను గెడిరిగిపోతుందనుకొన్నాను రా బాబూ.

గుహు—ఓస్ సుక్కాని కాగేస్

మొ—ఓస్ నావతిగిలిందెసే! దిగుదిగోస్!

రెం—(దిగి) ఏలేజమ్లా! ఏలేజమ్లా! (అనితోయుచున్నాడు)

గుహు—ఓరేయ్, యేనాడ్రి, యియ్యాలెక్కడా ససి సప్పుడూ లేదు.

మొ—ఓరేయ్, సూడాసే! ఎంతమందొత్తుండాకో జనం ఓ రిసికేత్తే రాలడం లేదురా బాబూ

రెం—ఓరేయ్! రాములోరికి యియ్యాలేంటో సేత్తారంట్రా!

గుహు—నిన్న సూచొచ్చానురే, ఫ్రొరంతా కన్నులాయిబవంగా వుందోసే

మొ—ఓరోరు రా? గుదార్లిచ్చు కాయలు, దబ్బాచనాలు, తులిసిమూసలు, కసాయి వస్త్రాలు, యొలిబుడిది మూసుగాసి, రుసీశ్వర్లోరు వొత్తున్నారు - ఓరిబాబో బూయిర్లాలులాగ ముత్తైదు కూడా వుందోస్- ఓరిబాబూ జనం మూవత్తుండారు.

రెం—యీరంతా యిశారంగా వున్నటుండా రేయిరా?

గుహు—ఓరి శారంగాదు గిశారం గాదు - సరి గంగత్తానాలాడ్తారు కామోసు నా మొగుడు పిల్లాలిద్దరూ వత్తుండారు.

మొ—ఓరిబాబూ! వీరంటయ్యా? ఇందాకన్నుంచి వొల్లో అను
కున్నాను. బాబూదూరాన్నుంచి అనోలు కట్టిలేకపోయినా.
ఓగోరనుకున్నారో, మన రాగవయ్యగోరు, లచ్చుమన్నగోరు
మరిగంట జానికమ్మగోరు. యియ్యాల పట్టాబిసాకం కదంటా
మరి.

(సీతా రామ లక్ష్మణులు పౌరులు ప్రవేశింతురు.)

గుహు—బాబయ్యోరు దండాలండి! యేంటిబాబూ యీలా దయ
శేశారు?

పౌరు—శ్రీరామలక్ష్మణు లరణ్యావాసముబోవుచున్నారు

మొ—ఇందుకేనా బాబూ వూరంతా ఐబవంచేసేను.

రెం—ఇదేరా పట్టాబిసేకం.

పౌరు—కైక రాముని పద్నాలుగేండ్లడవికిబొమ్మన్నది.

గుహు—అయ్యబాబూ! ఎంతపనిసేసిందయ్యా (ముక్కున వ్రేలుంచు
కొనుచు) అయితే మారాజా దశరదంగోరొప్పుకున్నారు
బాబూ?

మొ—ఓరేం శాస్త్రాదురా ఇంటిదాలా సేస్తేను.

రెం—మొన్న నేసూశావుకావురా! మాపల్లి చేమంది? యియ్యాల
కూగ్లోకి కోర్రిమీలే గావాలని గట్టిమట్టుమట్టికూకుంది.
అప్పుడేంచేశా దేవుడాంటూమిట్టమద్దెన్నం వొలసేత్తో మట్టు
కెల్లి తిప్పలుమడి తిప్పలుమడి మెట్టుకొచ్చాను. తాసాన
దియ్యా! దాని పెంకితనంమట్టుకు మెచ్చుకోవాల్రోయి!
తెచ్చిందాకా తిండితిప్పలు లేకుండా అలాగే ముసుగెట్టుకు
మకుకుందిగందా.

మొ—నేనైతేవలచేతానో సూసేవ్ సీతసాదియ్యా అని సిందులు
తొక్కుకుంటూ నాలుగుకేకి అంతకే యినకమోతె తేస్తిర

గేసి నాలుగుతుకుతా! దాంతో జారుదేవరా అని లేసి కూకో
వాలి దెబ్బదేయేంద్రిలోకం కాదంట్రాంమరి.

రాము—ఆహాహా! యేమినాపుణ్యము

సీ॥ బ్రహ్మాదిదేవతల్ ♦ పట్టిమొక్కెడువిష్ణు । చరణాబ్జములదేవి ♦ జనకసీమ
చిన్నిపెన్నెల ♦ కందుశిరముదాల్చినవాని । మనసిగయేతల్లి ♦ మెట్టినిల్లు
ప్రథితభగీరథ ♦ ప్రపితామహులమోక్ష । సిద్ధికే నేదేవి ♦ జీవగఱ్ఱ
పరమపావనతపో ♦ వరకర్ణదీర్ఘను । హారముగ నేయవ్వ ♦ యాడుపడుచు॥
అన్నివైరులకేయమ్మ ♦ యమృతధార జీవతతులకు నేయార్య ♦ జీవనంబు
అఖిలరోగులకేదేవి ♦ యాశ్రయంబు అట్టిగంగనుగనుగొంటి ♦ నహహ నేడు॥

పౌరులారా! నాకొఱకు మీరు చింతిల్లినచో నేమిలాభము!
నన్ను విడువజాలకున్నారు. ఎంతదూరమువచ్చినను మీకు
నా వెంట రావలెనని యే యుండును. నేఁ జేసిన దేమియు లేక
పోయినను నాపై మీకుఁగల ప్రేమాతిశయవిశేష మట్టిది.

పౌరు—హా! దాశరథీ, హా శ్రీరామచంద్ర నిన్ను విడిచిమేమెట్లు బ్రి
తుకఁగలము

రాము—పౌరులారా మిమ్ములనువిడిచి పోవుటకు నాకును గష్టముగ
నేయున్నది. అయినఁ దండ్రిగారి యాజ్ఞయనుల్లంఘ్యము.
ఇంతకు నీ రేడబ్బంబులవనెంత. భరతుఁడుకూడ మీకు సౌఖ్య
కరముగ రాజ్యమేలువాఁడే

(సీతా రామ లక్ష్మణులు నావయెక్కుదురు)

మొ—బాబు బాబు! అక్కడ దిగమోకండి. అది బాడ్రివు బాబు
యిలాగదయసేయండి

గుహు—సీతారామయ్యగోరూ! మీపాదాల దూళి రాతినినాతిని
చేసిందంట. నానావమీదఁమడితే నావేమైపోతుందో మాప్ప
బో కాళ్లు కిందటిమట్టండి బాగాకడుగుతాను (కడుగుచుండఁగా)

రాము—గుహుఁడాసీవుశ్రమఁపడకుము.

గుహు—అయ్యో బాబయ్యగారూ! ఎంతమాటాడేరండీ! ఎప్పుడూ
మీపాదాలకాడోళ్లమే. మీపాదాలు మాకుదొరకాలి కాదండ.

మీరడివి కెల్తున్నారని యిసారమేకానండి బాబూ, మీపా
దాలు నాకుదొరికినాయి. నాకిక కేవలము ఒక్కంటమే - మా
పెద్దలుమేముకూడా తరించాంబాబూ! కైకమ్మగారికే తోసింది
బాబూయింతపూగ. అమ్మగారండీ దండాలు, పడవపూగీసు
లాడుతుంది గట్టిగాపట్టుకుకూకోండి. అయ్యగారూ జానికమ్మ
గారిని గూడా యెల్లమందేమండి కైకమ్మ? బాబోయి ఆడదాని
తో పయనం యేలాగుచేత్తారో

రామ—ప్రియపౌరులారా!

సీ॥ మాతండ్రికడకేగి ♦ మాకుమాఱుగ మ్రొక్కి మమ్ముఁగూర్చిచింత ♦ మానుమనుఁడు
మాతల్లులకుమ్రొక్కి ♦ మాతండ్రిముదుసలి కుపచారములఁజేయుఁ ♦ డుండుమనుఁడు
రాజ్యంబులేదని ♦ రవ్వంతగుందము కైకకు మానమ ♦ ఫ్కారమనుఁడు
భరతన్న భూ ♦ పరిపాలనంబొనరించు టెంతయోమాకును ♦ నిష్టమనుఁడు
పోవుచున్నాము వనుల్లకుఁ ♦ బురమువీడి అఖిలజనులకునివియె జో ♦ హారులనుఁడు
చిరతపోగరిష్టువసిష్ఠు ♦ నరసిమ్రొక్కి తొంటియట్టులదయయుంచు ♦ మంటిమనుఁడు

మఱియు నో పౌరబృందములారా! సాధ్వీమ తల్లుల వద్దకుఁ
బోయి మా నమస్కారము లాచరించి మేమిట్లంటిమని చెప్పుఁడు,

చ॥ తనయులసాగనంపుటకుఁ ♦ దారతిదూరమువచ్చి వీడిపో
మనసుచురాక మాచనిన ♦ మార్గమె చూచుచునిల్చి మమ్ములం
గనమి ననంతదుఃఖమున ♦ గ్రాగుచు మాజననుల్ నిరాశలై
వెనుకకుఁబోవుటముఁ గని ♦ పెట్టితిమంచు వచింపుఁడీదయన్!

మఱియు నోపౌరులారా! కడసారి మీకునేఁజెప్పెడి వాక్యముల
వినుఁడు.

సీ॥ హితులైనమీకు స్నే ♦ హితులైనమీ భరతునిగాపాడుఁ భా ♦ రంబుమీది
పరిపాలకునిపైనిఁ ♦ బరిపూర్ణభక్తితో రహిమీఱమెలఁగు భా ♦ రంబుమీది
రాష్ట్రంబు రమ్యమై ♦ రమ్యముగావ దానికిఁబ్రాపులైనిలుచు భా ♦ రంబుమీది
పరులెత్తివచ్చుచోఁ ♦ బ్రాణముమాలికలేక రణముజయించు భా ♦ రంబుమీది
రాజకీయసభలయందుఁ ♦ బ్రతిభతోడ రాజునకు నూహఁదెల్పుభా ♦ రంబుమీది
వేయిచెప్పఁగనేలనో ♦ విబుధులార, రాజుఁదప్పిగఁజూచు భా ♦ రంబుమీది

అకటా ! నా ప్రియసోదరులగు భరతశత్రుఘ్నులను గడసారిచూచుటకు వీలులేకపోయెనగి ఆయినభరతునితో నిట్లంటినను డు

సీ॥ పరిజనంబిడ్డలంబోలె • రక్షించుశీలమే తనకుప్రాపైనస • ద్భంగువనుఁడు
ఎదిరిన జముసైన • నదలించుశౌర్యమే తనకిష్టసఖుఁడుగాఁ • జనెడువనుఁడు
తనుదీయకవదలఁ • గనిప్రోచుకరుణయే తనకంగదంబుగాఁ • దనరువనుఁడు
తలపోవుచోనైన • నిలిపెడుసత్యంబె తనకిష్టమొసఁగు సం • తానమనుఁడు
శరణుజొచ్చినవరిసైన • సాకుమనుడుఁ బూర్వమాన్యాలజోలికిఁ • బోకుమనుఁడు
పరిజలదేరాజ్యమని గుర్తు • పట్టి తాను మసలుచేసేమమనుచు ము • మ్మాటికనుఁడు

పౌరులారా యింకనుమీరు మీయిండ్లకుఁబొండు, నాయందు దయయుంచుఁడు మీకందఱకు నమస్కారములు (నమస్కరించును)

(పౌరులు నిష్క్రమింతురు)

గుహు—ఓ రేయ్, కట్టుకర్రాడపీకి నావపాయతోయ్యోస్ ! ఎయ్య రాగెడ ! చూత్తా వేమాసె ! (అంతపడవలోనికిబోయినతర్వాత)

సీత—ఓదేవి భాగీరథీ ;

తే॥ గీ॥ కఠినకాంతారవాసంబుఁ • గడపిమేము
కుతుకముననెలు సేరగ • ల్గితిమయేని
బసుపుకుంకుమ్ముఁ జీరనీ • కొసగినిన్నుఁ
గరముఁబూజింతునమ్మ గం • గాభవాని

గుహు—ఓరేయ్ పదపాడండిరా ! తెడ్లెయ్యండోస్

ము—వాటిందినామనసు! నీపైనిసిన్నోడ! రారసిన్నోడా పోరసిన్నోడా! రమణికుప్పలబండి తేరసిన్నోడా॥

గుహు—ఓరేయ్ బాబయ్యగారున్నారేస్.

1 నగలూనానేల్లీసి నారసీరలుగట్టి కైకేసేసినట్టి జోగులైరాఁడవి కెల్తున్నారు కావవేయీరాని గంగమ్మతల్లీ ! ఏలేయి జమ్లా! ఏలేయి జమ్లా!

2 అన్నదమ్ములిద్దరాడితప్పనివారు! అండేము కొండేము లేరుగాఁది సీత అరయవేయీరానీ ఆకాశగంగా- ఏలేయ్ జమ్లా! ఏలేయ్ జమ్లా!

3 మళ్లీవచ్చేదాక మాకేమితో సాదు! నీపైనిపాణాలు పెట్టుకొనియుందుము! దయయుంచుము పైని దాశరథి తండ్రి ఏలయ్యజన్మా ఏలేజన్మా. (అవనిక జారును).

— ద్వి తీ యాం క ము

ద్వి తీ య రం గ ము.

(ప్రవేశము. సీతా, రామ, లక్ష్మణులు)

రాము—అక్కటకటా! ప్రేయసీ! ఈయరణ్యాతలమందు దిరుగాడు విచిత్రజంతువులఁజూపుచు మెల్లమెల్లఁగ మార్గదూరంబు మఱపించుచుఁ గూరుఁడనై యింతదవ్వు నిన్ను నడపించుకొని వచ్చితిని.

మ॥ ఎడుమా పూజ్యమునీశ్వ నీకదములా ♦ నవ్యప్రవాళంబులీ నడచే మిక్కిలిఁజెమ్మటల్గలిగెమే ♦ నన్నీకు నాయూపయుండొడకే; వద్దనిచెప్పినఁ వినక నా ♦ తో వచ్చికష్టంబులం । బడుచున్నావిఁకఁజూడఁజాలనకటా! ♦ పద్మాక్షినీపాట్లనుం।

సీత—నాథా నాకేమియుఁగష్టములేదు. నిన్నుఁజేకొని మీరుకష్టఁ పడుచున్నారుగదాయని నేననుకొనుచుంటిని.

లక్ష్మ—అన్నయ్యా! ఏమి యీచిత్రము

సీ॥ పలుగుతాలమనము ♦ వదలినామైనను పలుగుతాశేయుటఁ ♦ గలిగెమనకు
పంజాదారులవీడి ♦ వచ్చినామైనను పంజాదారులెయుట ♦ వఱలెమనకు
అందలంబులమాని ♦ యరుదేరవనసీమ యందలంబులెయుట ♦ నలరెమనకు
అకులనుఖమింత ♦ చేకొనమైన నాకులనుఖమెయుటఁ జే ♦ కూరెమనకు
ఘనతరుల సేవఁ బాసిన ♦ మనకు నిచట ఘనతరుల సేవయే చాల ♦ గలిగె నమ్మ
అన్నిఁటి మనము వీడనాడి ♦ మిన్నయుండె మనల నవి మాత్రమువిడిచి ♦ మనుట లేదు

అన్నయ్యా! మీరును మిక్కిలిడస్సియున్నారు. ఒకించుక సేపిచ్చటవిశ్రమించుట లెస్స.

రామ—తమ్ముఁడా! అదియేమేలని తోఁచుచున్నది.

లక్ష్మ—అన్నయ్యా! యీపర్ణశాలయందు మీరీతల్పుపైఁ గొంచెము విశ్రమింపుఁడు

రామ—కాంతామణీ! నీవిచ్చటఁగూర్చుండుము.

లక్ష్మ—అక్కటా బంగారుగద్దెపైఁగూర్చుండు మహారాజు నేఁడు తల్పుపై శయనింపవలసివచ్చినది కదా!

రామ—తమ్ముఁడా! విలుకాండ్రమయిన మనకు శరాసనాభ్యాసమొక వింతగాదు గదా. అనన్య వైభవంబులఁ దులతూఁగు జనక మహారాజు నింటఁ గడుగారాబంబుగఁ బెరిగి రాజన్యవరేణ్య వందితుండైన దశరథమహారాజునకు గాదిలికోడలై యీసాధ్వీ మణి మీవదినె యెట్లు కడగండ్లఁ బడుచున్నదో చూడుము.

లక్ష్మ—(దూరముఁజూచి) అన్నయ్యా! ఎవరోగాని సైన్యంబులఁ గూర్చుకొని మనపై కెత్తివచ్చుచున్నట్లు దోఁచుచున్నది. ఆ వంకఁ జూడుఁడు.

రామ—తమ్ముఁడా! మనపైకి దండెత్తివచ్చువారెవరు? మనమెవ్వరికే మపకారమొనర్చితిమి?

లక్ష్మ—అన్నయ్యా! కైకాజ్ఞచేభరతుఁడు భూరిసైన్యంబులఁ గూర్చి కొని మనపైకివచ్చుచున్నాఁడు. మీరిచ్చటనే యుండుఁడు. నేఁబోయి వాని ద్రుళ్ళడంచి వచ్చెదను.

రామ—పిచ్చివాఁడా! భరతుఁడా మనపై దండెత్తివచ్చువాఁడు! భర తుఁడంత యప్రాజ్ఞుఁడుకాఁడు. అయినను తొందరపడెదవేల?

లక్ష్మ—వాహినీగణంబుల దూరమున విడిచి భరతుఁ డొక్కఁడే పాదచారియై వచ్చుచున్నాఁడు.

రామ—మనతో యుద్ధము చేయుటకువచ్చుటలేదు. మనలనుఁజూచు టకువచ్చుచున్నాఁడు. నీ వూరకుండుము.

(ప్రవేశము - భరతుఁడు)

భర—అక్కటకటా,

సీ॥ ఆకాశమొరయు సౌ ◆ ధాగ్రసీమలనుండు ప్రభుఁడు నేఁడున్నాఁడు ◆ పర్ణశాల
గుసుమశయ్యనున్న ◆ గనుగందు సుఖజీవి తాల్మి నేఁడున్నాఁడు ◆ దర్భశయ్య
జిలుగుజరీపాగఁ ◆ జెలువొందు పతి నేఁడు జడజుట్టుకొన్నాఁడు ◆ జడలపాగ
రహివీరుచీనాం ◆ బరశ్రేణి నొప్పుభూవరుఁడు నేఁడున్నాఁడు ◆ వల్కలముల
గొప్పరాజుల గొలువుఁజే ◆ కొనెడి నేత అలరుచున్నాఁడు నేఁడు స ◆ న్న్యాసివలెను
అన్న నిటువంటి దురవస్థ ◆ గన్నవాఁడ కటకటా కైక నను గన్న ◆ కారణమున.

(సీతారాములకు నమస్కరించి లక్ష్మణుని కౌఁగిలించుకొనును)

రాము—తమ్ముఁడా! నీకుం గుశలమా? తమ్ముఁడు శత్రుఘ్నుఁడు సుఖయే? నీముఖమున నేదియో నెవ్వగ తోఁచుచున్న దేమి?

చ॥ మనజనకుండు స్వస్థుఁడొకో? ◆ మాతలు నేమము? పెద్దకోడలి
వ్వనితఁ దలంతురో కొ ◆ యొక పండుగొ పబ్బము వచ్చువేళలన్
మనచిరబంధుమిత్రులకు ◆ మంగళమే వనభూమి కీవు న
న్గనఁగొన వచ్చినాఁడవొకొ ◆ గాదిలి తమ్ముఁడ చెప్పుమీ విసన్

భర—అన్నయ్యా! నాయనగారు స్వస్థులని చెప్పుటకు నోరురాకున్నది

రాము—హా తండ్రీ! హా దశరథమహారాజా! (నేలపై వ్రాలును.)

లక్ష్మ—హా నాయనగారు, మేమిరువురముదగ్గర లేకపోతిమికదా (నేలపై వ్రాలును)

సీత—అయ్యో! మామగారు! మీయవసానదశయందు మీకుపచారముచేయు భాగ్యము నాకు లభించకపోయెను గదా! (అని నేల వ్రాలును.)

భర—అన్నయ్యా! లక్ష్మణా! ఊరడిల్లుఁడు, ఊరడిల్లుఁడు. వదినా! విచారించకుము ఇంతకు నాయనగారి మరణసమయమున దగ్గరనుండుభాగ్యము మనకెవ్వరికిని సంప్రాప్తమైనదికాదు. ఇంతకు (తలవంకించుచును)

రాము—ఏమేమీ! నీవును శత్రుఘ్నుఁడునుగూడ వద్దలేకపోతిరా?

ఉ॥ హా రవికోటితేజ! సుగు • ణాశ్రితకల్ప మహీజ! ఘోరమ
త్తారినికాయగర్వ హర • ణా! జనరక్షణ! సాధుపోషణా!
హా రఘువంశదుగ్ధనిధి సు • ధాకర! యంతటిరాజవైన సుతుల్
చేయవలేకయుండ మృతి • జెందితివే సుతశోక మొందుచున్॥

(కన్నులనీరు తుడుచుకొనుచు) తమ్ముడా భరతన్న! చనిపోవు నపుడు తండ్రిగా రేమనిరి?

భర—అన్నయ్యా నేనుమాత్రము దగ్గఱనుంటినా; తల్లి కౌసల్య యిట్లని చెప్పినది.

కం॥ ఓరామా! యో లక్ష్మణ!
యోరమ్యగుణప్రపూత! యోసీతా! కాం
తారంబున కేగితిరే
హా రామా రామ యనుచుఁ బ్రాణము విడిచెన్॥

అన్నయ్యా, తలఁచుకొన్నకొలఁదిఁ గడుపు దరిగోసికొనిపోవుచున్నది.

చ॥ దనుజుల రూపుమాపి జడ • దారికి యజ్ఞఫలంబుఁగూర్చి యా
జనకుని విల్లువంచిన శ్రీ • శస్త్ర కరాంబుజ యుగ్మమున్ శిలన్
వనితను జేసినట్టి పద • పద్మములం గనులారఁజూడఁగా
మనపగుచుండె రామ యొక • మాటటు రాగదె మన్కువాటగన్॥

అని కలువరించని పూటయే లేదఁట. అన్నయ్యా, ఇఁకనుమిమ్ము జూడననుకొని నిరాశఁజెంది ఓనుగుదోఁచి ఇట్లనుచుండెనఁట.

ఉ॥ హా! యని నెంత వచ్చె నక • ాయనెఁ గాసలఁగుందుచుండె సీ
తా యన్న, నింతమోసవిధ • మాయని నెంతట్టిదానవ్రాసి కై
కాయనె, మిమ్ముఁ బాయఁగల • నా యనె; రమ్మట వేగ రామచం
ద్రాయనె; మాని కావమిది• యాయనెఁ గన్నులనీరు గ్రుక్కుచున్

రాము:—హాతండ్రీ! మాకొరకు బెంగపెట్టుకొని చనిపోతివా? ఇఁక

నుమాకు దిక్కెవ్వరు? మమ్ములనే పెద్దవారలను జేసి నాకము నకేగితివా?.

లక్ష్మ—అక్కటా! తండ్రీ! మీమరణ మెంతవిషాదకరముగనున్నది?

భర—విచారించిన నేమిలాభము!

రాము—హా ప్రపంచమంతయు నాకిప్పుడు వెనుకటివలెఁగన్పడుటలేదు

చ॥ జనకుఁడు పైప[illegible] ◆ సౌఖ్యముగా జరిగించు వేళలం
దనయునకుం జగంబు సుఖ ◆ దంబయి బాధ్యతలేని గేహమై
మనసలరించునట్టి యొక ◆ మాదిరి చెన్నువహించి పోయెఁగాఁ
గనుపడి తండ్రిలేమి నది ◆ కన్పడు గాఢతరాంధకారమై

భర—అన్నయ్యా! లక్ష్మణా! విచారింపక తండ్రిగారికిఁ దర్పణంబుల విడువుఁడు.

(లక్ష్మణుఁడు నీరముఁ దెచ్చుచున్నాఁడు.)

రాము—హా తండ్రీ! హా సూర్యవంశాభరణా! హా దశరథమహారాజ!

తే॥ గీ॥ రుచిరపక్వాన్నఫలముల ◆ రుచులఁ జూచి
విమలగోక్షీరకుసుమాస ◆ వములఁ గ్రోలి
యుండినట్టి నీకకట తి ◆ లోదకంబు
విడుచుచున్నాను కొలుమీ ◆ ప్రీతితోడ!

(రామలక్ష్మణులు తర్పణముల విడుచుచున్నారు.)

భర—అన్నయ్యా! నావిన్నప మాలకింపుము.

చ॥ ఇనకులసింహా! నాకు భువి ◆ నేలుట కిష్టమొకింత లేదు; మ
జ్జననియొనర్చి నింతయుప ◆ చారము మీకని చేనెఱింగి యా
మెను దెగవేయఁబోతిని జు ◆ మీ, వెనుదీసితి నాఁటియాటచే
వినుమిఁక వేగవచ్చి పృథి ◆ వీస్థలి నేలుము నీకు మ్రొక్కెదన్

అన్నయ్యా, కైక నాకుఁ దల్లిగాదు. నాపాలిఁటి యప
కీర్తిదేవత ఛీ! ఆమెముఖముఁ జూడరాదు! ఎంతపనిఁ జేసినది!
(ముక్కున వ్రేలుంచుకొని) అన్నయ్యా,

చ॥ లేనయుఁజవ్వీవు నీసవతి • తల్లిదితప్పు గమింపుమన్న యా
యనయము పుట్టియుండముగ • దన్న పురంబున నేవ యుండినన్
అన్నజునీఁజూడకే చనితి • వన్న గతించినదాని కింతగా
ననుకొనకింటికిం జని మ • హామహిం నేలఁగదన్న వేఁడెదన్

రాము—తమ్ముఁడా! కన్నతల్లి నిట్లు దూషింపవచ్చునా? ఆమె నాకు మేలే చేసినది కాని కీడేమి చేసినది? ఆమెదయవల్ల నీయరణ్య విచిత్రములనన్నిఁటిం జూచుచుంటిని. మఱి రాజ్యమంటివా, నాకు భక్తుండవును, తమ్ముఁడవును బ్రాణుఁడవునునైన నీవేలుచుందువు, నాకేమికొఱంత? నీవు రాజ్యము చేయుటయే నా కిష్టము. నీవింటిదగ్గఱనుండి చక్కఁగ రాజ్యము చేయుచుండుము. కైకేయిపై నాకిసుమంతయుఁ గోపము లేదు. ఆమె తప్పేమియుఁ జేయలేదు. నామాట విని, నీవింటికిఁ బొమ్ము.

భర—అన్నయ్యా.

చ॥ వదినయు మీరునున్ విపిన • వాసము నం గడగండ్లనొందఁగా
ముదమఱి మీఁదుతల్లులొక • మూలగృహంబున నేడ్చుచుండఁగాఁ
బదుగురుఁజేరినాకునను • బొట్టొదవంగ దిసంతుగొట్టఁగా
సరసమునుండుకంటెను శ్మ • శానమునుండుట మేలు రాఘవా॥

రాము—తమ్ముఁడా! నీవన్యథా తలంపకుము; నామాట వినుము. రాజ్యమేలుము.

భర—అన్నయ్యా! మహానీయులును శాంతస్వరూపులును ధర్మమూర్తులునునైన మీకు రాజ్యమేలుట సుంభక్రియగాఁ దోఁచుచున్నది. చిన్నవాఁడను నాకేమి తెలియును?

సీ॥ అనిలాశనుండుర్వి • నాపంగనోపునా వసుమతీశుని బాహు • బలము లేక
చెలియలికట్టతా • జలనిధివద్దునా ధరణీవరునియాజ్ఞ • ధాటి లేక
తొలినడుల్ వివిధజా • తులఁదేల్పఁగలుగునా పృథివీశునిందారు • ప్రేమ లేక

జాబిల్లి వెన్నెలల్ • జనులరంజించునా రాజచంద్రునిదయా • రసములేక
రాజులేకున్న ధరణి స • ర్వంబు; గ్రుంగు జలధిమితిమీఱు ప్రజ్వలగ • చాట్లఁబాల
బడుచు న్యాయప్రియత్వంబు • విడుతురన్న! వచ్చి రాజ్యమేలుము వదినా • వల్లఁగాదు

రాము—తమ్ముఁడా! వేరొండుఁ జెప్పక నీవు నాయాజ్ఞ చెల్లించుము.

భర—అన్నయ్యా! అట్లైనచో,

ఉ॥ రాతిని నాతిఁ జేయఁగ • రమ్యగుణప్రభ వెల్గుధూళిచే
ఖ్యాతినిఁ గొన్న మంగళప • దాబ్జములన్ వహియించు భాగ్యముం
బ్రాప్తిగఁ గన్న మీ గవర • పాదుకలం గొని సన్ముఖంబునం
భూతలమేలుచుందు మిముఁ గొల్పుగ హృత్పుటమందు నిల్పుచున్

కావున దయచేసి మీ పాదుకల నాకిందు.

రాము—సరియే (అని పాదుకల నిచ్చుచున్నాఁడు).

భర—(పాదుకల శిరమందుంచుకొని)

అన్నయ్యా! నమస్కారము. వదినా! నమస్కారము. ఏమహానీ యుఁ డనన్యరాజన్యాభేద్యంబైన శివధనుస్సును ఖండించి వైదేహిని ద్వాహమయ్యెనో, ఏ పావనమూర్తి శైశవ క్రీడగాఁ దాటకయను రాక్షసిని సంహరించి గాధేయుని యజ్ఞసంరక్షణఁ గావించెనో ఏ శాంతస్వరూపుఁడు ఘోర కాంతారంబునఁ జట్రాయిగాఁ బడియుండిన మునిపత్నికి శాపవిమోచనం బొసంగెనో ఏ మహాగుణశీలి తండ్రివరంబులఁ బరిపాలించుటకై ఘోర కాననంబునఁ గళత్రానుజసమేతుండై తిరుగాడుచున్నవాఁడో, ఏ పుణ్యమూర్తి మదగ్రజుఁడో యట్టి శ్రీరామచంద్రుని నేననిశం బును గొల్చుచుందును. ఎయ్యవి నిజధూళిచే రాతిని నాతినిఁ జేయఁగల మాహాత్మ్యముచే విరాజిల్లుచున్నవో, ఎయ్యవి మోరపాతక వినాశకరంబులో, ఎయ్యవి నానామునిజనస్తోత్రపాత్రంబులో యట్టి శ్రీరామపాదంబులఁ దాల్చుచుండు నిప్పాదుకారత్నములనే ధన్యులవద్దికొని ముద్దిడుకొని మదీయమస్తక

తలంపుననే వాల్చుకొనుచున్నాను. నాతల్లి కైక యొనర్చిన మహాపాతకము హరించుఁగాక. నాయపకీర్తి మాసిపోవుఁగాక. అట్టితల్లికడుపునఁబుట్టిన భూరిపాతకము సమసిపోవుఁగాక.

రామ— తమ్ముఁడా!

చ॥ పితరుని చావు నామదికిఁ • బెన్వగఁగూర్చె నటంచుఁ జెప్పి మే
మతివినయంబుతోడ మువు • రమ్మలకుం బదివేలుగా నమ
స్కృతులనుఁ జేసినామనుము • చిన్నలఁ బ్రేమమీఁ గుఱిచ్చి కౌఁగిలిం
చితిమని పెద్దవారలకుఁ • జేయుము మాయభివందనంబులన్॥

తమ్ముఁడా భరతన్నా! మనతల్లుల నెటులఁ గనిపెట్టుదవో సుగుణా! నాతుదిమాటల వినుము.

సీ॥ ప్రజలబిడ్డలఁబోలె • రక్షించుశీలమే నీకుసద్వంశమై • నెగడుఁ గమ్ము
ఎదిరిన జముసైన • నదలించు శౌర్యమే నీకిష్టసఖుఁడుగా • నెగడుఁ గమ్ము
వెనుదీయక నదలఁ • గని పోషించుకరుణయే నీకంగదంబుగా • నెగడుఁ గమ్ము
తలపోవునప్పుడైన • నిలిపెడి సత్యంబె నీకుఁగల్పతరువై • నెగడుఁ గమ్ము
శరణుజొచ్చిన నరిసైన • సాకుమన్న పూర్వమాన్యాల జోలికిఁ • బోకుమన్న
ప్రజలదే రాజ్యమని గుర్తు • పట్టి పుడమి నేలుచుండుట మేలని • యెఱుఁగుమన్న

తమ్ముఁడా నీకిఁకఁ బొమ్ము.

భర— మహాప్రసాదము. (నిష్క్రమించును.)

(అవనిక జారును.)

ద్వితీయాంకము సమాప్తము.

☘ తృతీయాంకము ☘

ప్రథమరంగము.

లంకాపట్టణము.

ప్రవేశము - రావణుఁడు - కుంభకర్ణుఁడు

విభీషణుఁడు - ఇంద్రజిత్తుఁడు.

రావ—తమ్ముఁడా! కుంభకర్ణ! మన రాజ్యవిశేషంబులేమి?

కుంభ—(కునికిపాట్లుపడుచు) అన్నయ్యా! వి- శే- ష - ణ - ము- లా- నాకాఁకలిలేదు.

రావ—తమ్ముఁడా! విభీషణా! ఏమది! నాకాఁకలి లేదనుచున్నాఁడేమి

విభీ—అన్నయ్యా! ఆఁకలిలేక గాదు. నిద్రమత్తుచే నోడలెఱుంగక కలవ రించుచున్నాఁడు గాఁబోలును

ఇం—మేల్కొలుపుదునా?

విభీ—వేయియేనుఁగులు త్రొక్కినను, లక్షసింహములు మీఁదపడి కఱచినను నతనికి మెలఁకువరాదు. కుఱ్ఱవాఁడవు నీవతనిని మేల్కొలుపఁగలవా?

రావ—కుంభకర్ణా! కుంభకర్ణా! (అసిగట్టిగఁ జెవులలో నఱచును)

కుం—ఆఁ. (లేచికన్నులనులిమికొనుచు) అబ్బా! అన్నయ్యా! నన్నిప్పు డెందుకు లేపినారు? (విసుగుదలతో) సంవత్సరమునకుఁ బది మూఁడుమాసములు నిద్రవోయినను నాకునిద్రచాలదు. నాకు నిద్రాభంగము కలిగినా తలనొప్పిపుట్టి ప్రాణాంతక మగును. ఇప్పుడేమి మునిఁగిపోయినది.

రావ—తమ్ముఁడా! మన రాజ్యవిశేషము లేమనియడుగుచుంటిని

కుం—ఏమోనాకుఁగన్నులు విప్పువచుటలేదు. నాకోలికిరాకు మిప్పు డు (గుఱ్ఱుకొట్టినిద్రించుచున్నాఁడు)

రావ—విభీషణా! ఇప్పటికి మనకు దేవతలతో యుద్ధములు ముగిసి నవికదా,

ఇంద్ర—త్రిలోకవిద్రావణుండైన రావణాసురునకు దేవతలనెంత?

రావ—విభీషణా! ఆదేమిపాపమో కాని సురలకునుమనకును నెప్పుడుఁదీరని వైరమేకదా!

విభీ—అన్నయ్యా! దానవులుమాత్రము తక్కువాయేమి? పుణ్యఋషులను భాధించుచుందురు. వారు దేవతలతో మొఱబెట్టుకొనుచుందురు. అదివిజులు మునులపక్షము వహించునంతలో మనకు లేనిపోని క్రోధముపుట్టుచుండును.

రావ—తమ్ముఁడా! వారును మనము నక్కసెల్లెండ్రబిడ్డలమేకదా! వారు పుణ్యజనులు; మనము పుణ్యజనులము. వారుదేవతలైనచో మనము దేవతలమే. వారికంటె మనము తక్కువెందున? మనకంటె వారే సురాపానమెక్కువచేతురు. వారికున్న వ్యభిచారదోషమెక్కడను లేదు. వారికంటె నొకవిధమున మనమే యెక్కువవారము. బొల్లివిడిచిన శరీరములును తెప్పపాటు లేక తెల్లవోయిచూచు కన్నులును మనకు లేవు.

ఇంద్ర—తండ్రిగారు! మనకు సుగుణ సంపత్తిబలమేగాక దేహదార్ఢ్య సంపదకూడగలదు, కావుననే మనము దేవతలనెప్పుడుఁ దుర్కు రేఁగఁ గొట్టుచుందుము. దేవేంద్రుఁడువట్టి పిఱికిపంద.

రావ—నాసుగుణ సంపదకును నా తపోగరిమంబునకును మెచ్చియే కదా సృష్టికర్తయైన బ్రహ్మదేవుఁడంతటివాఁడు నాకపరూపవరంబులనిచ్చినాఁడు. నాకు దేవతలచేతఁగాని శివునిచేతఁగాని విష్ణువుచేతగాని చావున్నదా? దేవేంద్రుఁడమృతముఁ ద్రావి శాశ్వత బ్రహ్మకల్పముగా నున్నాఁడు. మఱినేనో నాతపోబలప్రభావముచేత నాచంద్ర తారార్కముపిలసిల్లుచుందును.

విభీ—ఎన్నియేండ్లు బ్రతికిననేమి! కీర్త్యపకీర్తులు మాత్రము భూమిపై నిలుచును.

తృతీయాంకము.

రావ—విభీషణా! మనదండకారణ్యములో మనకుఁ బ్రతినిధిగాఁ బరిపాలించుచున్న మనతోఁబుట్టువు శూర్పణఖవద్దనుండి వార్త లేవియు వచ్చుచుండుటలేదు. కారణమేమి?

విభీ—రామనృపాలుఁడు తాటకను సంహరించిన తరువాయినుండియు మనకక్కడి వృత్తాంతములు బొత్తుగఁ దెలియుటయే లేదు.

రావ—రాముఁడా? అతఁడొక్కఁడుమాత్రము గర్వించియున్నవాఁడు. కానిమ్ము (తలపంకించును)

(నెత్తురువఱదలుగా ముక్కు చెవులుగోయఁబడిన శూర్పణఖ ప్రవేశించి గొల్లున నేడ్చుచున్నది.)

శూ—ఓదశకంధరా! ఓసోదరవరా! చూచుము నాముక్కు చెవులేలాగునఁగోసినారో! ఇంతక్రూరమా! ఇంతదయాదాక్షిణ్యములు లేకపోవుటయా! అయ్యో నెత్తురు ప్రవాహములుగాఁ గారుచున్నది. ఎన్నిబట్టలో తడిసినవి. ఇఁక నేను బ్రతుకఁజాలను. అన్నయ్యా! నీముద్దు చెల్లెలిపైనిఁక నాశవదులుకొనుము.

రావ—అమ్మాయీ, శూర్పణఖ! భయంపడకుము. (సక్రోధుఁడై) అభియాతిసంఘంబుల భయంబుగొలుపు మదీయహేతి కిమ్మహీతలంబున నెవ్వఁడెదురు? బెబ్బులినోటనుఁ జేయివెట్టఁదలంచిన మూర్ఖుఁడెవఁడు? సత్వరితముగఁ జెప్పుము. వానిదుంపతెంపివేతును.

శూ—అన్నయ్యా! తోఁబుట్టువును దండకారణ్యములో నొకమూలఁ బడవైచి నీమట్టుకు నీవు హాయిగా నింటివద్ద తూఁగుటుయ్యెలలో నొడలెఱుంగక సుఖంబుగనున్నావుగదా! చెల్లెలు చచ్చిన నీకేమి? బ్రతికిన నీకేమి? ఇంతవఱకు నీబిడ్డలు నీవును నీవైభవము మండిపోయినట్లేయున్నది. ఎక్కడదండకారణ్యము! ఎక్కడిలంక! ఏమోయనుకొంటిని పరిపాలించుటకుఁ జేతకానివాఁడవు నీ కీయరణ్యమెందుకు? ఎవఁడో రాముఁడఁట. దశరథునికొడు

గఁట. అతనితమ్ముఁడు లక్ష్మణుఁడఁట. తండ్రియాజ్ఞఁ దీర్చవలె
నని. ఏమ తెనో- ఏమని చెప్పుదును దానియందము! దానిసోయ
గము! ముల్లోకములలోను దానిఁబోలిన సౌందర్యవతి నెక్కడ
నుఁజూడలేదు. రంభోర్వసీమేనకలు దానికిదిగఁగుడుపులే. అట్టి
సుందరాంగినొకదానిని వెంటఁబెట్టుకొని వారిద్దఱు మెల్లఁగ
మనదండకారణ్యములో నాయనుమతి లేకుండఁ బ్రవేశించి అం
దొక పర్ణశాలఁగట్టుకొని కాఁపురముఁ జేయుచున్నారు.

రావ—అమ్మాయీ! ఆసుందరాంగిని నాకొప్పగింపఁగోరిగదా కాఁబో
లు నావరాధములు నాయరణ్యంబున నక్రమంబుగఁ బ్రవేశించి
నారు. వహ్వా!

చ॥ విబుధులు పట్టిసేయుచుఁగ ♦ వీరుఁడనై విభవంబు పెంపునుం
బ్రబలఁగ లంకలోనుఁదగ ♦ రాజ్యముసేసెడివాఁడనేని న
య్యబలనుఁదెచ్చినీవదిన ♦ యౌనటు జేయకపోదునేని నే
సొబగతిపోదు నియ్యదియుఁ ♦ జూడుము మీసముగాదు సోదరీ॥

అమ్మాయీ, నీకీయవస్థ యెట్లుకలిగినది?

శూ—ఆదండకారణ్యములోఁ గాఁపురమున్న ఋషులు కొందఱు
మనపైనిఁ గొండెములు చెప్పుటచేత దానవకులమును నాశ
నముఁ జేసెదనని ఆరాముఁడు గట్టిప్రతిజ్ఞఁబట్టినాఁడట.

రావ—ఓరోరి నరాధమా! ప్రళయానల సమానుండైన యీరావ
ణునిపైకిఁ గయ్యమునకుఁ గాలుద్రువ్వుచున్నావుగా!

శూ—అన్నయ్యా! ఆమునిముచ్చులాడిన కొండెములవిని మనవెదు
రుపొదనెల్లనఱికి ధ్వంసధూళిఁగావించి అందువసియించియున్న
అక్కటా చెప్పుటకు నోరురాకున్నది- హా! కుమారా! జంబు
కుమారా! (అనిగొల్లున నేడ్చును)

రావ—అమ్మాయీ! నామేనల్లుఁడు జంబుకుమారున కేమయినది?
సత్వరితముగఁ జెప్పుము.

శూ— రాముని తమ్ముఁడు లక్ష్మణుఁడు తన పొట్టఁబెట్టికొన్నాఁడు. ఆ మహారణ్యములో నాకుఁ దిక్కెవ్వరు? నిలువ నీడయునుఁ బిలువఁ దోడును లేకపోయెను. నన్నాదరించి పట్టెఁడాహార మిచ్చి అమ్మా, నీకీలాగున్న వచ్చినదా యని అరువారైనను లేకపోయిరి.

రావ— హా! జంబుకుమారా! అంత మహాప్రజ్ఞగలవాఁడ వొక్కనరునకు లోనైతివా (సక్రోధుఁడై) ఓరోరి నరాధమా! లక్ష్మణా!

ఉ॥ ఓకఠినాత్మ! యోతులువ! • యోమదగర్వితశీల, యోరి య
స్మాఁకటఁబడ్డ కోడ్పులిని • యాగడమావిధిఁ దన్నినావు, ద
ర్వీకర ఘోరదంష్ట్రలను • వ్రేలిడినావు; లయాంతకాగ్నినిం
జేకొనినావు చాఁదలఁచి • చేసితివాయిటు క్రూరకర్మముల్॥

అమ్మాయీ, ఊరడిల్లుము. తరువాత నేమయినది?

శూ— అన్నయ్యా, తరువాత నేను మెల్లగా ధైర్యముఁదెచ్చుకొని ఆయడవిలోనున్న మన ఖరదూషణాదులను వారిపైకిఁబంపితిని. ఆహా, ఆనరుల శౌర్యబలముల నేమని చెప్పుదును. ఒక్కనిమిషములో వారినందఱిని యమపురంబునకుఁ బంపినారు. ఇఁక నేమున్నది. అంత నేను వారివద్దకుబోయి యీలాటిదుండగంబులు తగునా యని మందలించఁగా రాముఁడూరకుండ లక్ష్మణుఁడు నా ముక్కు చెవులు తెగఁగోసి నానాబాధలఁ బెట్టి వెడలఁ గొట్టినాఁడు.

రా— ఓరోరి! పలుగాకులారా!

ఉ॥ ఇంచుకసంశయంబుఁ గొన • కింతిని నిట్లు పరాభవంబుఁ గా
వించినవారిపాతకమ • దింతటనంతటఁ బోదు లెంచ మీ
చంచలనేత్రిఁ దొంగిలెదఁ • జయ్యన దిమ్ముల వార్తిముంచి త్రా
గించెద మూఁడు చెర్వులను • నేమనుకొంటిరొ రావణుండనన్.

అమ్మాయీ, ఏదీ ఆస్త్రీసంగతిఁ జెప్పుము.

శూ— అన్నయ్యా! ఆకనుముక్కుఁ దీరును వర్ణించుటకు మాటలు చాలవు, ఇఁకఁ జెప్పనేల 'శృంగారహీర' సంతయుఁ దెలిసినాను (ఆస్త్రీ) నీవద్దనుండవలసినది గాని యానరుల వద్దనుండవలసినది కాదు, కాకిముక్కునకు దొండపండుఁ గట్టినట్టు లానరులతో నా విరిబోణియున్నది. నీకును నామెకును నీడు జో సరిపోవును. నీవుపోయి ఆయరావనవతి కొలికించుకఁ బ్రయత్నము జేసెదవా గానిపొందు నీకుఁ దప్పక లభించును. వారితో నీవు యుద్ధమునకుఁ బోకుము. మాయోపాయముచేఁ గార్యము సాధించుము.

రావ— విభీషణా! చూచితివా వారి సౌష్ట్యము. తాటకను సంహరించినది మొదలు వారిపైని నాకుఁ గినుకపోకమియే యున్నది సుమీ?

శూ— అన్నయ్యా! తరువాత మనవిరాధుని జంపినవారును వారే. వారు ధురంధరులట్లు కనుపట్టుచున్నారు. జాగ్రత్త!

రావ— అమ్మాయీ!

తే.గీ. ఏఁకగల వారమని చాల • విఱ్ఱవీగు
విబుధులే జడిసి మనకు • వెట్టిసేయ
వనములో నాకలంబులఁ • దినుచు బ్రతుకు
మర్త్యులేమిసేయఁగలరు • మనలఁ జెపుమ।

చెల్లెలా! నీకంత స్పర్ధయుమేల? మెల్లఁగ మాయోపాయముచేఁ గార్యము సాధించుటకు ముందుగఁ బ్రయత్నించెద. నిన్ను వారుచేసినట్లు వారి స్త్రీనిఁ గూడ నేడ్పించినఁగాని వారికి బుద్ధి రాదు. తమ్ముఁడా విభీషణా! మాయోపాయముఁ బన్నుటలో మనమారీచుఁడారి తేరిన చేయి గదా!

విభీ— అన్నయ్యా! అందుకు సందేహము లేదుగాని అతఁడిప్పుడు పూర్వపు మారీచుఁడు కాఁడు?

రావ—తమ్ముఁడా! అతఁడింతలో మాఱిపోవుటకుఁ గారణమేమి?

విభీ—అన్నయ్యా! శ్రీరాముఁడు తాటక సంహారముఁ జేసినప్పుడు మనమారీచుఁడు రామబాణ సంబాధితుఁడై వచ్చి నాతో నిట్లుచెప్పె

ఉ॥ నను మత్తేభసహస్రసత్త్వ సహితు • న్నా రాచ మారాముఁడే
సినదొక్కండరుదెంచి నింగివఱకున్ • శీఘ్రంబ పైకెత్తినా
తనునందెమ్మికలెల్ల పెల్లగిలఁ గాం • తారంబు నందిప్పుడై
చె; నసాధారణ శక్తివంతము సుమీ • శ్రీరామబాణంబనన్॥

రావ— వెఱ్ఱివాఁడంతలోనే జంకిపోయెనా? కానిమ్ము. నేనతఁడున్న యాశ్రమంబునకుఁబోయి ఎట్లులైన వలనిసొప్పించి నాకార్యము సాధింతునులే. నేఁటికి మన కొల్వుఁజాలింతము.

(తెరజాఱును.) (నిష్క్రమింతురు)

---

* తృతీయాంకము ద్వితీయరంగము

ప్రవేశము—సీతయు, లక్ష్మణుఁడు.

లక్ష్మ—ఓరా!

తే॥ కసిఁడిలేడిఁ దెమ్మంచు మా • వదిన తాను
పంపెమాయన్న నెంతయో • పట్టుఁబట్టి
యెండఁగొట్టనో డస్సెనో • యేమొకాని
మట్టమధ్యాహ్నమైనను • మఱలిరాఁడు॥

సీత—అన్నా, లక్ష్మణా! ఆబంగారులేడి యింకను నాకన్నులఁ గట్టినట్లున్నది సుమీ. ఆహాహా! వాయుదేవుని కనుబ్రామి యుచ్చాభివిహారముఁ జేయుచున్న లేడియో లేక, లేఁతవెన్నెల పచ్చికలను మేసి యమృతంబుద్రావుచు చందమ్మని యింటిలోఁ బెఱుగుచున్న హరిణమో! అందియు నందనట్లు తగ్గొటుకువచ్చి చెరలాడి ఆట్టెజోకగాఁ గుప్పించి చౌకళించుచుఁదన నీడఁజూచి తానె బెదరి పరెను వాటి తన చిన్నికొమ్ములతో బయలఁ

జిమ్ముకొనుచుఁ దళుకుఁ తళుక్కను చేరెఁడుకన్నులు ముద్దులొలుకఁ జెవులటిక్కించి డెక్కలతోఁ దలగోఁకికొనుచు, నోటినుండి లేఁబచ్చిక పోఁచలరాల్చుచు మేఁతమాని మోరెత్తి చూచుచుఁ దోఁకెత్తి పరుగిడుచు సందండిగఁ దూఁటిచేఁ జెట్లను నొ్రడఁ రాచుకొనుచు నాకన్నుల పండువుఁ జేసినది. హా హా! ఆ లేడ నెంతని వర్ణింతును.

తే.గీ॥ నల్లగలువల సిరసించు • నయనయుగము
బెడఁగు ముత్యాలఁబురడించు • పొడలుదనర
నలినగర్భుఁ డామృగమును • మలచి చేసి
నట్టులుండె ముద్దుల మూటఁ • గట్టినట్లు॥

అట్టి హరిణ రాజము నెన్నిసార్లు చూచినను చూడవలెననియే యుండును గదా! లక్ష్మణా! మీయన్నగారింకను రారేమి? (నేపథ్యమున హా లక్ష్మణా! హా లక్ష్మణా! అని వినఁబడును) లక్ష్మణా! వింటివా ఆ యార్తధ్వని మీయన్నగారిదే? మీయన్నగారి కేదియో కీడు మూడినది. లే లెమ్ము. సత్వరంబుగఁ బొమ్ము. హా నాథా! హా నాథా!

లక్ష్మ— వదినా! ఇంత వెఱ్ఱిదాన వేమి?

ఉ॥ ఎక్కడి మాటలమ్మ భయ • మేటికి రాముఁ డవార్యశౌర్యుఁడే
రక్కసి వచ్చెనేని సరియె • ప్రాభవ మొప్పఁగ వానిఁజంపి తాఁ
గ్రక్కున వచ్చు నింటికి కర • కాల్మను సోకకయుండునట్లుగా
నిక్కము నమ్ముమమ్మ మది • నెవ్వగఁబొందకుమమ్మ మ్రొక్కెదన్॥

సీత— హా! రామచంద్రా! ఇంకెక్కడి రాముఁడు. హా నాథా! అన్నా, లక్ష్మణా! నీవు సత్వరంబుగఁ బోక మన్నుదిన్న పామువలెఁ గూర్చుండెద వేమి? అవునవును. అన్న చచ్చిన నీకేమి?

లక్ష్మ— అమ్మా! భూపుత్రీ!

ఉ॥ రామున కెయ్యెడం దోసఁగు రాదని నమ్మము వచ్చెనేని యీ
భూమియు నింగియుం గలసి బోరన లోకుల నద్దివేఁగుహా ?
నీమముఁదప్పి తూరుపున నీరజబాంధవుఁ డస్తమించఁడా?
తామునుబుట్టదా! పగటఁ • గన్పడి నక్కలుగూయవా భువిన్॥

సీత—ఆహాహా! లక్ష్మణా! ఇంతకుత్సిత సోదరుఁడవని రాముఁ డెఱుం
గకపోయెఁగదా? ఏమినక్క వినయంబులతో వర్తించితివోయి
నీయన్న యార్తధ్వని వినినప్పటికి నీకుఁజీమకుట్టినంత బాధ
యైననుఁగలుగ లేదుగదా! హా! ప్రాణేశ్వరా! నేనెంతమంద
భాగ్యురాలను !

లక్ష్మ—తల్లీ! నామాట వినుము. నిష్ఠురము లాడకుము. మా
యన్నగారి కేమియు భయములేదు. మఱియు నిచ్చట రాక్షస
మాయలున్నవి. నిన్నొంటరిగ విడిచిన నీకేమివాటిల్లునో యని
చింతించుచుంటిని.

సీత—అట్లయిన నీవు వెళ్ళవుకదా? అవునవును అన్నగారు చచ్చిన
తర్వాత వదినతోఁ గాఁపురముఁజేయవలెనని చూచుచున్నా
వు: నీవెందుకువెళ్ళెదవు! హా! మనోనాయకా! నీకేమి
కీడు వాటిల్లినదో కదా!

లక్ష్మ—హరి హరీ! (అని చెవులుమూసికొని)

చ॥ హరిహరియెంత మాటవిన • నయ్యెను నాఁబతుకేటికింక ని
ష్ఠురమున నన్ను మావదిన • వల్కుచునుండఁగ నేమివచ్చినన్
సరియె మఱేమికైనయినను • నాయదితప్పుగనెంచ నీమనో
క్కరితను వీడియున్నఁగొని • గ్రక్కునవచ్చెద మంచిది తల్లిరో॥

(అని కొంచెము నడచి)

మ॥ అకటా! వెళ్ళక తప్పదయ్యె; వనమ • ధ్యంబందు నీ స్త్రీ నొక
ర్తుక వీడన్మనసొప్పదయ్యెఁ; బదముల్ • తొట్రిల్లి ముందంజవే

యకయుండెం జనకుండి యీపవిన దు • ష్టాలాపమేనోర్వలే
నకటా! యింతకు నన్న యేమి యనునో • హా! యేమికానున్నదో॥

ఓ పంచభూతములారా! ఇప్పుఁడీమె నన్నాడిన మాటలకు మీరే సాక్షులు. ఈభూపుత్రికి మీరే దిక్కుః ఏవిపత్తును రాకుండఁ గాపాడుచుండుఁడు.

ఆ॥ వె. నాకు వదిన రామ • నరపాలకుని భార్య
పుడమి కూఁతు రబల • పుణ్యశీల
నొకతెఁ జేసిపోఁదు • చుంటి నిదిగొ పంచ
భూతగణములార! • ప్రోవరయ్య! ॥

వదినా! జాగ్రత్త. పర్ణశాలదాఁటి బయటికి రాకుము. నేను పోవుచున్నాను (అని నమస్కరించి పోవుచున్నాఁడు.)

(ప్రవేశము యతివేషధారియైన రావణుఁడు)

రావ—(స్వగతము) ఆహా! ఆ మారీచుఁ డెంత నేర్పరి.

చ॥ ఇతరుల కంటనుం బడక • యెండన నేమి యెఱుంగకుండి సం
తతమునుఁ బోతుటేఁగకయు • న న్నొరరాని ప్రసాధసీమలం
బ్రతుకు పతివ్రతాంగనల • బల్మినొ యెట్టులొ పట్టి తెచ్చు పె
న్నతకరి వానికిన్సముఁడు • మాయురె! లేఁడిక పుట్టఁ డెన్నఁడున్॥

మాయాకురంగమైవచ్చి మెల్లమెల్లఁగ రాముని దూరంబుగఁ దోడ్కొనిపోయి యచ్చట "హా! లక్ష్మణా! యనునార్తధ్వనిఁ గావించినాఁడు. అన్నను సంరక్షించుటకై లక్ష్మణుఁడిప్పుడా నాదంబువైపునకుఁ బోయినాఁడు. నాపన్నుగడ బాగుగా ఫలించినది, సీతనెత్తుకొనిపోవుట కిదియే సమయము. నేనీ యతివేషంబున నీ సుందరాంగికిఁ గనబడెదను.

సీత—అక్కటా,

మ॥ హరిణంబిచ్చటకేలవచ్చె; విభునే • సద్దానిఁ దెమ్మంచు స
త్వరతం బంపఁగనేల? నార్తిచటుల • ధ్వానంబు రానేల? సో

దరతుల్యాంకు మఱందిఁ జేరలుకమైఁ • దప్పాడిసేనేల దు
ర్భరపాపంబాడిఁగట్టికొంటి నకటా • ప్రాగల్భమెట్లున్నదో॥
రావ—(పర్ణశాలవద్దకువచ్చి సీతనుఁజూచి స్వగతముగా)
మ॥ తనువా! దీనిది జాళువాపసిఁడియో • దైవారుతేఁదీవయో
కనులో! దీనివిక్రొత్తచెంగలువలో • కందర్పబాణాలో యా
ననమో! గీనిదిచంద్రబింబము! లస • న్నాళీకమో! యద్దమో!
ననవిల్తోఁ నిరథంబో చూపుఁగోని • సౌందర్యాబ్ధికన్పట్టెనో!॥
ఆహాహా! దీని సోయగము! నాసోదరి శూర్పణఖ చెప్పిన
కంటె వేయిమడుంగుల సౌందర్య మొప్పుచున్నది.
మ॥ బళిరా! దీనిచొకారఁపుంగనులు! వ • హ్వా! దీనిమైయుంచఁపుం
దళుకౌ! దీనియొయ్యారఁపుంబెడగులవ్వా! దీనిశృంగారచే
ష్టలవా! దీని మొగంబు సోయగము! మ • జ్జా! దీని సిద్దంపుఁగుం
తలముల్? చెల్లరె! దీనిఁబోలుతను మ • ధ్యంజూడ లేదెందునన్
మ॥ మినుకుంజెక్కుల నిద్దపుందళుకు క • న్నిర్మాట్లు గొల్పించెనో
జినుగుంజెన్నటి కప్పుమబ్బు వలెఁ బెం • జీకట్లుగ్రమ్మించెనో
ఘనలావణ్యముపేరి వారినిధి మ • గ్నంబయ్యెనో యేమొనా
మనసీమోహనమూర్తి యౌవనవధిం • బాపించిరా దిత్తఱిన్॥
ఉ॥ ఆయమదీని హస్తముల • యందముచందము నెంతచెప్పనం
దీరదనంటిబోదెలు • మదించిన యేనుఁగు తొండముల్ దరిం
దారవుదీనియూరులనఁ • దమ్ములు దీనిపదంబులిమ్ములై
చేరును కొనుఁబేరునకుఁ • జెప్పెదనున్నను లేకపోయినన్॥
ఇఁక నుదీని మాట్లాడించి చూచెద,
మ॥ కలికీ! యెవ్వరిదాన వీవ్విక తె వి • క్కాంతారమధ్యంబున
న్నిలువంగారణమేమి; ముజ్జగముల • న్మెప్పించు నీచెల్వునే
ఖలుఁడే యించవలి ఘోరసత్వములపా • ల్గావించె నిన్నూడగా
నిలువున్నీరగుగుండెఁ జెప్పఁగదవే • నీరేజ పత్రేక్షణా॥

అక్కటా! సీతల్లిఁదల్లఁగు లెంతకఠోరచిత్తులే

ఉ॥ ఈయసమానపుం జెలువ • మివ్వనిఁ గాసెకీ వంటు వెన్నెలం
జేయు నభాగ్యునీవటులఁ • జేకొనినావొకో!; నీకుతంబ్రికిం
జేయెటులాండె నిన్నునొక • చిన్నఁదికీయఁగ! నీకుతల్లి యా
పీయము నెట్టులొప్పినది • బిడ్డలఁగన్నదో రాళ్ళఁగన్నదో॥

సీత — యతివర్యా! ఇప్పుడిచట నేనుండుటంబట్టి నాకులగోత్ర నామంబు లెఱుంగక యవివేకినై నన్నెవ్వతెయో పేదరాలిఁగాఁ దలంచుచుంటివి కాఁబోలును

రావ — (జనాంతికముగా) పలుకులా, దీనివి మన్మథుని ములుకులా?

ఉ॥ క్రొన్ననతేనెలై, చవులఁ • గొల్పెడి చక్కెర పాకంబులై
తిన్ననిభావమొప్పి తరి • తీపులెసంగెడి చిల్క పల్కులై
విన్నకొలంది వీనులకు • విందొనరించు సుధారసంబులై
క్రొన్ననవింటివాని ఁబురి • గొల్పెడు దీనివచోవిలాసముల్॥

(ప్రకాశముగా) సుందరాంగీ! నివెవ్వరిదానవు?

సీత —

చ॥ మునివర! పుణ్యుఁడా జనక • భూపతికేను కుమార్తెనైతి న
త్యనఘచరిత్రుఁడా దశర • థావని నాథుని పెద్దకొడుకల్
మునిసతి శాపమోచనుఁడు • ముష్కరదైత్య విదారి రాముఁడే
పెనిమిటినాకు సీతయను • పేర్వినియైనను నుండలేదొకో॥

చ॥ కలవు సమస్తభాగ్యము ల • ఖండమహీశుల రాజ్యలక్ష్మియే
కలదొక లోపమేదియునుఁ • గానము గాదయవల్ల నిన్నియుం
గలిగిపరాక్రమాఢ్యుఁడు జ • గన్నుతుఁడయ్యును నామనోహరుం
డలరుచుఁ గానకుం జనెను • నాజ్ఞను దీర్చఁగ వచ్చె సంయమీ!॥

సతికిఁబతియే దైవంబు గావున నేనుఁగూడ భర్తవెంటవచ్చితిని

రావ — హంసగామినీ! ఇఁక నాపూర్వోత్తరముల నాలకించుము.

చ॥ వినుతయశో౽ విశేషుఁ డల • విశ్రవసాఖ్యుఁడు నాకుఁదండ్రి నే
మనుమఁడఁ దమ్మిచూలికి స • మస్తకిలాన శుభాలవాలమై
తనరుచు హేమసౌధమహి • తంబగు లంకను నేలు దైత్యభ
ర్తను; త్రిజగద్భయోరుతర • శౌర్యరమాధుర్యుఁడ రావణాఖ్యుఁడన్
మఱియు నో సుందరాంగీ!

చ॥ అనుదినము స్సహస్రవిక • చాబ్జములం గడుభక్తితో శివా
ర్చన మొనరించుచున్ సకల • శాస్త్రచయాగమతత్త్వచింతనం
దనరుచు, సచ్చరిత్రమును • దాంతియు శాంతియుఁగల్గి సింహళా
వనిఁ దగ నేలుచుండుఁ బుర • వాసులు మెచ్చుచు మేల్భళాయనన్
కాంతామణీ!

ఉ॥ చల్లకువచ్చి ముంత నిఁకఁ • జాటునఁదాఁచఁగ నేల నాకు నా
చెల్లెలు నీవిశేషమునుఁ • జెప్పినది దిగ నిన్నుఁ బొంద నా
యుల్లము మన్మథార్తిఁ • బడియున్నది; కోర్కి దీర్చి తేనెలాని రం
జిల్లుచుఁ జాడు తేంట్లవిల • సిల్లెడు నిచ్చట నన్నుఁ గూడుమీ॥

సీత—తండ్రీ! నన్ను వరాని మాటలాడుట నీవంటివానికి న్యాయమేనా

తే॥ గీ॥ సరసిజాసనుకులమందు • సంభవించి
నిత్యశివపూజ నానిష్ఠ • నెగడుచుండి
అనఘసతులను దుర్భాష • పలాడుచుంటి
వీఁకను నీజ్ఞానసంతత్తి • యేల చెపుము?॥

రావ—చంచలాక్షీ! నీబోఁటి జోటి నాదండవసించినఁగదా నాజ్ఞాన
సంపదలు రాణించును.

శా॥ నాసౌందర్యము, నానురాగసరవిన్ • నాచాకచక్యంబునన్
నాసారస్యము నావిలాసగరిమన్, • నానర్మసల్లాపమున్
నాసామర్థ్యము నెంచి పెక్కుయువతుల్ • నాసొంపులో మెచ్చుచున్
నాసౌధాంగణమంటియుండ్రు విడుఁడ • న్నన్నీడరోక్కింతయున్
• కాంతామణీ! నీవంటి శృంగారవతి కీకాఱడవియా నివాసము?

ఉ॥ మా యెలదోఁటలందు నొక ♦ మాటు విహారముఁ జేసె దేని నీ
వా యెలనీటిచల్లఁదన ♦ మానవకోమల పుష్పసౌరభం
బాయలరారు కేళికులు ♦ లాశుకబర్హి పికస్వరంబులా
హా యిగనీచు తెమ్మెరల ♦ నన్నిటివీడుదువా తలోదరీ॥

పవిత్రమైన బ్రహ్మకులమునఁబుట్టి సకలసౌఖ్యంబుల నలవోక ననుభవించెదు నాతోఁటి విలాసవంతుఁడు నీకుఁదగినవాఁడు. గాని అడవుల నాకలఁ బులఁదినుసన్న్యాసిగాఁడు సుమీ ?

సీత— ఛీ! మూర్ఖా!

తే॥ గీ॥ పావనంబైన యాబ్రహ్మ ♦ వంశమందు
నీవిమాలిన చెనఁటివి ♦ నేఁటి కీవు
పూర్వయశమును బోఁగొట్టఁ ♦ బుట్టినావు
తులసివనమందు గంజాయి ♦ మొలకవలెను॥

రావ— శాంతామణీ! కుబేరునిజయించి పుష్పకంబను విమానముఁ దెచ్చితిని. ఆహా! అందు విహారముఁ జేయని జన్మ మెందుకు?

చ॥ నగములు బొమ్మఱాలవలె ♦ నాగరికుల్ చలిచీమలట్లు ని
మ్నగలసితోరగావళుల ♦ మాడ్కి విమానము నందుఁబోవుచో
నగపడుఁ దద్విచిత్రముల ♦ నన్నిఁటిఁజూతువుగాని రమ్ము మ
జ్జగములఁదిప్పి నిన్నుచటఁ ♦ జయ్యనవీడుదు నీక్షణంబునన్

సీత— అయ్యో! తండ్రీ! యేటికీ దురాలాపములు. భగవత్స్వరూపుఁడైన యాశ్రీరాముఁడు నీ పీఁచమడంచకపోఁడుసుమీ! సత్వరితముగ నీదారిని నీవుపొమ్ము.

రావ— (సక్రోధుఁడై) ఓసీ! వెఱ్ఱిదానా! నేనెన్ని చెప్పినను వినవుగా నిన్నెత్తుకొని పోనైనఁబోదునుగాని వీడువాఁడనుగాను సుమీ.

శా॥ నాకోపాగ్నికి నగ్నిదేవుఁడయినన్ ♦ నాశంబుగాకుండునా
నాకున్నొట్టి యొనర్చుచుందురల నా ♦ నాదేవతానీకముల్

నాకంబులఁ ఘనుఁడెవ్వఁడైనఁగలఁడా • నాపైకి పత్రేతంగా
నాకున్ నాముఁడు గీముఁడంచుఁ బెలుచ • న్వాకున్వ్వకే జేలవై!

సీత—ఛీ! దురాత్మా!

తే॥ గీ॥ దంతికిని దోమకెంత భే • దంబుగలదో
రామునకు నీకు నాయంత • రంబె కలదు
దాశరథితోడ వైరంబుఁ • దలఁచినావు
కొండఁ బొట్టేలు దాఁకంగఁ • గోరునట్లు!

ఓరీ! దురాత్మా! కామాంధతచే నోడలెఱుంగక ప్రేలుచున్నా
వు. రామబాణ పరంపరలు నిన్నుఁ జుట్టుముట్టినపుడు బశ్చా
త్తాపముపడిన లాభములేదు. పొమ్ము.

రావ—మూర్ఖురాలా! నామాటవినవుగా! నిన్నమాంతముగ నెత్తి
కొని పోయెదను చూడుము. (దగ్గఱకు వచ్చుచున్నాఁడు)

సీత—

ఆ॥ వె॥ ఎఱుకమాలి మాయ • యిఱ్ఱినిఁ దెమ్మంచు
బంపినాను మిమ్ముఁ • బట్టుపట్టి
రామచంద్ర! నన్ను • రక్షించు మొకపాటి
కైకపాలెపోంగఁ • గట్టకడకు!

ఆ॥ వె॥ తెలివిమాలినిన్నుఁ • బలుసిష్ఠురములాడి
నందుకిపుడె ఫలము • నందినాను
జాగుసేయకేవు • వేగమో లక్ష్మణా
వచ్చికావుమన్న • వదిన నిపుడు!
(రావణుఁడెత్తికొని పోవుచుండ దారిలో)

సీ॥ దిక్కుమాలినయట్టి • దీనులరక్షింప శపథంబుబట్టిన • సదయులార!
ఆపన్నులనుఁబ్రోతు • మనుకంకణముఁబూని తిరుగుచుండెడిమేటి • ధరులార!
వేదార్థపఠనంబు • వేల్మియున్వేలయించి దైవంబుఁగననెంచు • తపసులార!
పాపవర్తనరూపు • మాపుపోనుంతైన వెనుదీయకుండెడి • విబుధులార!

నేను రాముభార్య ♦ జానకియను దాన మృగములార! వృక్ష ♦ ఖగములార!
క్రూరదానవబృందము ♦ కొనిపోవుచున్నారు కరుణతోడ నన్నుఁ ♦ గావరయ్య!॥
సీ॥ పసుపుఁ గుంకుమఁ జీర ♦ నొసఁగుదుఁ దల్లి గోదావరీదేవి న ♦ న్గావవమ్మ
నీకొండపైకెక్కి ♦ నినుఁగొల్తు నోమాల్యవన్నగరాజ కా ♦ పాడవయ్య
చేమోడ్చి మీకు మేల్ ♦ శ్రీరాముఁ డోజనస్థానభూజనులార ♦ సాఁకరయ్య
కోటియజ్ఞఫలంబు ♦ గూడు మీకో దండకవనతాపసులార ♦ కావరయ్య
ఎన్ని కేకలిడిన ♦ నెవరును రారైరి, ఎవరు దిక్కు నాకు ♦ నిప్పుడకట
మీరు రాకయున్న ♦ శ్రీరాముతో నైనఁ ♦ బోయి చెప్పరయ్య ♦ పుణ్యులార॥

(అవనిక జారును)

ఇది తృతీయాంకము.

చతుర్థాంకము

ఋశ్యమూక పర్వతప్రాంతము.

(ప్రవేశము. రామలక్ష్మణులు.)

రాము—హా మనోనాయికా! హా జానకీ! ఆబంగారు లేడిఁ గాని తెచ్చి నీకవితానందముఁ గూర్తుననుకొంటిని గాని అది రాక్షసకృత్రిమాకల్పితంబైన కురంగంబని యిసుమంతైన నెఱుంగక పోతి. సరసిజములేని సరోవరముఁ బోలి, చిలుకవీడిన పంజరమును సను కరించి, సూర్యరస్మి విరహితంబైన నదికిఁ దుల్యంబై, శిలీముఖ విహీనంబైన కార్ముకంబున కెనయై జానకీ విరహితంబై యుం డిన యీపర్ణశాలఁ జూచినంతనే నాగుండె ఝల్లని కన్నులు దిం తలు గ్రమ్మినవి. అకటా! మనోహారిణీ! నిన్నుం గూర్చి యెం దెందు వెదకినను గానరాకుంటివి. నాయన్వేషణ పథంబున రెక్కలు తెగ పడియుండిన మహోపకారి యా పక్షినాథుండు నిన్ను రావణుండెత్తికొని, దక్షిణ దిక్కునకుం బోయెనని మాత్రము వచించి ప్రాణముల విడిచె. అక్కటకటా! నేను

భార్యావియోగదుఃఖ మనుభవింపవలసియుండ నయ్యెం డ
జ్యేష్ఠుఁడు నన్ను విడిపించుట కెల్లవలంతి యగును? హా!
దైవమా! నాపై యేయసింజూపింపుము. నేనీగువఁజాల. నాపై
నింత కాఠిన్యమూనుట న్యాయమా? అక్కటా! పూర్వజన్మ
మున నేనే దంపతుల నెడబాపియుంటినో అప్పాపమే విధముగఁ
బరిణమించినది. హా! మనోనాయికా! నామార్గంబునఁ గప్ప
ట్టిన కబంధుఁడైనను నీవెచ్చటనుంటివో చెప్పఁజాలఁడయ్యె
అక్కటా! ఆ శబరియైనను రావణుఁడు నిన్నెందుఁదాఁచెనో
చెప్పక సుగ్రీవునితోఁ జెలికారము సేయుమని చెప్పి సాగ
నంపినది అకటా! కపిరాజైన సుగ్రీవుఁడా! అతనికి నాకును
జెలికారమా ఎక్కడిమాటలు! అసందర్భము అసాధ్యము
హా! జానకీ! హా సీతా! హా భూపుత్రీ! నీ వెక్కడనుం
టివో, నీజాడ నాకెఱిఁగించు వారెవరు? అయిన నిందలి జంతు
పక్షిజాలంబుల నడిగిచూచెద.

సీ॥ నీకన్నులనుఁబోలు • నేత్రముల్గలదిగో హరిణమా కనవె మా • తరుణి నెచట?
నీమధ్యమునుఁబోలు • నెఱికౌనుగలదిగో సింహమా కనవె • మా చెలువ నెచట?
నీనడకేనయైన • నెన్నడల్గలదిగో కలభమా కనవె మా • కలికి నెచట?
నీపలుకులఁబోలు తే • నియపలుకులగలదిగో రాచిలుక కనవె మా • రమణి నెచట?
అకట యెందఱెందఱినొ నే • నడిగియడిగి విపినభూముల నన్నింట • వెదకివెదకి
విసిగి వేసరితినిగాని • వసుధపట్టి జాడనొకయింత తెలుపఁగఁ • జాలనైతి॥

అయిన నీయువనిజాతంబులఁగూడ నడిగిచూచెద

సీ॥ ఘనసారవృక్షమా! • ఘనసారగంధిమా యింతిఁగాంచితివె నీ • వెచ్చటైన
సహకారమా! ధీయు • సహకారయైన మా యింతిగాంచితివె నీ • వెచ్చటైన
తిలకమా! మానినీ • తిలకమైయొప్పు మా యింతిగాంచితివె నీ • వెచ్చటైన
వల్లరీ! సుగుణస • ద్వల్లరియైన మా యింతిగాంచితివె నీ • వెచ్చటైన
కుందమా! కనలేదె మా • కుందరదన పొగడఁదగుశీలఁ గానరే • పొగడలార
చెప్పఁగదరయ్య వేగమా • సీతజాడ నొట్టు పెట్టెదరీతిగా • నూరకొనక॥

హా! ప్రాణేశ్వరీ! నాపైనింత కాఠిన్యమూనుటకు నీకు నే నేమి
యపరాధ మొనర్చితిని? తమ్ముఁడా, లక్ష్మణా! నేను రాముని గా

నాయేగు? రాముఁడ నేమైతినేని సీతనువీడి యింతకాలము బ్రతికియుండునా?

లక్ష్మ — అన్నయ్యా అంతతొందరపడినచో భూపుత్రిజాడ నెట్లరయఁగలము?

రాము — హా జానకీ!

సీ॥ ఘోరకాననమైన • నారామముగఁదోఁచెఁ గాంతనీకైదండ • కలనఁగాదె
ఆకలంబులుసైత • మమృతాన్నముగఁదోఁచెఁ గాంతనీకైదండ • కతనఁగాదె
కుశతల్పమైననుఁ • గుసుమశయ్యగఁదోఁచెఁ గాంతనీకైదండ • కతనఁగాదె
వల్కలంబులు పట్టు • వస్త్రంబులైతోఁచెఁ గాంతనీకైదండ • కతనఁగాదె
అకట! దేవేంద్రభోగమై • యలరెగాని విపినవాసంబుగాఁగను • పించలేదు
కాంతనిన్గూడి చరియింపఁ • గలుగు కతన నెట్టులిఁక మీఁదవనవాస • మీఁదువాఁడ

తమ్ముఁడా లక్ష్మణా! నేనీ వియోగభారము సైరింపఁ జాలను. ఇక నే బ్రతుకఁజాలను.

లక్ష్మ — అన్నయ్యా, శబరిచెప్పిన జాడలనుఁబట్టి యిందందు నన్వేషించుచు మనము ఋశ్యమూకపర్వతప్రాంతము దరియంజొచ్చితిమి. శాంతిల్లుము.

రాము — తమ్ముఁడా, మనకు సుగ్రీవుసిదర్శించుట కెట్లుపీలుపడును?

లక్ష్మ — అన్నయ్యా! ఇం దెవ్వరునుఁ గానరాకున్నారు. ఇదికూడ నిర్జనప్రదేశమేమో!

రాము — తమ్ముఁడా! ఎవ్వరులేకేమి? చూడుమా గండుఁదుమ్మెద యెక్కడికో పోవుచున్నది. ఓ మదబంభరమా!

చ॥ జిలిబిలిపాటఁబాడుచును • చెచ్చెఱఁబేరెము వాఱునట్టియో
యలికులశేఖరంబ! జన • కాత్మజముద్దుల మోముఁదమ్మిగా
వలచిమరందమానుభ్రమఁ • బర్విడెదేమొ! నన్నునీదుతె
క్కలనిడిపూవుఁబోణిసము • ఖంబుసకుం గొనపోగదేదయన్॥

అదిగో చంద్రోదయమగుచున్నది. పులిపైఁ బుట్టయన్నట్లు! లీశకాంకుఁడుఁగూడ యిప్పుడే సంభవింపవలెనా! ఓచంద్రా

ఉ॥ నేరిమినీకుఁ బ్రాఁజదువు • నేర్పు మినుండిన మేటిరోజసం
సారముఁగూలఁద్రోసితివి ; • సంజనెసోదరియింటిలోని సిం
గారముఁగొల్లవెట్టితివి ; • గట్టిగభంగముఁ గన్నతండ్రికే
కూరిదినావు ; పాంథులకు • గోడుఁక నీవడగింతువే శశీ!॥

ఆ॥ వె॥ మిత్తిగాంగనీదు • మేనయల్లునిరీతి
నిన్నుఁగూడఁజంపి • నెత్తిబర్వు
దింపికొనఁగ వేఁడె • దేవతాన్నముఁదీసి
వేయనొల్ల కోర్చి • విడిచెఁగాని॥

ఓరమా కుమారా! మారా!

తే॥ గీ॥ ఫాలనేత్రుఁడు నినుఁబూది • పాలొనర్ప
మఱల జ్యోతికతి విదియేల! • మనసిజుండ
ఇటవంటను తేసి ద • దెట్లునీకు
సంభవించెనో దనియాల • జాతిగుణము!॥

ఓ మన్మథా! జనుల కన్నుబ్రామి కనకసంపద దోఁచుకొను సోఁకుదయ్యములతోఁడఁ గూడకుంటివా; గురునిఁ గిక్కరించిన కుముదబాంధవునితో జతగూడకుంటివా, మధుపానముజేసి కేకలువెట్టు చండాలురతోఁ జెలిమిసేయకుంటివా, నీవాది లక్ష్మికిని హరికినిఁ బుట్టినందుకు నిన్నుఁ ద్రిజగంబులును శిరసా వహించుకొని పూజింపకుండునా?

అకటకటా! ఈవసంతర్తువు నాకెట్లురుచించును?

తే॥ గీ॥ కటకటా వసంత కుసుమా • కరము వేఁడి
పూర్ణ చంద్రోదయ స్ఫూర్తి • మునుపె పడదు
కాలనైపుణ్య! నాకాను • గంధివాడి
త్వరగవలకాఁకలార్పు నా • తత్త్వమెఱఁగి!

ఓ మలయమారుతమా,!

చ॥ బిలముసఁబుట్టి భూధరము • వెల్వడి, పెన్బొదరిండ్లలో మహా
బలమునఁ దిగ్గు జంతుతతి • బల్మి సదల్చి వనాంతరాళమున్
దలరి మెలంగి పాంథభయ • దాకృతిఁ జూపి చెలంగునట్టి బె
బ్బులివి సమీర! సీవ్రమముఁ బోంట్లకు జల్వ నొసంగ నేర్తువే॥

అదిగో ప్రభాతమైనది. లక్ష్మణా! చూడుము పూర్వదిక్కున

చ॥ జలనిధి నీవు గుంకిడఁగఁ • జల్లఁగ వచ్చి నిశాచరుండిలన్
జలజహితు నాభవత్పతి వి • పాదముఁ గూర్చి సటంపఁ దెల్పెనా
గొలకొల పక్షులెల్లెడలఁ • గూకలు పెట్టెంగి నిజారిఁ గూల్చియా
తొలి దెసఁ బచ్చిన ధన్యుఁడు • దోఁచెను పత్నికి సంతసంబుగాన్

ఇనకులజాతుండనైన నేను పులుంగువలన వృత్తాంతమెఱింగి
యు నాదుష్టరావణుని వధించలేక విరహదుఃఖబడి మునుంగుచుంటి. ఛీ!
ఇఁక నేటికి నా బ్రతుకు. (సశోకముగా)

ఓ కౄరకర్మాంధా! దుష్టనిశాచరా! నీ ప్రోత్సాహబలంబుఁ
జూచుకొని మాయాకురంగమై వచ్చి నాచే నిహతుండైన యామారీ
చుని వలె నిన్నుఁ గూడఁ జంపక పోతినా నన్ను పేరునం బిలువకుము. ఏదీ,
లక్ష్మణా! ఆవిల్లమ్ముల నాచేతికొకసారి యిమ్ము?

లక్ష్మ—అన్నయ్యా తొందరపడకుము. నామాట వినుము

రాము—తమ్ముఁడా, రావణుఁడు మీవదిన నింతకాలము ప్రాణములతో
నుంచునా? ఎక్కడిమాట! ఈపాటికిఁ జంపియేయుండును.

లక్ష్మ—అన్నయ్యా ఏటికీయశ్లీలములు

ఉ॥ ఆరమణీయ ధన్యగుణ • కట్టిదొసంగు పోసంగె నేని వా
వారిధులింకిపోవవొకొ • వారిజసంభవుఁ డీల్గకుండునా
ఘోరున ముజ్జగంబులును • పొల్పుఱపోవలె [illegible] మాటుగాఁ
బేరిది భూనభంబు బొక • పెట్టున లోకులనడ్డ [illegible]వా?

అన్నయ్యా, ఎవఁడో కోతిరూపమున నిచ్చటకు వచ్చుచు
న్నాఁడు అమ్మ వింటికిం ఖోడిగి జాగ్రత్తగ నుండుము.

(ప్రవేశము. ఆంజనేయుఁడు.)

ఆంజ— (రామలక్ష్మణులకు నమస్కరించి)

ఉ॥ ఎక్కడివారలయ్య యిట • కేమికతంబున వచ్చివారలి
భక్కనిమేనులుంగటున • చందముఁజెప్పక చెప్పుచుండె మీ
రెక్కడు పుణ్యమూర్తులు న • హీన పరాక్రమవంతులంచు మీ
రిక్క డమ్మానులై తిరుగ • నేటికిఁజెప్పఁడి మాకు మిత్రులా॥

ఉ॥ భూవలయంబునేలఁగల • భూపకులీనులఁ బోలువారు మీ
రీవగఁ కల్కలాజినము • నేలధరించితిరయ్య నవ్వగ
మీ నదనారవిందములు • మిక్కిలి సుక్కటియున్న వానినో
పావనులార! మామునికి • పట్టునకుం దయసేయుఁడీ త్వరన్

లక్ష్మ— (జనాంతికముగా) అన్నయ్యా, వీఁడుమర్కట రూపముఁదా ల్చిన రాక్షసుఁడుగాఁడు కద?

రాము—తమ్ముఁడా; ఆసంభాషణ సౌష్ఠవమును ఆ పదలాలిత్యమును అశబ్దాచిత్యమును అమనోజ్ఞ నమ్రస్వభావమును గడుంగడు హృదయంగమములై వీని నట్టివానిగాఁ దోఁచించుట లేదు.

లక్ష్మ—అయ్యా, మేము సూర్యవంశజులము. క్షత్రియులము.

సీ॥ మాతండ్రి దశరథు • మాట నౌదలఁదాల్చి వనమందునుంటిమి • వ్రతముఁబూని
ఇనకుల శేఖరుం • డీరామదేవి దుష్టాత్ముండు రావణుం • డపహరించె
అమ్మైకై వెదకుచు • వడవులందుఁ బోవఁ బులుఁగువల్లనుమాకుఁ • దెలిసెనదియు
భక్తిమైనెంగిలి • ఫలహారమిడిమాకు శబరిచెప్పిన విశే • వంబుఁబట్టి
గ్వరగసుగ్రీవులోఁ గెల్మిఁ • బడయఁగోరి వచ్చినార మీరామన్ప • పాలుఁడధికఁ
శౌర్యవంతుఁడనఘమూర్తి • సత్యరతుఁడి తనికిఁ దమ్ముఁడ లక్ష్మణుం • డనెడివాఁడ

అయ్యాఁ మీ దెవ్వరో మేమెఱుంగవచ్చునా?

అంజ—చెప్పెద వినుఁడు,

తే॥ గీ॥ వాయుదేవుని సేవించి భవ్యచరిత
యంజనా దేవి గన్నట్టి యనూగునామంగఁ

మిహిరసూనుని మంత్రినై • మెలఁగువాఁడ
నన్ను హనుమంతుఁ డందురో • నరవరేణ్య!॥

రాము — అయ్యా,

సీ॥ రజకుఁగొన్న చెలికానిఁ • బ్రోవఁగా నొకఁ డెఱిఁగి నింత సద్గుణమాను • డెఱుఁగువారు
అన్నార్తులైవచ్చు • నపదలకప్పుడైన నింతయోగిరమిచ్చు • నెఱుఁగువారు
పంగ్వంధులనుఁ జూచి • పాపకణంబుల నెప్పుడైన నుఱిలించి • యెఱుఁగువారు
ఒకటానవముఁగూర్చి • యొకయింత యుపకార మెప్పుడైన నొనరించి • యెఱుఁగువారు
స్వామిభక్తియె సొమ్ముగా • నలరువారు ప్రాలుమాలక మిత్రుల • పంపుసేయు
వారలొకరైన నిందు చే • కూరు నేమొ తెలుపఁగదవయ్య పుణ్యంబు • గలుగునీకు॥

ఆంజ — అయ్యలారా, అట్టివారలొకరైన లేనిచో నీప్రపంచ మెట్లు నిలుచును? అట్టివారిందు లేకపోలేదు.

తే॥ గీ॥ ఇచటి కనతిదూరములోన • ఋశ్యమూక
నగమునందుండు సుగ్రీవ • నామధేయుఁ
డర్కసుతుఁ డగచరనాథుఁ • డలరువాఁడు
తమరు చెప్పిన గుణములఁ • దనరువాఁడు॥

అయ్యా, మంచివారికే యాపదలు వచ్చుచుండును. మీరు విచారింపకుఁడు,

ఆ॥ వె॥ ఎట్టివారలైన • నిడుమలఁ బడకుండ
నెలమినుండువార • లెచటఁగలరు
గోడుదక్కె సఖుఁడ • గోల్పడి సుగ్రీవుఁ
డగమునంటి మెలఁగు • నడలుఁగొనుచు॥

మీరు రవికులసంభవులు. మారాజు రవిపుత్రుఁడు. మీర లుభయులు బంధువులై యుండి యొండొరుల దర్శింపకుండుట మేలుగాదు. మారాజు పక్షమున మిమ్ము నేను స్వాగతమిచ్చుచున్నాను. దయయుంచుఁడు మిమ్ములఁ గనుగందకుండ నా భుజములపై నెక్కించుకొని పోయి మారాజుతో మీకు స్నేహము నొనగూర్తును.

లక్ష్మ — హనుమంతుఁడా, మీ రాజునకుఁ గూడ సతీవియోగమేనా ?

ఆంజ — ఆసంగతిని మారాజుగారే చెప్పెదరు రండు. (అని కొంత ముందుకు నడిచి సుగ్రీవునియొద్దకుఁ దీసికొనిపోయి)

ఉ॥ హే కపిసత్తమా ! నేఁటిదిన • మే సుదినంబు భవన్నగంబు పు
ణ్యాలయమయ్యె; గిరికుల • మంతయుఁ బావనమయ్యె రామభూ
పాలుని రాకచేనిపుడు; • పండెనుగా మనపూర్వపుణ్యమీ
వేళను; సూర్యవంశజులు, • వీరలు నీకుఁ బంధువుల్ జుమీ

సుగ్రీ —

ఉ॥ వందనమయ్య మీదు దయ • వచ్చినదింతకు మమ్ముఁ జూడ నా
నందముఁ బొందితిం దమకు • నాపయి గౌరవముంచినందుకే
పొందిన మీకుఁ కీర్తివిని • యుంటిని; యెన్నఁడు రాకపోకలే
యందము బంధుకోటికవి • యాటిన నెవ్వరి కెవ్వఁడో కదా॥

అయ్యా, ఈ శాఖపైఁ గూర్చుండుఁడు

ఆంజ — కపిరాజా! అయోధ్యరాజైన దశరథ మహారాజునకు వీరు కుమారులు. ఈయన శ్రీరాముఁడు. ఈయన తమ్ముఁడు లక్ష్మణుఁడు తండ్రియాజ్ఞఁ బూని వనవాసముఁ జేయుచుండ శ్రీరాముని సతియైన జానకిని రావణాసురుం డెత్తికొని పోయెనఁట.

సు — అక్కటా ! యెంతకష్టము !

ఉ॥ ఎంతటిమాట వింటి దయ • కెంతటికష్టము సంభవించె న
య్యింతిని బట్ట రావణున • కేవిధిగుండెలు తాళెనో కటా
డెంతకునైన సాహసుఁడె • యెంతలు పుట్టెఁ దొడంగెనయ్య ర
వ్వంతయు నిల్వదీ జగతి • యిట్టివి మున్నెపుడైన వింటిమే॥

తరువాత నేమైనది?

ఆంజ — ఆమెపై నెమకుచు నడవులలోఁ దిరుగాడుచుండ సీతాదేవిని రావణుండు దొంగిలించి కొనిపోయినాఁడని యామెను బంధవిముక్తఁ జేయఁబూనిన నీడోద్ధృన జటాయువు చెప్పినాఁడఁట.

సుగ్రీ—అయ్యలార ! ఆ యండజనాథుండు మిక్కిలి నందనీయుఁడే
 గదా !

రాము—

తే॥ గీ॥ ఇంతికిఁ బ్రకార మొనరింప • నెంచి దనుజు
 డాసిఱెక్కలు ముక్కలు • జేసికొన్న
 శక్తి మా జనకుని పూర్వ • పరిచితుం డ
 తనిఋణముఁ దీర్చుటకు శ్లాకుఁ • దరము కాదు॥

లక్ష్మ—రావణునితోఁ బోరజాలక యెఱకలు విఱిగి నేలఁగూలి ప్రాణా
 వశిష్టుఁడై యుండిన యా జటాయువు మా కాసంగతిఁ జెప్పి
 ప్రాణములు విడిచినందుకు నమ్మహోపకారికి దహనసంస్కా
 రము లాచరించి వచ్చుచుండ ద్రోవలో శబరి యను సది
 మా కాశ్రమము మీవల్ల నగునని చెప్పినంగున గొండ తాసఁ
 బెట్టుకొని పంపానది దాఁటి మీదర్శన మెట్లగువా యని
 యాలోచించుచుండ, మాయదృష్టవశంబున నీవ ఱని మాకుం
 గన్పట్టి మమ్మాదరించి తమకడకుఁ దోడ్కొని వచ్చినాఁడు.

సుగ్రీ—అయ్యా ! నేను మీకు బరాయివాఁడను కాను,

ఉ॥ వాసిగఁ గాకిచేఁ గబురుఁ • బంపిన రానొకొ ! యింతదవ్వునా
 కోసము మీరు రావలెనొ • కో ! యెపుడుం దమవాఁడనే గదా
 నాసకలంబు నావగము • నా కపిసైన్యసహస్రముల్ సదా
 ఏసమయంబునైనఁ దమ • వేయన నమ్ముఁడభేదభావముల్॥

 అయ్యా, మీకు నావలనఁ గాఁగల కార్యముఁ దప్పక చేయు
 దును; కాని మీవలన నాకొక కార్యము కావలసియున్నది.

రాము—అదేమికార్యము ?

సుగ్రీ—అయ్యా, వాలియను కపినాథుండు మాయన్న. మేమిరువుర
 మవిభక్తులము. జ్యేష్ఠసోదరుఁడగు నవ్వాలి కపిరాజ్యమేలు
 చుండ దేహమేమి బెండయ్యెను నొకపాణముల్లో నన్యో

న్యాను భాగంబుఁ గలిగియుంటిమి. అక్కటా! ఎక్కడఁజూచినను రాక్షసుల యల్లరియేకదా? దైవము మమ్ములనేఁ జూచి యోర్వలేక గాఁబోలు గొంతికాలమైన తిరస్కృత మాయన్నపై కొక ఘోరదానవునిచేఁ గయ్యంబునకుఁగాలుద్రవ్వించె. అప్పుడు మాయన్న యామున్నిక్కడి రక్కసిని దూరముగఁ దరిమికొని పోవ వారిరువురు నొక గుహాబిలంబునఁ జొచ్చి పెనఁగులాడుచుండిరి. నేను పెద్దయుంగాల మాబిలముఖంబునందు నిరాశ జెంది యన్నకై వేఁవలతెచ్చుచు నింటికి మగుడివచ్చితిని. ఊరివారందఱు నన్నుఁ బెద్దఁజేసి పట్టముగట్టిరి. అంత కొంతకాలమునకు మాయన్న వచ్చి "ఓరీ అన్నను మ్రగ్గగా దనుజునకొప్పగించి నీవు రాజ్యమేలదలంచితివా?" యని నాపైఁగారములు మిరియములునూరుచు నన్ననరాని కాఱుకూఁతలుగూసి నన్నుఁ బట్టికొట్టి పాఱవడిసేసె,

ఉ॥ అట్టితలంపు నామనసు • నందున లేదు శమింపుమంచుఁ గే
ల్వట్టితిఁ గాళ్ళ వ్రేళ్ళఁబడి • పల్మరు మ్రొక్కితి; రాజ్యమెల్లఁ జే
పట్టుము నీవ, కోరనిఁక • భాగమునంటిని; యన్నిటం జెవి
న్బెట్టకనాసతిన్ రుమను • వీడక బల్మినిఁబట్టె మత్తుఁడై॥

రాము — ఔరా! ఎంతఘోరపాతక మొనర్చినాఁడు!

సుగ్రీ—

ఉ॥ అన్న పరాంగనారతి మ • హాఘకరంబుగదన్న; వావిగా
దన్న మదీయపత్ని రుమ • నాపటఁ బెట్టకుమన్న; ధర్మముల్
మన్ననఁజేయుమన్న పరి • మందిని జిన్నతనంబుఁ దేకుమా
యన్నయఁటన్న నింతవినఁ • డాయెను పెద్దలు నొక్కి చెప్పినన్॥

లక్ష్మ—సుగ్రీవా! అట్లైనచో మీయన్న తప్పక దండితుఁడుగావలసినదే.

సుగ్రీ—అయ్యా, అవ్వాలి మహాబలశాలి. మృదువందనశీలి. దేవేంద్ర కుమారుఁడతఁడు సురలకైనన జేకుఁడు. మతంగఋషి శాప వశంబున- ఆ మునకడుపుచల్లఁగా- వతండీ ఋశ్యమూక పర్వతమువద్దకు రాఁజాలఁడు గావున నేనిగ్గిరినంటియుంటిని. నాకు సహాయముఁ జేయువారెవరు? నే నాతని జయించుటెట్లు?

రాము—విశ్వసముద్రంబున మునిఁగియున్న నీబోంటి మహానీయునకు సహాయ మొనర్చువారేలేరా? మన ముభయులము సంగడి కాండ్రమైతిమి. నీకు మేము తప్పక సహాయమొసఁగి కపి రాజ్యమునీకుఁ బట్టముగట్టెదము.

సుగ్రీ—అయ్యా రాజ్యమున కేమి!

మ॥ త్రపలే కేనిధి నన్ను వాలి కను చి • లోక్షోభలం బెట్టునా విపులంబౌ నకకీర్తిఁదెచ్చుకొనఁగా • నీ యిందు నేమున్నదీ కపిరాజ్యంబుకై రెండ్రైరిప్రభు లో • న్గొండైనఁబోఁచంతయు న్వపువ్రం బాసినయప్పు వెంటఁగొనిపో • వంజాలిరే రాఘవా॥

అకటా! నాసతీమణి యెంతవిలపించుచున్నదోకదా!

రాము—సుగ్రీవా, నీవంతగ విచారించిన లాభములేదు. చూడుము క్షణములో వాలింజంపి నీభార్యను నీకొప్పగించెదను. ఇదె, నీకభయహస్తమొసంగుచున్నాను.

సుగ్రీ—చిత్తము. అయ్యా రాఘవా నీబలము నొకసారిఁ జూడవలె వనియున్నది అల్లక్కడ దుందుభి యను మహాకాయము గలదు. దానినెత్తఁగలవా?

రాము—ఓ-అదియేనా? అదెంత (లోనికిఁబోయి యెత్తివచ్చును).

సుగ్రీ—

మ॥ అహహా! యింతవిచిత్రమెందుగల • దారా! యేమివిన్నాణమా మహిభృత్సన్నిభ మా సహసమదవే • న్మాతంగ సత్త్వాఢ్యతా

ఏపాహమాదుందు కాయమ్ముక తృణములోఁ • బాటింపకే క్రిడని
మ్మహనీయుం డెగమీ బెగోట నదిరా • మువ్వంపుఁ గవ్వేట్లుగన్।

అయ్యా! చీకిపోయిన యీ మొండెము నెత్తుటలెక్కలోనిది కాదు, అల్లక్కడ సప్తతాళములున్నవి. వానినొక్క పెట్టున నొక్క బాణమేసి కూల్పగలవా?

రాము—ఆ అటులనే చేసెదను. (లోనికిఁబోయి బాణమేసికూల్చును.)

సుగ్రీ—(మిక్కిన ప్రేలుంచుకొని) ఔరా!

ఉ॥ అమ్మను వింటికిందొడిగి • యద్భుతమావహిలంగ సప్తతా
ళమ్ములనొక్క వ్రేటునని • లాఘవమొప్పఁగఁ । లనేసి నాఁ
ధమ్మక చెల్ల! రాఘవుఁడ • నన్యమహాత్వ విలాసుఁడంచు రూ
ఢమ్ముగఁ జెప్పవచ్చుఁగలఁ • డాసరియీతని కెక్కడైనన్।

ఈమహనీయుఁడు వాలిఁజంపుటకుఁ దగినవాఁడని చెప్పుటకు సందియము లేదు. ఈతనివలన నాకార్యము దీరుననుట నిశ్చయము.

రాము—సుగ్రీవా! రావణుఁడు సీతనెక్కడదాఁచెనో నీకేమైనఁ దెలిసెనా?

సుగ్రీ—దేవా, ఆరాక్షసుఁడెక్కడివాఁడో తెలియదుకాని యీమధ్య నొకనాఁడు రాక్షసుం డొక స్త్రీని నాకాశమార్గంబున నెత్తికొనిపోవుచుండ నామె యీనగముపైనున్న మమ్ముంజూచి తన నగలనొలిచి మూటఁగట్టి క్రిందపడవైచినది. మా వానరు లామూటందీసి భద్రపఱచిరి. ఆమూటఁ దెప్పించి మీకిప్పుడే నొసంగెదను. ఆమె వైదేహియే అయియుండ నోపును. నాకుఁ గపియూధ సహస్రంబులు గలవు. విశ్వాసపాత్రులగు సేనానులనేకులు గలరు. నల్దిక్కులకుఁ గపియోధులం బంపి భూపుత్రి జాడఁ దెలిసికొందము. ఆంజనేయా! నీవుపోయి యీయాభరణముల ముల్లెం దెమ్ము.

ఆంజ.—చిత్తము (అసిలోనిఁబోయి మూటఁదెచ్చి యిచ్చుచున్నాఁడు)

రాము.—(మూటవిప్పి) హా జానకీ! మనోనాయికా! ఈనగలన్నియు జానికివే. అకటా యిది నగలమూటగాని నగలమూటగాదు. (మూటలోని ముత్యాల హారముఁదీసి ముద్దుఁబెట్టుకొని) ఓమౌక్తికహారమా!

చ॥ మిడుకులుగల్గు దానవని • మిక్కిలి నెమ్మిచు సద్గుణంబులోఁ
జెనుపడఁగూర్చి సిన్నుఁదన • పేరుగసక్కనఁ జేర్చుకొన్నదా
జనకజ;తన్మనంబెటులుగఁ • జాలుదు వాసతినన్నుఁ గూర్చితా
మనమువసే మెంచె నోకో • మౌక్తికహారము! చెప్పవేదయః

చ॥ కనుఁగలదింటివాని పెక • గాఁసిలినిద్రయొకింత లేక భో
జనముసహించక య్యవని • జాత స్మరించుచునున్న వేళనా
మనికత మూగ్వఁగూడితి వి • మైథిలిపేరుగ నిన్నునక్క నట
మనిచెద మిన్న దేల దయ • నాసతి చన్న పథంబుఁ జూపవే॥

అయ్యో! ముత్యాలహారమా! మాటలాడక యూరకొనెద వేల? నిన్ను జూచినంతనే నాపంచప్రాణములును లేచినచ్చినవి. ఆ జానకీరమణినిప్పుడు కన్నులారఁ జూచినట్లే యున్నది. క్రూరదానవుఁడు దొంగిలించుకొనిపోవునప్పుడు నామనోహారిణి నన్నుఁగూర్చియేమని పలవించెనో యొకసారి చెప్పుము?. హారమా! సమయమునకువచ్చి నేను రక్షింపఁజాలనందుకు నన్నేమనెను? ఓమౌక్తికహారమా! నీఋణతారమును నేనెంతనికొసియాడుదును. ముత్తెఁపుఁజిప్పయను గుహాంతరమునవసించి సూచికాగ్రస్థలినుండి ముక్తాహారమవైతివిగావున నాసీతాభామవక్షంబుననుండఁగల భాగ్యంబునీకు లభించినది. నేనొక్కముక్తాహారముఁ బాటించినంతమాత్రాన నాకాభాగ్యమబ్బునా?

(మూటలోని బన్నసరముఁ దీసి ముద్దుఁబెట్టుకొని)

ఓబన్నసరమా! నీయుపకారబుద్ధికే నెంతయుమెచ్చితి

ఉ॥ అక్షయగంధసౌరభ భ • రాంచితమై వెలుఁగొందు జానకీ
వక్షమునందు భాగ్యరమఁ • బాసియుఁ బన్నసరంబ! నీవు నన్
రక్షణసేయవచ్చితివి; • రమ్యగుణాంచిత మూర్తులిన్యపుం
బక్షము సేయు నప్పుఁడను • జిన్నము నెంచవుగాదె యింతయున్॥
(మూటలోని మణిహారముఁ దీసి ముద్దిడి)

ఉ॥ కోమలి నిన్నుఁ జిన్నపుడె • కూర్చినదాటను నిప్పుడామె చే
తోముదమీది చిక్కుఁబడి • తూలుట సైఁపక నీవు నీకళా
స్తోమముఁ దక్కి చిక్కుఁబడి • తే మణిహారమ! తెల్పుమీ నిర్మ
భామయురంబుఁ జేర్తి సిరు • ప్రక్కల చిక్కులు తీఱునట్లుగన్
(మూటఁగట్టఁబడిన యుత్తరీయముఁ దీసి ముద్దిడి)

అక్కటా! ఉత్తరీయమా!

సీ॥ ఉవిద నెన్నొసఁటిపై • నుదయించు చెమటార్పు వలిగాడ్పునొసఁగుదు వీ • వనవునీవు
పదఁతిమార్గాయాసఁ • పడి నేలవా[illegible]చో వసతిఁ జేకూర్చు త[illegible] • ల్పంబవీవు
కలికి లోమ్మునఁగుల్కు • కలిమిఁ గాపాడుచో వాటమెప్పడి ముల్లె • వాటవీవు
తరుణికిఁ బేరెండ • తగులకుండఁగ నీడఁ గూర్చుచుండెడి గుబ్బ • గొడుగవీవు
ఊర్విసుతయొద్ద నీపై • ననున్న యెడల నామె కొకయింత యుపచారి • వగుదుగాదె
వనితవిడనాడి నీవిట • వచ్చితేల దంబుఁదక్కి యోరాయుత్తరీ • యంబ నీవు?॥

(కన్నీరుఁ దుడిచికొని) తమ్ముఁడా! లక్ష్మణా! ఈ యందె
లెవరివోయి?

లక్ష్మ—(మూటలోని యందెలనుఁ దీసిచూచి నమస్కరించి) ఇయ్యంది
యలు మావదినవే.

తే॥ గీ॥ ఆమెపదపంకజములకే • నధికభక్తి
నెఱఁగువాఁడను గావున • గుఱుతుఁ బట్టి
నాఁడ నియ్యందియలెగాని • నాకుఁ దెలియ
వామెయితర భూషణములో • యనఘచరిత॥

అన్నయ్యా! మనమెంత విచారించినను లాభము లేదు. ముందు
పని జూచికొందము.

రాము—సుగ్రీవా, మనము సీతాన్వేషణకై యుద్యోగిఁ దగిన వానరోత్తముల నల్దిక్కుల కంపవచ్చునా ?

సుగ్రీ—

సీ॥ తెమ్మెరఁ గానఁగ నీక • మిన్ను గర్భములుగా మబ్బులై పెలయేళ్ళు • పాఱుచుండె
బాటలు మొలుపుంటి • పంకంబులో నంట జనుల ప్రయాణము • ల్జరుగకుండె
విచ్చు మొగ్గఁ జేయు • బండమల్లురి యుంగ సంతలు పల్లెల • సాగకుండె
తడిమంట చెఱకుచే • తను ప్రొయ్యి నుండమి పసిగ వేళకుఁ దిండి • పొసఁగకుండె
• తడిసి ముద్దలై పక్షులు • తరువులందు మెడలు ఱొయ్యిలనిడికొని • మెదలకుండె
బసుల కట్టు కట్టలని ల్చెఁ • గసవులేక యిట్టి వర్షాగమదనుగా • డెందుకైన॥

లక్ష్మ—అవు నవును.

ఆ॥ వె॥ కన్నకూఁతు పడెడి • కష్టగండ్లఁ దలపోసి
యుర్వి మిగుల నేడ్చు • చున్నదవఁగఁ
వర్ష జలము నిండి వ • సుధాతలము పైని
నేల్లుఁ గోల్లుగఁ బ్రవ • హించుచుండె॥

రాము—ఔరా !

తే॥ గీ॥ చక్రవాకంబు జలధియు • సలిపినట్టి
పుణ్యమేమొ ! తమ సతులఁ • బొందిరిప్పు
డట్టి సుఖము నాకు లభించ • దయ్యె నకట
వర్షకాలము నాకెట్లు • హర్షమగును॥

అయ్యో ! మనమిప్పుడు చేయవలసినదేమున్నది ?

సుగ్రీ—రామచంద్రా ! యీ వర్షకాలముపోయి శరత్కాలము వచ్చిన తర్వాత మనము సీతాన్వేషణోద్యోగంబు సల్పుదము. ఈ ప్రావృట్కాలమునందు మిమ్ముల మానగంబుపైనుండఁ గోరుచున్నాను. ఈ సమయము వృథాపుచ్చక మనము వాలిపైకి యుద్ధసన్నద్ధులమగుదము.

రాము—అయ్యో ! మేమిప్పటనేయుండెదము. మీరుపోయి వాలిపై కేగి పెళ్ళుటకుఁ దగినదండుఁ గూర్చుఁడు.

సుగ్రీ—అయ్యా, మాకు సెలవొసంగుఁడు.

ఆంజ—అయ్యా నమస్కారము.

లక్ష్మ—

శా॥ క్షేమంబొల్పడి తద్వియోగజనిత • క్లేశంబునంగుందు మా
రామస్వామినిఁగాంచి సాదరమతి • న్రావించి శాఖామృగ
స్వామింజూపి తదీయసఖ్య మొనగూ • ర్పంజాలినా వద్దిరా!
సామీరీ! నినుఁబోలు వ్వాఁడుగలఁడా • సర్వంసహాంజాడఁగ॥

ఆంజ—అయ్యా! నేఁ జేసిన దేమున్నది. మహానుభావులగు మీకు నాయందుఁగల ప్రేమాతిరేక మట్లనిపించుచున్నది. మీరు నన్నగ్గింపవచ్చునా?

(సుగ్రీవాంజనేయులు నిష్క్రమింతురు)

అవనిక జాఱును.

చతుర్థాంకము సమాప్తము.



పంచమాంకము

—• ప్రథమరంగము. •—

(ప్రవేశము రాముఁడు)

రాము—ఆహా! శరత్కాల ప్రభావము!

తే॥ గీ॥ దనుజుపైదాడి వ్రాలిదె • తఱణమనుచుఁ
దేఁటతెల్లఁగ నాకుబో • ధించుకొఱక
నంగ నదులు తేటపడి యె • నింగినుండి
కొదమయంచలు దిగుచుండె • గుములుగట్టి॥

వాలినిఁజంపి సుగ్రీవునకుఁ గపిరాజ్యముఁబట్టముగట్టితిమి. ఆ సుగ్రీవుఁడలవోక సుఖంబుల ననుభవించుచు లీలావినోదంబుగానుండి గర్వాంధుఁడై నామాటయే మఱచిపోయినట్లు దోఁచుచున్నది. రవి

నూనునిఁ దీసికొనివచ్చుటకు నాచేఁ బరిపఁబడిన సౌమిత్రి యింకను రాఁడాయెఁ 'కారణమేమియోకదా?

(ప్రవేశము - సుగ్రీవుఁడు - లక్ష్మణుఁడు - ఆంజనేయుఁడు.)

సుగ్రీ—అయ్య! నేను మిమ్ములను మఱచిపోగలనా? వివిధవానరోత్తముల నన్ని దెసలకుఁ బంపితిని. వారింకను రాలేదు. ఈ హనుమంతుని మీ రేదిక్కునకుఁ బొమ్మనిన నాదిక్కునకే పోయి కార్యంబు సాధించుకొని రాగలఁడు తెలవిండు.

రామ—ఓయీ! పావనీ! నీవిటురమ్ము.

శా॥ నీవాచాలత నీవివేకగరిమ • న్నీనమ్రివాక్ప్రౌఢియున్
నీవర్పస్సును నీగభీరగుణము • న్నీమిత్రి విశ్వాసమున్
నీవీఁకన్ని నుఁగన్న దాదిఁ తుణిలో • నీవబ్ధిలంఘించుచున్
నీవా దేవినిఁ దెగఁలాఁడవని నే • నన్నమ్మితిన్పావనీ॥

నీవు వైదేహింగాంచినపుడు నివ్వామె నమ్మునో నమ్మదో. ఇదిగో నాయంగుళీయకము. నామొకానవాలుగఁగొని దక్షిణదిక్కునకుఁ బొమ్ము. పావనీ! నీవు జానకింగాంచినప్పుడీ నామాట జ్ఞాపకముంచుకొనుము నిన్నుఁ బ్రార్థించెద,

చ॥ అవనిజమున్న నావిషయ • మారసి యోర్చెడి కమ్మతాపులన్
సవదరియించి మెల్లఁగను • జాగొనరించుచు నీదుతండ్రియా
పవనుఁడు వృద్ధుఁడై మలసి • వచ్చినవచ్చునుఁగాక నీవు నా
యవనిజవార్తఁ దెల్పుటకు • నంతకుముందుగ రావలెంజుమీ॥

ఆంజ—సరిసరి దేవా, నేను మీబంటును నన్నుమీరు ప్రార్థింతురా యాజ్ఞాపింతురా? మీరు మహానీయులు. దేవా, మీదర్శనమైనప్పటినుండియు మీకార్యము నేఁజేయఁగలనని ధైర్యము కలుగుచున్నది.

మ॥ నిను ధ్యానించుచు నీమహాగుణముల • న్నిత్యంబు వర్ణించుచుఁ
నిను నేఁడం డ్రిగ జానకీజ్ఞననిగా • నిక్కంబులో నెంచి యా
ఘనకార్యంబును జేయఁబూనితిని న • న్గారుణ్యమేస్ఫారఁగ
న్గనివేగ కృతకృత్యుఁ జేయఁగదవే • నాపాలిదైవంబవై॥
దేవా! నేనీకఁబో మెదను. (అందఱకునమస్కరించుచున్నాఁడు)

(అవనిక జారును)

పంచమాంకము—ద్వితీయరంగము.

లంకలోని యశోకవనప్రాంతము.

ప్రవేశము—ఆంజనేయుఁడు

ఆంజ—శ్రీరామునివద్ద సెలవుపుచ్చుకొని దక్షిణఁపుఁదిక్కున నేను వె
దకని చోట్లులేవు పెక్కులిక్కట్టులం బడి యెట్టెట్టో శ్రీరామ
కృపావిశేషంబునఁ బారావారము దాఁటివచ్చితిని. నాకెక్క
డఁదల్లి జానకి కానరాదయ్యె అక్కటకటా! ఇఁక నేఁజేయ
వలసినదేమి ?

చ॥ వెదకితి లంకలోఁదనరు • వీథుల నున్న తసౌధసీమల
న్వెదకితి మూలమూలలను • వేమఱుఁజూచిన చోట్లయందె న
మ్మదిగను జూచికొంచకిట! • మజ్జనని న్మహీపుత్రినెచ్చటం
దుదిఁగనలేకపోతి నుది • తొట్రిలుచుండె నిఁకెట్లులో కదా!॥

ఉ॥ క్రోఁతులపిండుతోఁ గలసి • గోప్యముగాఁ జరియింపలేక సం
పాతివచించి నట్టినుడిఁ • బైఁగొని నేనొకమేటి నంచు బల్
స్వాతిశయంబుఁబూని మహా • దంబుధిదాఁటఁగనేల! నిచ్చటీ
రాతిరిఁ జేరనేలను బ • బరాభవ మందఁగనేలొ దైవమా॥

ఉ॥ అక్కట! జాంబవంతుఁడుల • యంగదుఁడున్ననుగొప్పసేసి పే
రెక్కినవాఁడు వాయుసుతుఁ • డీతఁడెగాకమరొకఁడీవనిలో

ఇక్కఁగఁ జేయలేఁడనఁగ • నవ్వుచు నూరకొనంగలేకనే
నిక్కపునంపుఁ గార్యమున • కేలదొడంగితి గర్వితుండనై!

ఆయంగుళీమణి యంగమచ్చములనారసి వచ్చుటకు నీవేతగిన వాఁడవని శ్రీరాముఁడు నన్నగ్గించి నాకీయుంగర మీయఁగ వచ్చినప్పుడు మహా ప్రసాదమని లభించెనని యెంచి దీనినే నేలఁ గయికొంటిని? అక్కటకటా!

శా॥ ఈసత్వోన్నతి యీపరాక్రమము నా • కేపొందియుండంగనే
నాసారింగనిరిత్తయయ్యె మన కా • ర్యంబంచు వాక్రువ్వనా?
నీసందేశముచాలు, నీదు సతికి న్నిర్ణనమస్కారమో
కౌసల్యాత్మజ! చేతగాదనుచు ను • గ్రంబీయునా దీనతన్॥

అకటా! ఎప్పటికప్పుడు శ్రీరామలక్ష్మణ సుగ్రీవులు కపివాహినులతో నాకొఱకెదురు చూచుచుందురు. వారికడకేమని పోవువాఁడను? వారితో నేమని చెప్పుదును? అకటా! నాకెంతగతిపట్టినది! ఛీ! యిట్టిబ్రతుకు బ్రతుకుటకంటె మరణమే మేలు. దైవమా! నలుగురిలోను బరిభవపఱచుటకా నన్నుం బ్రతికించితివి? బయలుదేరినది మొదలు నాకన్నియాపదలే కలిగినవి. ఆకష్టములదాఁటించిన వాఁడవు నాకు జానకింజూపలేవా? హా దైవమా?

సీ॥ కంజాప్తఫలమని • కబళింపఁగొని వచ్చి నొగ్గినేను భస్మమై • యుంటినేని
అంభోధిదాఁటు న • న్నడ్డగించిన యదితియుదధినప్పుడఁ ద్రొక్కి • యుండెనేని
అలసురసాసింహిం • కల నోటఁ బడినప్పు డొకటనే జీర్ణమై • యుంటినేని
లంకఁజొచ్చినవేళ • లంకయను నిశాటియోర్చినన్గడ తేర్చి • యుండెనేని
స్వామికార్యంబు సాధింపఁ • జాలనట్టి వట్టిపనికిమాలిన పెను • బండనగుచు
నేనురామసుగ్రీవ స • న్నిధికి మఱలఁ బోవనక్కఱలేకుండఁ • బోవుఁగాదె॥

ఒకవేళ రావణాసురుఁడు జానకి నీపురంబున దాఁచలేదేమో! మఱెక్కడ దాఁచఁగలఁడు? అక్కటా. ఒకవేళ క్రుద్ధుఁడై యామెను దానప్పుడె చంపియుండఁడుకద!

ఉ॥ అంతటిఘోరకృత్య మను • రాధముఁ జేయునరించెనేని ర
వ్వంతయు జాలిలేక భువ • నాళులనబ్ధిని నూఁద్రొక్కనా
పంతము మీఱ రావణునిఁ • బట్టి యమాంతముఁ జీల్చివేయనా
సంతసకట్ట్రియీపురి ని • శాటులనందఱి రూపుమాపనా॥

(కొంచెము ముందునడచి) ఆహా! నానావిధ జంతుసంతాన ములచే నిండినిబిడీకృతమై చెన్నలరారుచున్న యియ్యశోకవనంబున నేవెదకనేలేదు. ఇందున జానకి లేనిచో నింక నామెంగనుఁగొందున నుమాట సున్న.

ఉ॥ శోధనఁ జేసిచూచెద న • శోకవనంబున నిందుఁదల్లి యా
మైథిలికానరాని యెడ • మానినియున్కినిఁ జూపుమంచునే
వేధనుముప్పొతిప్పలను • బెట్టెదఁగాని హరీంద్రరుద్రులన్
బాధలముంతుఁగాని యిఁక • నామెయి రాముని ప్రోలనుంతునా?

అదిగో, చంద్రోదయమైనది.

తే॥ గీ॥ కైరవాప్తుఁడు గనుపట్టె • గగనవీధి
కటికి చీఁకటినే సీత • గానఁజాల
ననుచు, దేవతలుపకార • మును నొనర్ప
దివిరిపెట్టిన చల్లని • దీపమనఁగ॥

తే॥ గీ॥ ఇదిగో వైదేహిసచ్చుట • వెదకఁబోవఁగ
నోయిపావనీరమ్మను • చున్నవనఁగ
శోభనెసకమెసఁగునియ్య • శోకవనినిఁ
గొబ్బునఁబులుంగులన్నియుఁ • గూయఁజొచ్చె॥

(అశోకవనముఁ బరివేక్షించి) అక్కటకటా! ఈయశోకవృక్షము క్రింద పాపమొక్క యన్నులమిన్న గనంబడుచున్నది.

సీ॥ నిశిగుడ్లగూబల • నివహంబులోఁబడి విలపించుచక్కువ • వెలఁదిఁబోలి
క్రూరశిఖండినీ • కోటిలోఁపలఁజిక్కి [illegible] • కన్నియనుఁబోలి

చటులమార్జాలికా • చయములోఁదగులంది యాడలు రాచిల్కయి • ల్లాలిఁబోలి
కష్టమృగాదిస్థి • గణములోఁ బెగడొంది దురపిల్లు లేటియై • దువనుబోలి
తడవతడవకు నిట్టూర్పు • విడుచుకొనుచు దిక్కులేమికిఁ గన్నీరు • గుక్కుకొనుచు
దనుజకాంతలలోఁ జిక్కి • వనరుపట్టి యీవిధ మొకరితకన్పట్టు • చుండె నకట॥

అల్లకడఁ గావలియుంచఁబడిన రాక్షసస్త్రీలు నిద్దురపోవుచున్నారు. అక్కటా! ఈమె యెవ్వరోగాని గాలిచప్పుడైనప్పుడెల్లఁ దన వారు వచ్చుచున్నారేమోయని గంపెడాసతో నిట్టటు దెసలఁ బరికించి రిత్తయగుటం దెలిసి నిట్టూర్పు విడిచి పెదవులఁ దడుపుకొనుచుఁ బేలుపోయి చూచుచున్నది. అక్కటా! యీనారీమణి జానకీదేవి కాదు కద.! ఈయమ్మ రూపురేఖలం జూడఁ జూడ నీమె శ్రీరాముసతియని యే తోఁచుచున్నది. (బయలాలించి) అదిగో, ఏదియో కోలాహలధ్వని వినంబడుచున్నది (దూరముఁ జూచి) అడుగో యెవ్వఁడో దానవుండు కడుదర్పముతో వచ్చుచున్నాఁడు. ఆవచ్చెడి వాఁడు రావణుఁడె జానకీదేవిని గొంగిల్చిన వీనినిప్పుడొడిసి పట్టి పీఁచమడంచెద. అకటా ఇప్పుడు తొందరపడుట మేలుగాదు, ఇతనికిప్పు డేనగపడినచో గార్యము చెడును. నేనీయశోకవృక్షముపై నెక్కి సూక్ష్మరూపంబుఁ దాల్చి రావణుఁ డేమి చేయునో మెల్లఁగఁ జూచుచుండెదను.

(చెట్టెక్కి కూర్చుండును)

(ప్రవేశము. రావణుఁడు)

రావ—ఓరమణీమణీ! ఇదిగో నిన్ను బతిమాలుకొనుచున్నాను. పిండియారఁబోసినట్లు పండువెన్నెల గాయుచున్నది. చూడుము.

ఉ॥ ఏడకనన్ను బట్టి వెడ • విల్తుఁడు కేతకిరేకుబాకుచే
గాడఁగ నామెయింబొడిచె • గాసిలిపువ్వుల పాన్పుపై తముం
జూడక నీదుసమ్ముఖము • జొచ్చితి! నిన్న భయప్రదానమే
వేడితివేగనన్నుఁ గన • వే శరణార్థినిఁ బ్రోవవే చెలీ॥

జానకీ ! నీవింత వెఱ్ఱిదాన వేల ?

సీ॥ నా కెంపుఁజీరలు ♦ నా యింట నిలసిల్ల ముఱికి గుడ్డను గట్టి ♦ యుంటి గదేల
కమ్మతావులఁ జిమ్ము ♦ గంధంబు గలుగఁగా బొలుపఱి ధూళిలోఁ ♦ బొర్లఁ దేల
సరసాన్న భక్ష్యముల్ ♦ చవులారఁ దవరార నుపవాసముం జేయు ♦ చుండ దేల
పుష్పాలశయ్యలు చాల ♦ పొంపిరివోవఁగా మొండిరా నేలఁ ♦ బన్నుండ దేల
సకలసామ్రాజ్య సుఖ ♦ ముల సరసలీల ననుభవించెడి కాబోఁటి ♦ ఘనుఁడు గలుగ
కాయకసురులఁ దినెడి ♦ నిష్కాముజనుని పొందు కై యింత తలపోసి ♦ కుందదేల

నారీమణీ! నన్నుఁ జేపట్టుటవలన నీకుఁ గలుగు లాభముఁ జెప్పెద వినుము.

మ॥ జగముల్ మూఁటికి నీదు తండ్రి నెలమిన్ ♦ సమాప్తిట్టుఁ గావింతు నో
మగువా! సర్వసుఖంబులం దనరుచున్ ♦ మండోదరీదేవి చేఁ
దగ సేవం గయికొందు వే నిఁకను నీ ♦ దాసుండ నై యుండు నా
నగరుల్ నా సిరులన్ని నివియసుమీ ♦ నన్నీవు పాలించినన్

చంచలాక్షీ ! ఇన్ని చెప్పుచున్నను నావంకఁ జూడనైనఁ జూడక యూరకొనెద వేల ? బాగుగ నాలోచింపుము. పశ్చాత్తాపము చెట్టచివర వచ్చిన నేమి లాభము ? నేనొక్క సూక్ష్మముఁ జెప్పెద నాలకింపుము.

మ॥ కలికీ! యౌవనమే వెలందులకు సౌ ♦ ఖ్యంబు న్విలాసంబులం
బొలుపుం భోగములిచ్చులన్ రుచులఁ ♦ గొల్వంగాని యావేళ యం
దెలమిం దక్కు విచారము న్నఁ ద్రుటిలో ♦ నేగున్ రఘురీ వేగ మా
వల రాదాతఱిఁ జక్కఁ బెట్టవలె దీ ♦ పంబుండఁగా సర్వమున్

భామామణీ ! శ్రీరాముఁ డింకను బ్రతికియే యుండె ననుకొంటివా? బ్రతికియున్న నన్నేమి చేయఁ గలఁడు?

శా॥ పారావారము దాఁటి వచ్చుటనఁ బై ♦ పై లేదు లంఘించెనా
పోర న్నన్ను జయించి పోవఁ గలఁడా! ♦ పొల్పొఱియే కానినో
మా రాష్ట్రింబుల జెందియుండు నొకటన్ ♦ మార్గంబు నిస్సంశయం
బో శామామణి! రాము నంచకు సుమీ ♦ యుల్లంబులో నింతయున్ ॥

ఇన్నాళ్ళనియన్నుఁ విడిచియున్న శ్రీరాముఁడు నీకేటికినుగఁడు?

సీత—అన్నా! నీకీలాగున దుర్భాషలాడుట న్యాయమేనా?

శా॥ అన్యాగోప్యకులంబునం బొడమినీ ♦ వన్యాయవాక్యంబులన్
గన్యం గానక పల్కుచుంటి విపుడీ ♦ కామాంధకారంబుచేఁ
దిన్నం గానవక నీవు సోదరిఁబర స్త్రీ నిట్లు భావించినన్
మన్నింపవె నీకులంబు మాటః ♦ స్వర్గించఁడే కాలుఁడున్॥

రావ—జానకీ! ఎన్ని చెప్పినను నీకిక్కపట్టు వదలవుగదా?

మ॥ చిలుకల్ గుంపులుగట్టి వచ్చినను రా ♦ జల్లంగ మాటాడవే
కలహంసల్ నిను వెంట రానడచునే ♦ కైదండఁగా నుండవే
అలరుంగ్రొమ్మవు జొంపమింబడఁగ నా ♦ యంకంబునం జేరవే
వలపుల్ గ్రొత్తలుఁ గౌఁగిలి చ్చఁగదవే ♦ పద్మాయతాక్షీ! ననున్॥

సీత—ఛీ! దురాత్మా. యతివేషము వేసికొని దొంగవలెవచ్చి ఒంటరిగానున్న నన్ను దొంగిలించుకొని సముద్రమధ్యమున నున్న యీద్వీపములో నాకు నగరుకు నిన్నెక్కించి వృక్షముక్రింద దాఁచి యుంచఁడదానను పాతివ్రత్యముఁ జెడఁజూచి కాలుకొన్నంతలు చూచెదవా? నా పెనిమిటియగు శ్రీరాముఁడును నా మఱఁది యగు లక్ష్మణుఁడును వచ్చినపుడు నీ ప్రాణములు నిలువఁగలవా దుష్కృతీ! నీ యాటోపమును, నీ పరిసనమును, నీ చతురతయును రాముని బాణములకు గట్టిగఁ గనఁబోనియుండును. అగస్త్యాశ్రమ నిమిత్తమైన నక్కడ నిల్వఁజాలక యిప్పుడాఁడదానియుండఁ దఱి నీ వేవో సరససల్లాపము లన బీరములాడఁ జొక్కసాగితివేమి? ఆఁడదానివద్ద నిలాగు పరాక్రమముఁజూపుటయు, చౌర్యముఁ జేయుటయు, నీ శౌర్యకృత్యములు గాఁబోలును. శ్రీరాముఁడు నేఁపుకడలిదాఁటివచ్చినప్పుడు యుద్ధరంగమునఁ జూపింపుము నీశౌర్యమేదియో. అంతియగాని నామువచ్చియున్న నావద్దనా నీప్రతాపము?

అంజ—(స్వగతము.) ఈచెట్టుపైనుండి అమాంతముగా వీనిపైకుఱికి వీని
ప్రాణములఁ దీతునా? తొందరపడినచోఁ గార్యము చెడును.

సీత—తండ్రీ, నీకొక్కయుపాయముఁ జెప్పెద వినుము.

ఉ॥ వివిధమైన రాఘవుల • హేమశరాక్రమములట్టి దాఁటి నీ
ప్రాణముఁ జూడఁగుండెదరికిఁ • జాలును వారికి నన్నొసంగి వా
చావినయంబు జూపితివ • చక్కనినిన్ననుగ్రహించు నా
గ్రీవముగానె నన్బ్రొమగుణ • దాసులు రామపదాబ్జషట్పదుల్॥
తండ్రీ నామాట వినుము!

తే॥ గీ॥ ఇంతదానను చెప్పితి • నినకులమున
పఙ్క్తిని గమనింపుమి నీ • బ్రతుకుఁదెరువు
బవరమునఁ గాఁ బరాత్మాప • పడకనీవు
పతికిఁ బసుపుఁ గుంకుమ శోభ • జరగనిమ్ము॥

రావ—సుందరాంగీ! ఏటికీపిచ్చిమాటలు?

శా॥ చెంగుంగప్పెదవేల కోమలి పతీ • చింతన్ననాఁడిరుచి
త్రాంగశ్రీనిధి నాట నేనెఱుఁగనా? • యభ్యంగనంబిచ్చి నిన్
శృంగారించితిఁ గంతుచేతఁ దొలిసి • స్త్రీజాతంబునుంబోలి బల్
కంగారొప్పెద వెనిన్నుఁ బొందుమనుటన్ • గారింపవే చూపులన్॥

సీత—ఛీ! ఛీ! దురాత్మా! నోరుమూయుము.

చ॥ వని ఖరదూషణాదులనుఁ • బట్టి వధించిన నాఁటఁగోలె యిం
దఱకను దప్పిఁదీర్పఁగొను • తాను లభింపమి ఘోటుమొందు మా రా
మునిశరపంక్తులున్నయవి • ముద్దుగ నిన్వధవంగనోల్లవా
యనివిను నీయురంబగుల • నంటకరక్తముఁ బీల్చకుండగన్

రావ—ఓసీ, పాపిష్ఠురాలా! ఎన్ని చెప్పినను వినవుగదా? ఇదిగో
చూడుము. నిన్ను రాక్షసాంగనలచే ముక్కలు ముక్కలుగఁ
గోయించి కాకిగద్దలకు బలిచేసెదను. ఓ దానవాంగనలారా!
వెంటనే! ఈగయ్యాళి నేనెన్ని విధముల మనస్సుఁద్రిప్పఁజూచి

నను తాఁబట్టిన కుందేటికి మూఁడేకాళ్ళనుచున్నది. ఈ గట్టివాయి యిఁక రెండు నెలలలో నన్నువరించని యెడల దీని సమాంసము గఁ జంపివేయుఁడు అంతవఱకు బోధించి చూడుఁడు. (నిష్క్రమించును.)

సీత—అక్కటా!

తే॥ గీ॥ "రెండు నెలలవఱకు నన్వ • రింపకున్న
దీనిఁజంపుఁడ"ని పలికె • దానవుండు
గడువు లేకుండ యిపుడైన • న్గడపిపేనిఁ
బాసియుండుదునుగాదె యీ • బందినాకు॥

(ప్రవేశము. త్రిజట)

త్రిజ—రాక్షసాంగనలారా, రాక్షసాంగనలారా! ఏమోయనుకొంటిని! ఈ జానకి సామాన్యురాలుగాదుసుఁడీ? ఈయమ్మభర్త శ్రీరాముఁడు కేవలము భగవంతుఁడే. ఈయమ్మ జోలికిఁబోకుఁడు. కండకావరముచేఁ గన్నుగానక రావణుఁడీయమ్మనిట్లు బాధించుచున్నాఁడు. నేఁటి రాత్రి నేనొక్క కలఁ గంటిని. శ్రీరాముఁడు శిబికారూఢుండై శ్వేతాంబరములఁదాల్చి తనయనుజునితో నిచ్చటకువచ్చి జానకిని వెంటఁబెట్టుకొనిపోయెనఁట. రావణుఁడు రక్తమాల్యానులేపనుఁడై గార్దభంబులఁబూన్చిన రథంబునెక్కి గోమయహ్రద ప్రవేశంబుసేసెనఁట. రావణుండు వరాహంబును నింద్రజిత్తు శింశుమారంబును కుంభకర్ణుఁ డుష్ట్రంబును నెక్కి కాలుని దిక్కునకుం బోయిరఁట. రాక్షసులు రక్తమాల్యాంబరధారులై తైలంబుఁ ద్రావుచు దక్షిణదిక్కునకుం బోయిరఁట. లంకలోని తోరణంబులు తెగి పడియెనఁట. మేడలు గూలెనఁట. ఎక్కడఁజూచినను పాడేనఁట. మనలంకాపురంబంతయు సముద్రంబుఁగలిసిపోయెనఁట. విభీషణుండు మంత్రులతోఁ గైలాసపర్వతము

మీఁద హాయిగను౦డెనఁట. సౌమిత్రి వెనుకభాగంబున నడువ ధవళపుష్పమాలల ధరించి ముత్యాలహారములు వెలయ వెల్ల యేనుఁగుపై నెక్కి శ్రీరాముఁడీ జానకిసీఁదనయంకపీఠి నిడుకొని మహావైభవముతో నయోధ్యాపురమున కేగెనఁట. నాకల యెప్పుడును నిజముకాకమానదు. రావణుని రాముఁడు బరిమార్పఁగలఁడు. కావున నీజానకికి వెఱచియుందము. ఈసాధ్విజోలికిఁ బోఁగూడదు. మనము ప్రియవాదినులమైయుండి మెల్ల మెల్లగఁ గాలముగడుపుచుందము. రండుపోదము.

(నిష్క్రమింతురు.)

సీత—అక్కటకటా ! స్వప్నములు నిజములా ? నిజములైనను గాక పోయినను "గుడ్డిలో మెల్ల" యనునట్లింత కాలమునకీ రాక్షసాంగన నోటనుండి యింత మాత్రపు మేలువార్త వినంబడిన దింతియా నాకుఁ జాలును. శ్రీరామునకు నేనిచ్చటనున్నట్లుఁ దెలియఁజెప్పువా రెవరు ? అకటా ! ప్రపంచమంతయు నుపకార శూన్యమైనట్లు కన్పట్టుచున్నది.

తే॥ గీ॥ అందఱుపకార శూన్యులే ♦ యైన యెడల
నిలువఁగలుగునె జగమెక్క ♦ నిమిషమైన
నకట విధినన్నుఁ గృపతోడ ♦ నరయనప్పు
డితరు లుపకారమును జేయు ♦ టెట్లునాకు॥

హా ! దైవమా ! అనదనై యున్న నన్నీ విపత్సముద్రము దాఁటించి యీ త్రిజటా స్వప్నవృత్తాంతమును ముమ్మాటికిని నిక్కమగునట్లు చేయును.

ఆంజ—(స్వ) ఈచెట్టుక్రింద నడలుచున్నది శ్రీరాముని భార్యయగు జానకీదేవియే యని స్పష్టమయినది కదా ! ఈమెకునన్ను నేనతిఁగించు కొనుట కిదియే సమయము. (ప్రకాశముగా) తల్లీ ! భూపుత్రి ! చెట్టుమీఁదనుండియే నీకు నమస్కారము

లాచరించుచున్నాను. నీపెనిమిటియగు శ్రీరామునకు క్షేమ
ము. నీమఱంది లక్ష్మణుఁడుగూడఁ గుశలియై యున్నవాఁడు.
నీకష్టములు తీఱు సమయంబైనది అమ్మా నీవు విచారింపకుము.

శా॥ తల్లీ! భూసుత నిన్నుఁ గూర్చి రఘునా ♦ థస్వామి ధ్యేయప్రొద్ధునం
బెల్లారాటముఁ జెంది సుగ్రీవయుతుఁ డు ♦ ర్వీశభక్తియుం జూడ కే
ముల్లోకంబులు మెచ్చ, రావణకులో ♦ న్మూలంబుఁ గావించు తా
నుల్లాసంబుగ నిన్నుఁ గైకొనెదనం ♦ చున్నాఁడు సోత్కంఠుఁడై॥

మ॥ జననీ! నాయని పూర్వపుణ్యఫలగు ♦ చ్ఛంబేమొ రాముండు న
న్ననుగొన్నప్పటినుండి యింతటిఅక్కఱ ♦ గాఢానురాగంబుతో
నెవరొప్పారఁగఁ జూచు; నీకొఱకు న ♦ న్వేషించి రమ్మంచు న
న్బనిచెన్ దూతగ; నిన్నుఁ గాంచితిని ధ ♦ న్యంబయ్యె నాజన్మముల్॥

సీత—(చెట్టుపైకిఁ గలయఁ బరికించి) అక్కటా! ఈచెట్టుపైకెక్కి నాతో
నెవరో మాట్లాడుచున్నట్లున్నారు. (కన్నులునులిమికొని) అ
క్కటా! ఈచెట్టుపై నొక కోఁతితక్క మఱెవ్వరును గానరారు.
ఇది కలయా వికల్పమా? అక్కటా, ఇది కలయనియే తోఁచు
చున్నది. స్వప్నమున నేఁడు కోఁతిం జూచితిని. నాకేమికీడు
రానున్నదో! అక్కటకటా! స్వప్నమున కేమికీడు సంభవిం
చునో కదా! అమాంగళ్యము శమించుఁ గాత. శ్రీరామునకే
దోసఁగు సంభవించెనా యీప్రపంచమెట్లు నిలుచును? ఒకవేళఁ
గ్రవ్యాదాంగనలు నన్నిప్పుడే చంపుటకు రాఁబోలును.

తే॥ గీ॥ కోఁతిఁ గలఁగన్న రాఁబోవు ♦ కీడదేమి
యింతకన్న రాఁబోవు కీ ♦ డేది నాకు
నిప్పుడె దనుజకాంతలు నన్ను ♦ ఖండింతు రేని
నదియు నాచెఱ వాపు మే ♦ లగును దలఁప॥

ఒకవేళ నిది రాక్షసమాయయేమో! అట్లేల కాకూడదు?

తే॥ గీ॥ అడవిఁ దోఁచిన బంగారు • హరిణమిదియుఁ
బర్ణశాలకడను వేష • భామలలరఁ
దులసిపూసలూడిపడఁగ మెలఁగినట్టి
యతియునట్టివారలెకదా! యాదిమునను॥

ఈ క్షోణి శ్రీరామలక్ష్మణుల క్షేమవార్తఁ జెల్పుచున్నను దీనిని నమ్మఁగూడదు. క్షోణి యెక్కడ? మానవభామతో మాట్లాడుటెక్కడ?

ఆంజ—(చెట్టుదిగివచ్చి నమస్కరించి) అమ్మా! మాయకాఁడగు నా రావణాసురుఁ డిప్పుడు నిన్నుఁ బెట్టిన బాధనంతయు నీవృక్షము పైనుండి వానిన్నిలాగి జూచితిని. నీవాడిన కాఱుకూఁతలన్నియు నాచెవులార వింటిని. అప్పుడెంతైన నాకుఁ గోపమువచ్చినది. దూతనైతినిగాని లేనిచో వానినీపాటికే దెబ్బకుఁ జంపియుందును.

శా॥ అమ్మా! దైత్యుండగాను నేను వినవ • మ్మా యంజనాదేవికిన్
సమ్మోదంబుగ వాయుదేవుఁడు దయ • న్గన్నట్టి పుత్రుండ నం
దమ్మా కేసరిపాలనమ్ము సూర్యజుఁడే మా • సర్వంసహాభర్త తే
దమ్మా మేగసమా రామునకు దాసుఁడగద • మ్మా నేహనూమంతుఁడన్॥

తల్లీ! నిన్నటు రావణుఁడెత్తి కొనిపోయిన వెంటనే రామలక్ష్మణులువచ్చి నీకొఱకెంతయో మరపిల్లుచు నన్వేషింపసాగిరి. త్రోవలో నీకడ్డపడి రెక్కలు తెగిపడిన జటాయువను పక్షినాథుఁడు రావణుఁడొనరించిన ఘోరకృత్యము శ్రీరామున కెఱిఁగించి గతాసుఁడగుడు శ్రీరాముఁడాతనికై కడుంగడుఁ జింతించి యగ్నిసంస్కారంబు లాచరించి మఱికొంత దవ్వరిగి శబరిచెప్పిన విశేషంబునుఁ బట్టి ఋశ్యమూకనగంబుననున్న మాకపిరాజు సుగ్రీవునితో సఖ్యమొనర్చె. అమ్మా! రావణుఁడు నిన్నెత్తి కొనిపోవునెడ నీవు మాగిరిపైఁ బడవైచిన నగలమూటను

మేముభద్రపఱచి శ్రీరామునకిచ్చి యామహానుభావునకు మత్తింతవిచారముఁగలుగఁ జేసితిమి. మాసుగ్రీవునకు విరోధియైనవాలిని శ్రీరాముఁడు తెగటార్చి సుగ్రీవునకుఁ బట్టముగట్టెను. తరువాత నీజాడ: దెలిసికొనుటకై కపిరాజు వానరోత్తముల నల్దిక్కులకంపించె. నన్ను శ్రీరాముఁడుదక్షిణఃపుదిక్కునకంప, నబ్ధి దాఁటి యెట్లు కేలకు నిన్నిచ్చటఁ గనుగొంటిని. నేనువెళ్ళి నీసేమమురాజున కెఱింగించినవెంటనే శ్రీరాముఁడు కపిసేనలతో నబ్ధిదాఁటివచ్చి రావణునిఁ జంపి నినుఁజేకొనును. అమ్మా! చింతిల్లకుము.

త—అయ్యా! నీవాశ్రీరాముఁడెట్లుండునో చెప్పఁగలవా?

ఆంజ—చెప్పినచో నన్నుఁదప్పక నమ్మెదవుకద?

సీత—చెప్పుము. తరువాతఁ జెప్పెదను.

ఆంజ—

సీ॥ నీ తేజములఁబోలు ♦ నేత్రమ్ములవాఁడు కరుణతో భక్తులఁ ♦ గనెడివాఁడు
అలఘునాజానుబా ♦ హులసొగసుఁగలవాఁడు మునులకై దనుజులఁ ♦ దునుమువాఁడు
సొగసైనపదపద్మ ♦ శోభలంగలవాఁడు ఱాతినాతిఁగఁజేయు ♦ ప్రతిభగలాఁడు
నెలమించుముద్దుల ♦ నెమ్మోముఁగలవాఁడు క్రూరరాయులకుభీతిఁ ♦ గొల్పువాఁడు
నిన్ను శివునివిల్విఱిచిచే ♦ కొన్నవాఁడు చక్కనైతోఁచు పావన ♦ చాయవాఁడు
ఘనుఁడు సౌమిత్రిచేయూఁతఁ ♦ గలుగువాఁడు నిన్నునన్నునుబ్రోవఁగ నున్నవాఁడు॥

సీత—రాక్షసులు మాత్రమిట్లు శ్రీరాముని నమ్మికపుట్టునట్లు వర్ణింపలేరాయేమి?

ఆంజ—సరిసరి! అమ్మా, నీవు నన్ను సులభముగా నమ్మవనియే కాఁబోలును శ్రీరాముఁడీయంగుళీయకమును నీకానవాలిచ్చిపంపినాఁడు ఇదిగో చూడుము. (అంగుళీయకము నిచ్చును)

సీత—(అంగుళీయకమును గుర్తించి కన్నులనద్దికొని ముద్దిడి) ఓహో అంగుళీయకమా! ఎన్నాళ్ళకునిన్నుఁ జూడఁగల్గితిని. నిన్నుఁజూచిన తోడనే మన్మథుఁడైన యాశ్రీరామచంద్రునిఁజూచిన

ట్లున్నది. ఉంగరమా మాశ్రీరామచంద్రునకుం గుశలమే కద ?

చ॥ అటవులయందు వింతచవు • లూరెడి దుంపలభించినప్పుడు
త్కటిఫలపుష్ప రాజములఁ • గన్గొనినప్పుడు నన్ను రాముఁడా
దటఁదలపెట్టి వేగనినుఁ • దాల్చుకరంబునఁ జెక్కుఁజేర్చుచో
చిటికెన వ్రేలియుంగరమ • చెప్పఁగదే నిను ముద్దుఁబెట్టెడిన్

అకటా! ఉంగరమా మాట్లాడవేమి? నీవు నీకేమి యుపచార మొనర్చితిని? బంగారు లేడికై శ్రీరాముఁడరిగినప్పు డాయనతోఁ గూడఁబోవు భాగ్యము నీకు లభించినదిగాని నాకు లభించినది కాదు. నామూర్ఖతకు నకటా రాముఁడెంత విసిగికొనియెనో కదా! ఏమను కొనియెనో కదా! తెలియక తప్పుఁ జేసితిని నన్ను క్షమించుము.

ఉ॥ కూరిమినన్ను రామునకుఁ • గూర్చినదానవు నీవె; యిప్పుడా
ధారమవైతివీవె నను • దాశరథింగవ గూర్చఁగా; దయా
కారుఁడు రాముఁడెప్పు డనుఁగాంచునో • యేమనిచెప్పెనో సమా
చారముఁజెప్పుముంగరమ! • చయ్యన నిన్గరమందు, బెంచెదన్ ॥

(ఉంగరమును వ్రేలికిఁబెట్టుకొని చూచుకొని) ఉంగరమా! మున్నుండినట్లుండక నాకిప్పుడుంగరమవుగ్గాక మురుగువైతి వేమి? అకటా! శ్రీరామునకు నీవు మురుగువైతివా దండకడియమువైతివా? ఉంగరమా! మాట్లాడవేమి?

ఆంజ — జననీ నీభర్తకై వాపోవుచు రావణునిచే బాధఁబడుచు నిటనీ విచ్చటనుండనేల? రమ్ము. నిన్ను నాభుజములమీఁద నెక్కించికొనిపోయి శ్రీరాముని కొప్పగించెదను. ఇదిగో నానిజరూపముఁజూడుము. (నిజరూపముఁజూపును)

సీత — నాయనా! హనుమంతుఁడా! నీవు నాకుఁగుమారునివంటివాఁడవు. ఇట్టినిశవేళ నీతోఁగూడ నేవచ్చుట యా శ్రీరామునకును నాకును మర్యాదగాదు. శ్రీరాముని పౌరుషమునకు భంగకరము.

ఆంజ—అమ్మా! ఇఁక నేనిటఁ బెద్దకాలము తడవు సేయరాదు. సెలవి యాజ్ఞ.

సీత—నాయనా, వాయునందనా! ఇప్పుడు నన్ను కష్టఁడా రావణుఁడాడిన కాఱుకూఁతలన్నియు నీవు చెవులారవిన్న వేగదా?, పన్నుఁబెట్టిన బాములన్నియు నీవు కన్నులారఁ జూచియేయుంటివిగదా? ఏలాగునఁ జెప్పెదవో, నాస్థితిగతులన్నియు శ్రీరామచంద్రునకు మనసుకరుగునట్లు మనవి చేయుము. నామఱంది యగు లక్ష్మణునితో నే నాతనినాడిన యననిన రాని మాటలను మనసులోనుంచ వద్దని చెప్పుము. పాపపుమాటలాడి నందుకు ఫలము వెంటనే యనుభవించితినని చెప్పుము. శ్రీరామునకు నమస్కారమని చెప్పి

సీ॥ చిక్కవాతెనకురుల్ • చింపిరిజీబురై కడుమాసి కెంజడల్ • గట్టెననుము
భుజమునీడనె యొప్పఁ • గూర్చుండు కతమున నడుగువఁ బచుపుట్ట • వొడిచెననుము
జీర్ణకేవంబైన • చీరుడు కట్టుకొంటినను మాసి తో • లయ్యెననుము,
కనుమూసి కదలక • యనిశంబు రామమంత్రోచ్చారణము చేయు • చుంటిననుము
నిద్రవిడనాడి యుపవాస • నిష్ఠఁబూని కర్కశస్థవిలంక నా • గహ్వరమునఁ
బతినిఁగోరి తపముఁజేయు • వడఁతి నాకు నలరి ప్రత్యక్షమైఁ కనుఁగ • న్మంటిననుము॥

సీ॥ తనసతిఁ బరుఁడెత్తి • కొనపోవ మఱుఁదూరకొనుట పౌరుషముగా • దనఁగదయ్యా
అధికపరాక్రమా • ధృతి నొప్పు రఘుపుట్టినది క్షత్రియవంశ • మనఁగదయ్యా
ఎవ్వారుఁగనకుండ • నేనునీతో వచ్చు టపకీర్తి తమకంటి • వనఁగదయ్యా
అని కావివిధిన • న్నుఁగొనిన నన్నయాఁకమ్ముఁ జొచురు తోడ్కొంగ • లనఁగదయ్యా
అసురవధ యెంతపనితమ • కనఁగదయ్యా అంగదయ మాలియుండరా • దనఁగదయ్యా
రావణునిఁ జంపనితమ కే • రంబులేల యుంటివని నీవు మునుమాటి • కనఁగదయ్యా॥

అమ్మా! నమస్కారము. నాకు సెలవొసంగుము. నన్ను శ్రీరాముఁడు నమ్మినోయమ్మఁడో.

సీత—నాయనా! దీర్ఘాయుష్మంతుఁడవుగమ్ము. ఈశిరోభూషణము నాసవాలుగఁ గొనిపొమ్ము. (నగనిచ్చుచున్నది.)

ఆంజ—(ముందుకునడచి) అంతదూరమునుండి యింతవఱకువచ్చి నేనూరకపోవుట మంచిదికాదు. ఒకసారీ రావణునకును దనుజగణములకును వాలాగ్రలం జూపి మఱిపెళ్ళెద. (హనుమ్మని నిష్క్రమించుచున్నాఁడు)

(అవనికజాఱును)

పంచమాంకము సమాప్తము

షష్ఠాంకము

— ప్రథమరంగము —

(ప్రవేశము - రామలక్ష్మణులు - ఆంజనేయులు - కపిసైన్యములు.)

రాము—పావనీ, ఆంజనేయ, చూడిరమ్మనినఁ గాల్చివచ్చితివా? ఎంతవాఁడవైతివోయీ?

ఆంజ—దేవా, వెళ్లినవాఁడ నూరకవచ్చినచో మన బలాబలంబులు రావణుఁడెట్లెఱుంగును?

రాము—(నవ్వుచు) మారుతీ! దానవులందఱు నిన్నుఁబట్టికొని నీతోఁకకు నూనెగుడ్డలుచుట్టి అంటించిరా? అంటించిన నీతోఁకచే లంకనంతయు నెల్లు దగులబెట్టితివి?

ఆంజ—శ్రీరామకృపావిశేషముచేతను, జానకీకరుణాకటాక్షదృష్టి ప్రసారములచేతను నగ్నిభట్టారకుని దయాలవము చేతను.

లక్ష్మ—(నవ్వి) నీమర్కటచేష్టలకును, వారి రాక్షసకృత్యములకును సరిపోయినది.

రాము—వాయునందనా, సింహాళమంతయు పరశురామ ప్రీతియైన దంటివి. జానకి జీవించియున్న దికద?

ఆంజ—సరిసరి, పనియైనతరువాత నేను తిరిగివెళ్లి ఆయమ్మనుఁజూచి సెలవు పుచ్చుకొని వచ్చితిని. అగ్నిదేవుఁడామె జోలికిం బోనేలేదు

రాము—అదిగో సముద్రము. ఆహాహా, ఏమియీసముద్రుని ప్రభావము!

—— దండకము ——

శ్రీమత్ప్రభా భాసురాకార! రత్నాకరా! భీకరోత్తుంగరంగ
త్తరంగాభిమంగోర్విరంగాంగ! వేదప్రపంచంబుఁగాఁజేసి యాసోమ
కుండన్సురారాతి నీకుక్షిలోదాఁచ మత్స్యావతారంబుచే నాదిదే
వుండువిచ్చేయ లోకోపకారార్థమై నీవుమార్గంబుఁ జూపించియానా
ల్గువేదంబులన్ భూమికిప్పించి నావద్దిరా! యద్రిభారంబు కవ్వంబు
నీకుక్షిలోపన్మథింపంగఁబట్టోర్చి శేషాలకన్నంబుఁ బెట్టించి నావౌర!
కల్లోలినీభర్త! నీవల్లనేగాదె లోకాళిసప్యప్రహర్షంబునుం జూచు;
నీవల్లనేగాదె నానామహాజంతుజాలంబు లెంతేని బెంపొందునిర్జాది
లోకంబు లన్యోపకారార్థమీదేహమున్ముచ్చదింజూచు; నీరూపముం
జూడనీదివ్యగంభీరభావంబునుంగాంచ నీఘోషమున్విన్న, నీవాపరబ్ర
హ్మమాహాత్మ్యమేవేళఁ జాటింపఁగాబుట్టినావంచు లోఁదోఁచు;
నాకున్వసంతోషవంగాపించి నాకార్యమీడేర్చుమయ్యా యకూపార!
నిన్భక్తిఁగొల్తు న్నమస్తే నమస్తే నమః శ్రీ. శ్రీ. శ్రీ (కపిసేనలతో
సముద్రము దాఁటుచున్నాఁడు)

షష్ఠాంకము.

లంకాపట్టణము—ద్వితీయరంగము.

(ప్రవేశము. రావణుఁడు; కుంభకర్ణుఁడు; ఇంద్రజిత్తు.)

రావ—తమ్ముఁడా విభీషణా, మనకుంభకర్ణున కింతపట్టున మెలఁకువ
రానేలేదు కద? కుం[illegible]ర్ణా, కుంభకర్ణా (లేపుచున్నాఁడు)

కుంభ—(కన్నులునులుము కొనుచు లేచి) భోజనము వేళయినదా
యేమి?

రావ—భోజనము వేళకాదు. వింటి వాపదు జరిగినదో?

కుంభ—అబ్బా, నాకునిద్రలో సిరికొని వచ్చుచున్నది.-ఏ-మి-జ-రి-గి.

విభీ—అన్నయ్యా,

సీ॥ నానావిధములైన ♦ నాగొంపుమావుల విటతాటనంబుగాఁ ♦ జెండిలించె
నలరారు రసదాడి ♦ యనఁటిచెట్లనుఁబీఁకి ♦ పేటాడి తనపాటఁ ♦ బెట్టికొనియె
మనసారఁ బెంచిన ♦ మల్లెపూఁబొదరింటి ♦ దుండగంబుగధ్వంస ♦ ధూళిచేసె
చివురు జొంపములొప్ప ♦ చిన్ని పూమొక్కలఁ ♦ జిందఱవందఱ ♦ చేసివిడిచె
పువ్వుపిందె కాయల తోడ ♦ నవ్వుముఖముఁ గుల్కు మనయొలదోఁటను ♦ గోతియొకటి
చొచ్చివిచ్చు మొగ్గగఁజేసె ♦ విచ్చలవిడి బదముపెట్టనిచోటని ♦ పృచ్ఛగాఁగ॥

రావ—కుంభకర్ణా, నిద్రయ్యా? వినుచుంటివా?

కుంభ—(ఉలికిపడిలేచి) చెప్పుము చెప్పుము. చక్కని తోఁటతోఁట
నాచోటనే వేసికొనవచ్చును. ఆపురాతనపుఁదోఁట పోయిన
నేమి?

రావ—ఇంద్రజిత్కుమారా, తరువాతఁ జెప్పుము.

ఇంద్ర—

సీ॥ గుండెగుభిల్లన ♦ దండికేకలుపెట్టి ♦ యిలఁగూలిపడఁజెట్ల ♦ దులిపివిడిచె
నదురు బెదరులేని ♦ యత్తుముల్భయము గావింపఁగాఁ ♦ బండ్లికి ♦ లించివాపె
అదలించినను బట్టు ♦ వదలక యావనిగ్రిక్కదలఁ ♦ గొమ్మలమీఁను ♦ య్యాలలూఁగ
కొట్టఁబోయిన లెక్క ♦ పెట్టక వెంటాడి ♦ దఘంగాఁ జూపఱఁ ♦ దరిమివైచె
భీతిలేనట్లు వాలంబు ♦ వ్రేలవిడిచి ♦ మేనినిట్టట్టెగొఁకుచు ♦ మాలినిమీఁద
బచ్చనివలను కైదెస ♦ లిచ్చఁగనుచు ♦ ఘనతలొప్పారఁగూర్చుండెఁ ♦ గాళ్లఁ సాచి॥

రావ—కుంభకర్ణా తెలిసినదా? విభీషణా క్లుప్తీకరించి చెప్పుము.

కుంభ—ఆ. ఏమీ? క్రోఁతికేయింత ఝుడిసెపి రేల?

విభీ—అన్నయ్యా, క్రోఁతియనుచుంటివా?

సీ॥ రెండుచేతులమున ♦ రెండేనుఁగులనెత్తి ♦ యలవోకగోర్పిల్లు ♦ లాడినాఁడు
గుఱ్ఱముల్ రౌతునుఁ ♦ గుదియించిచేఁబట్టి ♦ తుత్తునియలుగాఁగ ♦ మొత్తినాఁడు
గ్రుద్దుగ్రుద్దునకొక్క ♦ గొప్పరథముఁగూల్చి ♦ సారథిచయముఁ ♦ జదిపినాఁడు
పదివేలబంట్లను ♦ వాలంబునంజుట్టి ♦ యమపురిఁజేరంగ ♦ నంపినాఁడు.
తేరులన్ని యనిఁకఁగడ ♦ దేటిపోయెఁ పలుగుఱ్ఱాలం పలుగుఱాలఁ ♦ గలసిచనిరి
ధళములన్ని యయుదికిఁగాం ♦ దలములయ్యెఁ క్రోఁతికాదది మాపాలి ♦ ఘాతిగాని

అన్నయ్యా, కుంభకర్ణా, చెప్పుటకు విచారమగుచున్నది. మన అక్షయకుమారుని, జంబుమాలిని, మనసేనా నాయక పంచకంబునుఁ గూడ దనపొట్టఁబెట్టికొన్నాఁడు.

కుంభ — (కన్నులనులిముకొనుచు) (సక్రోధుఁడై)

శా॥ ఓరీ వానర! యేలవచ్చితివి నీ • యూరేది పేరేదిరా
పారావారముదాఁటి, నీకిటకురా • వాటంబదెట్లాయె మా
యారామంబునుఁ బాడుచేసితివి క్రూ • రా! పోవుఁ గాలంబె నీ
కోరీ, యిప్పుడు చేతఁజిక్కితివిలే • యూహించు నీపాట్లికన్॥

(ఇంద్రజిత్తువై పునకుఁ బోయి తూలిపడఁబోవుచు)

శా॥ నిన్నేరా! యనుచుంటినోరి మృగమా • సిగ్గుత్యముంజూపినా
వన్నా జాగ్రత చూడుమిప్పుడిదె నీ • ప్రాణాలఁదీయింతురా
మున్నీరుత్తరణంబుఁ జేసితనియా • మో, గర్వముంబెందె దీ
కన్నెత్తుంబడి యెద్వకుండవిఁకనీ • కన్నీరుమున్నీరుగా॥

రావ — కుంభకర్ణా! నిద్రమత్తుచే నింద్రజిత్కుమారునిఁజూచియీవా నరమనుకొంటివా యేమి?

కుంభ — సరిసరి మైమఱపుచే, నావానరమిప్పుడిచ్చటకు వచ్చినదను కొంటిని. ఏదీఆవానరము?

రావ — ఎట్టకేలకాక్రోఁతిని మనఇంద్రజిత్తు సాధించిపట్టుకొన్నాఁడు.

కుంభ — సేబాస్! ఇంద్రజిత్కుమారా, ఆకోఁతినేమిచేసితివి? పట్టుకొనిచంపలేకపోతివా?

ఇంద్ర — నాయనగారు దానితోఁకకు నూనెగుడ్డలనుఁజుట్టించి వెల్గించి పురమందూరేగిరి.

కుంభ — (పకపకనవ్వి) నిందువినోదము. కోఁతితగులఁబడిపోలేదా?

విభీ — అన్నయ్యా! చెప్పెదను వినుము.

సీ॥ పావగ్రిపోవుట • కేమని నిసువుకై గొంతెత్తియేచ్చు బా • లింతరాండ్రు
కొగక్రిమ్మనిలుమాయ • వగలకై చొచ్చి గా పొలఁతిరాదనుచు వా • పోవువారు

తలిదండ్రులంగులా • వలఁది వెడలిరా శ్రేమైరోయంచుఁ జిం • తిల్లువారు
ఎడతెవిఁ పెడతాళ్ల • విడిపింపమైత్రిమి పాలివోయెఁబసులంచుఁ • బొక్కువారు
మాయగాలిగూడ • మాకిప్డెచేకూఁ వలయునాయఁటంచు • వగచువారు
చమురగాళ్లతల్లి • జానకిరాబట్టి మసళుసింతవచ్చె • ననెడివారు॥

సీ॥ దొరకనంతధనముఁ • దొందరగాఁదమ వస్తువులను బైట • వైచువారె
దవ్వుగానున్నట్టి • తమయిండ్లు గాలుసన్నీభతిచే ముందుగఁ • బీఁకువారె
కాలియూఁగ్గాలని • దూలంబుఁ నుఁగొంకితో నేలపైఁబడ • ద్రోయువారె
దుడుకుచేసగమునీ • ద్రోలఁకనశాత్రలం గొనిబూదినిప్పార్వు • కొనెడివారె
సింహాశంబుసొంపు • చెడిపోయెననవారె అన్నిపాడుగోడ • లనెడివారె
ఒకవిభీషణు గృహమున్న • దనెడివారె యోర! గబ్బిక్రోఁతి • యనెడువారె॥

ఈవిధముగ మనలంకాపుర మంతయుఁ బరశురామప్రీతియైనది.

రావ—కుంభకర్ణా వింటివా ? నీవు నిద్రలేచు తతికెంత వింతజరిగినదో.

ఉ॥ అర్కశశిగ్రహంబులు మ • దాగ్రహవహ్నికి నోడిలంకసం
పర్కముఁజూడరాని యటచు • వజ్రకుదల్ల దేవతాళిలోఁ
దర్కముమానినా కెపుడు • దాస్యము సేతురిదేమి చిత్రమీ
మర్కటమింతచేసెనను • మానము లేకయు జంకు లేకయున్॥

కుంభ—సీత యేమైనది

విభీ—అయమ్మ సుఖముగనే యున్నది.

రావ—విభీషణా! కుంభకర్ణ! దీనినిఁబట్టి యొకసంగతి వెల్లడియగుచున్నది. ఏమందురా?

ఉ॥ అమ్మకచెల్లరాముని బ • లాతిశయంబులుఁ గూర్చినట్టియా
ధమ్ములకొట్టివోతెలిసె • ధైర్యముతో నిటవచ్చినట్టియా
తిమ్మనిమోముఁ జూడఁగ స • తీమణిదోక్కను పొమ్ముకోఁతులా
మమ్ములజయించునట్టివీఁక • మా యురికోటనుఁ బాగ వెట్టితి

విభీ—అన్నయ్యా! ఏటికీవ్యర్థపుఁ బలుకులు. అది క్రోఁతిగాదు.
దేవునిదూత సముద్రముదాఁటి కపిసైన్యములతో శ్రీరామ

లక్ష్మణులు వచ్చుచున్నారని చారులవలన మనమిదివరకే విని యుంటిమిగదా? ఇప్పుడైనను మునిఁగిపోయినదేమియు లేదు. జానకి మనకేఁటికి? భాగ్యముగా సీతను శ్రీరామునకు సమర్పించుము.

మ॥ నవనీతంబునుఁబోలు రాముమనసు • న్నన్నను నీవాఁడన
న్నవచింపందగనట్టి దుష్టునయిన • న్యాలాయముం బోల్చి నీ
నవనిక్షేమములన్నిమున్నగరుల • న్నల్వొప్పు సైన్యంబులన్
భువినిల్పున్నని యాశ్రయించి మిఁకనా • భూపాలు పాదంబులన్

రావ—(సక్రోధుఁడై)

ఉ॥ ఏరదురాత్మ యేరపితి • కీ॥ సమయంబునకిట్టులాడుచు నీ
నోరటకేగ భూసుతను • నూల్కొనినేఁగొని తెచ్చినప్పుడే
తీరునరాముఁ గూర్చి గణు • తింపఁగ పాగితివిప్లు; భ్రాతయే
వైరియునాఁటిముచ్చుఁదన • వచ్చనికాని సహింపఁడన్యముల్

విభీ—అన్నయ్యా! నామాటవినుము. శ్రీరాముఁడు సాక్షాచ్ఛ్రీమన్నారాయణుఁడు. దేవునితో వైరము నీకేందుకు? ఇందువలననీకు లాభమేమున్నది. నీకెందఱు సుందరాంగులు లేరు? జానకి లేనిచో నీకుఁబోయినదేమున్నది?

రావ—ఏమీ! నీవక్కవిసయము? తెలిసినదిలే నీజిత్తులమారి తనము ఆనర వానరమునుఁ జూచినాఁటనుండి నీకువానరబుద్ధి మిక్కటమైనది. ఛీ! ఇట్టి పిఱికిపందలు రాక్షసవంశములోఁ పుట్ట లేదు. పుట్టఁబోరు.

ఉ॥ చావునకొక్క చావగన • సంభవమయ్యెనిఁ జావకుంటినా
యావకుధాత్మజంగొని మ • దగ్రసతీమణిఁ జేసియుంపుగా
భావజునేలుపాఁడనల • భాగ్యము గల్గకపోయెనా తుదిన్
దేవునిచేతఁ జచ్చెదను • దివ్యముగానటులైన ధన్యుఁడన్

ఛీ! ఇట్టి పిఱికిపందముఖముఁ జూడరాదు.

ఉ॥ తమ్ముఁడవైనయందునకు • ధైర్యము బాగుగఁజెప్పినావు నీ
కిమ్మగు వేళవచ్చువల • కట్టిటు మెల్లఁ దేలుకొందిలో
గుమ్మడినుండి సిగ్గహాళము • నేకతనేలఁగ నెంచినావు; భీ-
పొమ్మిటనుండి నిన్గనినఁ • బొందెదఁ బంచమహాఘముల్ వెసన్॥

విభీ—అన్నయ్యా, నీకు ధర్మసూక్ష్మము చెప్పఁజూచితిని. నా నీతివాక్యము లిప్పుడు రుచింపక వెక్కసముగానున్నవి. భూపుత్రినెత్తుకు తెచ్చితివో అప్పుడే నీకుఁ బంచమహాఘములు సంభవించినవి గాని నాముఖము జూచినంతనే రావు. ఇఁక నీకొలువులోనికి నేను రాను. (జనాంతికముగా) అన్నయైనను, తమ్ముఁడైనను, మఱెవ్వఁడైనను సరియే ధర్మమార్గముఁ దప్పినప్పుడు వానిపక్షముఁ బూనరాదు. నేఁబోయి యాశ్రీరామపాదముల శరణుజొచ్చెద.

(నిష్క్రమించుచున్నాఁడు.)

ప్రవేశము-కైకసి

కైక—నాయనా, ఎందుకు నా-య-నా-నీ-కీ-జానకి-జానకి-కాదు జ్యేష్ఠాదేవి వచ్చినది యింత చేసినది- ముగ్గురు కనుగాయలున్నారు. కానికాలములు వచ్చినవి. రాముఁడు భగవంతుఁడు అతనితోఁ బోరాట నీకెందుకు నాయనా? చిన్నవాఁడు విభీషణుని వెళ్ళగొట్టినావఁట నేబ్రతికియుండఁగ మీలో మీరు కలహింతురా నాయనా? వాఁడు వెళ్ళి శ్రీరామునిపక్షముఁ జేరినాఁడఁట. వాఁడు చేసినదే బాగున్నది. వాని బ్రతుకుఁదోవ వాఁడు చూచుకొన్నాఁడు. నీవు కూడ ఆలాగునఁ జేయుము నాయనా! నాకెందుకుఁ దెచ్చి పెట్టెద వీక్షోభ. నూరేండ్లునిండిన తొక్కును. బ్రతికినన్ని నాళ్లు బ్రతుకఁబోను ఎందుకేడ్పించె [illegible]లాగున? నామాటవిను.

రావ—అమ్మా! ఆదౌర్భాగ్యుఁడు విభీషణుఁడు చేసినపని బాగుగానున్నదేమి? నేఁజేసిన కార్యమకార్యమైనచోఁ దబ్బస్థముగఁ

దానూరకుండ వచ్చునుగదా ? నన్న యన్న మాటలేక నన్నుధిక్క
రించి తాను నావైరిపక్షముఁ జేరునా! ఎన్నఁడైన వాఁడు నాద
యకీక పాత్రుఁడగునా ? ఎప్పుడైన నాప్రబలవైరి రాము
నైన క్షమించి విడుతునుఁగాని యింతమోసముఁ జేసిన ప్రబల
తరవైరి నావిభీషణుని ప్రాణముతో విడుతునా ? అమ్మా
ఏటికీమాటలు ? ఇదిగో వినుము

ఆ॥ వె॥ చివ్వఁ గెల్తునేని • చిన్నకొడుకు సున్న
ఓడుదేని పెద్ద • వాఁడు సున్న.
అమ్మ ! మాయిరువుర • హస్తములను నీకుఁ
బ్రాణముల విడిచెడి • ప్రాప్తిసున్న॥

కైక—నా-య-నా-నేఁజెప్పిన మాటవినవు అడ్డాలుతీరునటుకు బిడ్డలు
గాని గడ్డాలువచ్చిన తరువాత బిడ్డలా ? ఏమోనాయనా
పెద్దదానను గనుక చెప్పవచ్చినాను (నిష్క్రమించును.)

ప్రవేశము-మండోదరి.

మం—నాథామనోహరా, శ్రీరామునితో వైరముమనకెందుకు ?
జానకినీకెందుకు ? నామఱంది విభీషణుఁడు శ్రీరాముని జెట్టబట్టి
నాఁడఁట. నీవుఁగూడ నట్లుచేయుము. నామాటవినుము.

రావ—కాంతామణీ, స్త్రీలు రాజకార్యములలో జోక్యము కలుగఁజేసి
కొనవచ్చునా ?

మ॥ విడెముం జేయ విలాససౌధమునకే • వేంచేసియున్నప్పుడీ
బెడఁగుంజూపులనీ యొయారములనీ • బింకంబునుం జూపియుం
వడరంగా నాకటంచెప్పవచ్చుటదియా • నందంబుచందంబహో
కడఁతీ సిగ్గుదొలంగి రచ్చనిటులం • బల్కంగ రావచ్చునే॥

శో. పామ్ము.

మం—అకటా నా భాగ్యమిట్లున్నది. (నిష్క్రమించుచున్నది.)

(నేపథ్యమున) ఓరా—నా! శ్రీరామలక్ష్మణులు కపిసైన్యంబుల తోవచ్చి లంకాపట్టణంబు ముట్టడించి నిర్గోలుగావించు చున్నారు.

రావ—కుంభకర్ణా, యింద్రజిత్కుమారా, వీరుభటులు సత్వరం బునంబోయి యుద్ధంబు జయప్రదంబుగనడపుఁడు.

మం—ఎవఁడు రావచ్చినది? ఇదుగో చూడుము నాప్రజ్ఞ

(నిష్క్రమించును)

ఇంద్ర—ఏమేమీ? ఇంతసాహసమా? నాయనగారూ మీరిచ్చటనే యుండుఁడు. (నిష్క్రమించుచున్నాఁడు.)

రావ—అకటా, ఎవరు చెప్పినను వినక యీ యుద్ధమునకుఁ బూనుకొంటిని. ఏమగునోకదా! నాకన్నియు దుర్నిమిత్తములే తోఁచుచున్నవి. కాని మ్మేమి కానున్నదో.

(ప్రవేశము - శార్దూలుఁడు.)

శార్దూ—(నమస్కరించును)

రావ—శార్దూలా, యుద్ధవార్తలేమి?

శార్దూ—దేవా! అవధరింపుము. శ్రీరామలక్ష్మణ సుగ్రీవాంగద జాంబవదాది మహావీరులు భూరివానర సైన్యంబులతోఁ బారావారము దాఁటివచ్చి మనలంకా పట్టణముఁజొచ్చి మనరాక్షసానీకంబుల నుఱుమాడుటఁజూచి దేవర సోదరుండు కుంభకర్ణుం డాడుఁగలచి ప్రళయోజ్జ్వలభితవహ్ని నేత్రుఁడై సింహనాదంబుసేసి మహాట్టహాసంబుతో భూరి భేరీ కటాహ నిస్సాణ శంఖకాహళి ఝాంకారంబులు కకుబంతంబులు బీఁటలు వాఱునట్లు సెలంగుచుండ క్రూరకర నేత్రులును దీర్ఘదంష్ట్రా భయంకరులును నైన మనదా యోధులం బ్రగల్భార్భటంబుల యుద్ధంబునకుఁ బురికొల్పి తత్కపిసైన్యంబులఁదాఁకి తన్మ

ధ్యంబుఁ జొచ్చి మహార్ణవముమధ్య దిర్దిరం దిరుగు మంధరనగంబు చందంబున విహరించుచు — మధ్యందిన మార్తాండుని విధంబున మండుచు వీరావేశంబున వానరవీరుల నందఱనొక్కమాటున మ్రింగయత్నించుచుండ రఘువీరుండు కోపోద్రిక్తమనస్కుండై బ్రహ్మాస్త్రంబుఁ బ్రయోగింప నదియుఁ గడురయంబునఁ జఱతెంచి మనకుంభకర్ణుని శిరంబుఁ దునుమాడె.

రావ— హా తమ్ముఁడా కుంభకర్ణ!

చ॥ ఎవని మహాబలాఢ్యతయు • నెవ్వని భూరిపరాక్రమక్రమ
బెవని భయంకరోద్ధతియు • నెవ్వని స్థైర్యము లావుఁ జూచియా
హవమున కేఁగ డంగితినొ • యట్టి మదీయుఁడు సోదరుండు ధీ
ప్రవరుఁడు కుంభకర్ణుఁడిల • వ్రాలెసకెక్కడి యుద్ధమక్కటా॥

శార్దూలా; తరువాత జెప్పుము,

శార్దూ— దేవా, అనంతరంబు వానరసైన్యంబులు చెలరేఁగి మనయరదంబుల నేలఁ గూల్చియు రావుతుల పొగరడంచియు. సేతువుల బడఁగొట్టియుఁ దురంగంబులఁ దుత్తునియలఁ జేసియు వర్మంబులఁ బొడిపొడిసేసియుఁ నేనుఁగులఁ బీనుంగులఁగావించియు దనుజాంగన లొక్కపెట్టున గొల్లునవేడ్చుచుండ రక్షోవీరులను యథేచ్ఛగ నుగ్గునూచుచుండ రఘువీరుం డమ్మును వింటికిందొడిగి నానాబీభత్సంగావించి పురమంతయుఁ బీనుంగుల పెంటగావించుచుండ శౌర్యనిధియైన మన యింద్రజిత్కుమారుఁడు కాననంబున విచ్చలవిడి విహరించు దవానలంబు చందంబునఁ బ్రళయకాల ఫాలాక్షునింబోలె వెలుంగుచు ముసల గదా ఖడ్గ ముద్గర తోమర పరిఘ పట్టిస కుంత పరశు చక్ర భిండివాలాద్యాయుధంబులతో ద[illegible]బు మెఱయ వీఁకమైఁ గపిసైన్యంబులం దా రణరంగంబు భయంకరంబుఁగావించి వివిధాస్త్రంబులఁ బ్రయోగించి మాయాయుద్ధంబుఁగావించి కల్పాంతామోఘమేఘంబుల

దోఁచించి నెల్లెడలఁ జిమ్మచీఁకట్లుఁ గల్పించె. అంత నారఘువీరుం డుగ్రుఁడై పుంఖానుపుంఖంబులుగ బాణశ్రేణులం బఱపి సమస్తభూతంబులును భయంబంది పారిపోవ, మనసైన్యంబుల గగ్గోలుగావించె. కొందఱు రాక్షసులు చిందఱవందఱగ నస్తవ్యస్తపుమాటలాడుచుఁ దమతమ పిక్కబలంబులఁజూపసాగిరి. దానినిఁజూచి మనమేఘనాదుండు రౌద్రమూర్తియై శింజినీధ్వానంబుఁగావించి ప్రళయకాలమునాఁటి జీమూతము వర్షించుపగిది నిరంతరనారాచ వర్షంబుఁగురియ, వానరులుకుప్పలుకుప్పలుగఁ గూలిపడునారును, బాణఘాతంబులకుఁ దాళఁజాలక కరి తురగ స్యందనంబులచాటున నక్కువారును, కన్నుఁగానక తొందరతొలంది నొకరిపై నొకరాభీలంబుగఁబడువారును, సూర్యరస్మికప్పడినచో నాళీకంబుల ప్రమంర్బితుమని నింగివైపునకు గేలుమోడ్చుచున్నారేమో యనునట్లు శిలీముఖంబులు శిరంబులఁగాఁడకుండ దమహస్తంపుటంబుల శిరంబుల గీలుకొల్పువారును నిశితబాణముఖంబులు శిరంబుల నాటి యరకాలివెంట వెల్వడుటచే గతాసులగువారును నై నుశీవడి రూపుచెడి కళకాంతులుదక్కి క్రుక్కటివానరబలంబులుచట్టువడియె. అంతకుం గాలక యుద్రజిత్కుమారుఁడు వానరమారకుని భంగివిజృంభించి రామలక్ష్మణులను నాగపాశములచే బంధింప నన్ననుఁజూచి తమ్ముఁడును తమ్మునిఁజూచియన్నయుఁ గుంచెమనీళ్ళకేడ్చి అయ్యురగపాశంబుల కోర్వలేక మూర్ఛఁజెంది కదలుమెదలులేక పడియుండుటంజూచి మన త్రిజట తద్వృత్తాంతము జానకికిం జెప్పుడు నామెయు గన్నీరుమున్నీరగునట్లేడ్చె.

రావ—సెభాస్, యింద్రజిత్కుమారా. రావణునకుఁ దగినకుమారుఁడవు. కుమారుఁడన నీవేకుమారుఁడవు. శార్దూలా, జానకిమన

ముందక్కినట్లేగద ? చేసినప్రయత్నమిట్లుకొనసాగవలె తను
వాతే సత్వరముగాఁజెప్పుము.

శార్దూ—దేవా, అంతలో గరుత్మంతుఁ డెక్కడనుండియో విచ్చేసి
తన్నాగంబుల నన్నిటిం గొఱికి రామలక్ష్మణులసంరక్షించె.
శ్రీరాముఁడంత వాయవ్యాస్త్రంబుఁ బ్రయోగింప మేఘంబు
లనన్నిఁటి బారదోల మేఘనాదుం డాకాశమునుండి నేలఁ
గూలిపడిసె. హనుమంతుం డెక్కడినుండియో యోషధినో
క్కదానిం దెచ్చి వానరసైన్య ప్రాణంబులఁగాచె. మన
ధూమ్రాక్షుండు బిద్దె. శోణితాక్షుండు చూర్ణమయ్యె.
అకంపనుఁడు ప్రేతపురి కేగె. మహాకాయుఁడు మండిపోయె.
దీర్ఘదంష్ట్రుడు కడతేరె. ప్రహస్తుఁడు యమపట్టణంబునఁ
బాఁతకాపయ్యె. వజ్రజంఘుఁడు మొదలుగాఁగల మహావీరులు
చూపటిపోయిరి. అంతలో మన యింద్రజిత్కుమారుఁడు
మాయాసీతనుంజంపి రాముని జీకాకుపఱచె రహస్యముగా.
నికుంభిలయాగము సల్పుచుండుట్ల విభీషణు ముఖంబున నెఱింగి
సౌమిత్రి యావలనునకరిగె నీకుమారుఁడేసిన గంధర్వాస్త్రము
నకుబ్రతిగ లక్ష్మణుండు భుజగాస్త్రముం బ్రయోగింప నదియు
నాఖీలంబుగఁ జెలరేఁగి అయ్యస్త్రము నుపసంహరించి నీకు
మారునిఁగూడ సంహరించె.

రావ—అక్కటకటా ! కుమారా,

మ॥ కడకంగోపురమెల్లఁ జూఱగొని నా • కస్వామిచే సేవలం
బడయంజాలిన ధీరవర్యుఁడవు; దుర్వా • రాహిపాశంబులం
బడిమూర్ఛిల్లఁగ రామలక్ష్మణుల సం • బాధించిపెన్మేటివై
కడకుం గొంగిటి వోకి మర్త్యునకు నా • కర్మంబయో పుత్రకా!

అక్కటా ! విభీషణా నాచిన్నికుమారుఁడు నీకేమియపకార
మొనర్చె.

ఉ॥ ఉన్న బెయుండి కొట్టకొన • కోర్వక వైరుల చెట్టబట్టినా
వన్నను భేదము౦ద; సమ • రావని నాసుకు గుట్టమట్టులం
గ్రన్ననఁ దెల్పి వానివధ • గాంచితివన్న విషాదమయ్యె! హా
అన్న కుమారుఁడైన భవ • దాత్మజతుల్యుఁడెగా విభీషణా!

శార్దూ—అయ్యో విచారించిన నేమిలాభము. అదుగో లక్ష్మణ వీరుండు తోకఁ ద్రొక్కిన త్రాచువలె వచ్చుచున్నాఁడు కాచికొనుము.

(ప్రవేశము లక్ష్మణుఁడు కపిసైన్యములతో)

లక్ష్మ—

శా॥ మాయోపాయ విశేష ధీలలితుఁడౌ • మారీచ సాయంబునన్
మాయన్న న్నను దవ్వ బంచి ఖలుఁడై • త్వత్పుత్రిఁగొంపోవఁగా
మాయావాసమువద్దకుం జనిన న • న్మానింద గంబూజలం
జేయం గావలె నిప్పుడైనఁ గని • స్త్రీంశప్రభాభారచేన్

నీకీ అకుహానాఖుపి శార్దూలుండు? కత్తెడైన నఱికివేతును.

శార్దూ—ఓ హో, శార్దూలుఁడను నున్నాఁడు. నన్నుఁగూడ జంపునా యేమి? (నిష్క్రమించుచున్నాఁడు)

రావ—ఓరోరి మూర్ఖ! నీవా ననుజంపువాఁడవు? త్రిలోకవిద్రావణుండైన రావణునే యెదుర్కొన నెంచితివిగా? రా రమ్ము నేటితో నీకాయువు చెల్లినది. ఓరీ, నరాధమా, మీరుమిక్కిలి మాయావాసమును చుంటివే.

తే॥ గీ॥ అన్నదమ్ములు మునిమ్రుచ్చు • లట్లువచ్చి,
మెల్లఁగను దండకాటవి • నిల్లుఁగట్టి
కాఁపురము చేయుచుంటిరి • కాంతతోడ,
నావనంబు మీ యబ్బసొ • మ్మటర మూర్ఖ!

—ఓరీ, రాక్షసాధమా, అరణ్యమెవ్వరిదైన నేమి? బాటసారులం

గుహఁగొంచెపుంగాలము వసించినంతమాత్రానఁ బోయినదే ముచ్చటె ?

రావ—అటులైనచో నాయరణ్యములోని వనురుపొదఁగొట్టి నామే నల్లుఁడు జంబుకుమారుని నిష్కారణముగ నేలజంపితివి ?

లక్ష్మ—ఓరీ, పరమపావనులైన మునీశ్వరులబాధించెడి దురాత్మసాధ ముల వధించుటకన్న ధర్మరక్షణపరాయణులగు రాజపుత్రుల కుఁగార్యమేమున్నది? పరాంగనాపహర్తవగు నీవును ఫలమిప్పు డేయనుభవింతువు కాచికొమ్ము.

రావ—ఓరీ నరాధమా

తే॥ గీ॥ ముదితగొనివచ్చినాఁడను • ముట్టకుండఁ,
గానివనిఁజూడవచ్చిన • కాంతముక్కు.
సెవులరక్తవఱదఁగాఁగ • జెనికిమీవ,
లెసతిగొల్లునసేడ్పించ • లేదుగదర॥

పరాంగనను హింసించినందుకుముందు నిన్ను ఫలమనుభవించు నట్లుఁ జేసెదఁజూడుము.

లక్ష్మ—ఓరీ ! దుర్మతీ !

చ॥ నయమునునీతియుఁ విడిచి • నానయొకింతయు లేకవచ్చి ని
ర్భయముగ సత్త్వవర్తనుల • భావజకేళికి రమ్మటంచు న
ప్రియములు పల్కుజాణ నను • రింగని ముక్కెసెవులూడఁగోసినం
బయిగొని నువ్వుపాతఱను • వైచిన బాపము లేనుమూర్ఖుఁడా!॥

రావ—ఆహా ! యిదియెట్టిసరసమురా !

ఆ వె॥ ఇష్టమున్నయెడల • నింతి సేలవలయుఁ,
బ్రియము కానియెడల • విడవలయు,
గానిముక్కుసెవుల • ఖండించి పంపెదే,
కటికినరుఁడ యోరి • ఖలుఁడజడుఁడ॥

ఓ కోదండపాణీ, నీకు సంభాషణ సాధ్యమా! ఇదిగో కాంచినా నుము. (శాపమువేసి లక్ష్మణుండు మూర్ఛబోవును), ఇంతటితో నీ పని యైనది ఇక [illegible] పీచమడంతును (గోపముగా గర్జించును)

కపి—అకటా లక్ష్మణుఁడు నేలఁగూలె. నేనిపుడు రామాంజనేయ సుగ్రీవాదులను దీసికొని వచ్చెదను. కపులారా! వీరికిక్కడనే [illegible] (నిష్క్రమించును)

కపులు—అట్లే చేసెదము. సత్వరముగా రమ్ము.

(రామ రామాంజనేయ సుగ్రీవ విభీషణులు)

రాము—హా లక్ష్మణా! హా ప్రాణసఖా!

[illegible] మోక్కలంచము [illegible] • కోటి [illegible] మొక్క జలంబె [illegible]
[illegible] మొక్క [illegible] • [illegible] యుగ్ర [illegible] మొక్క జటగా
[illegible] • [illegible] నుండి [illegible]
[illegible] • [illegible] తమ్ముఁడా॥

హా! [illegible] నిన్ను సంతోషంబునఁ గొంపోయి [illegible] సుమిత్రకేమని చెప్పుదును గాతండ్రీ,
[illegible] • [illegible] దండిత్రికిఁ జెప్పుదు, నీ
[illegible] • [illegible] కరుఁ దెల్పుదు; నీ
[illegible] • [illegible] నీకు వచింపనౌ, హా
[illegible] • [illegible] నెక్కడకక్కటా॥

హా! నాయనా లక్ష్మణా! నీవంటి తమ్ముఁడు నావంటి [illegible]
[illegible]

చ॥ [illegible] • [illegible] గా
[illegible] • నాదటఁగాచుచు [illegible]
[illegible] • హా [illegible] హా •
[illegible] భుజ [illegible] • [illegible] సాకిల॥

ఆసముద్రమైన దాటఁగలనుగాని యీ దుఃఖసాగరము నెట్లు తరింపఁగలనురా హా నా లక్ష్మణా!

చ॥ ప్రియమగు సామ్రాజ్య రాజ్యమును • [illegible] గాని, [illegible]
ప్రియతరమైన [illegible] • [illegible] గాని [illegible]
ప్రియ [illegible] సియొ [illegible] • [illegible] గాని [illegible]
సియ [illegible] • [illegible]॥

[illegible] ? [illegible] ? [illegible]
నాకేమి [illegible] ? [illegible]
రాదా ? [illegible]
[illegible] ?

సుగ్రీ——(లక్ష్మణుని స్పృశించి) [illegible]
రామవా ! [illegible]
లు వెంటనే [illegible]

ఆంజ——ఇదే వచ్చుచుంటిని [illegible] (సం [illegible]
[illegible])

రామ——అయ్యో ! విభీషణా ! [illegible]
ను ఉపకారము చేయ లేను. [illegible]
[illegible] లక్ష్మణ [illegible]
గలదు ? హా తమ్ముడా, లక్ష్మణా !

విభీ——దాశరథీ ! చింతపడిల్లుము. [illegible]
డిప్పుడే వచ్చును.

సుగ్రీ——అయ్యా శాంతిల్లుము [illegible]
వచ్చియుండును.

రామ——అయ్యో ! [illegible] కేమి సంభవించునో [illegible]
[illegible] చేసిరో లేకున్న [illegible] రాకుండునా ?

సుగ్రీ——అదుగో వచ్చుచున్నాడు.

ఆంజ——(సంజీవినో [illegible]) ఇదిగో సంజీవకరణి.

సుగ్రీ——(లక్ష్మణునకు సంజీవినివ్వను)

లక్ష్మ——అన్నయ్యా, నమస్కారము. [illegible] ?

సుగ్రీ.— పావని! ఇంత ఆలస్యము చేసితివేల?

ఆంజ.— [illegible] రాక్షసుల [illegible] ఆర
[illegible] ముని వేషము [illegible] వనము
[illegible] గల్పించినాడు [illegible] దాపాయిమ్ము [illegible]
[illegible] నేబోవ
[illegible] దాపింప నదికొంక
[illegible] గల్పించవలెనని
[illegible] బలిమాన్చితి.
ఈ [illegible] కష్టము [illegible] పడినది. ఏమైననేమి
[illegible] బతికినాడు మనకంతయు
[illegible]

[illegible] ఎంతకష్టపడితివి.

[illegible] మాయనుతికే
[illegible]
[illegible] ఆసుకే
[illegible] పుణ్య [illegible]

[illegible] మునరింపు • గలిగినావు
[illegible] మన్నియ బల్వలంబుగ దాటి • వచ్చినావు
[illegible] సమాగాదౌత్యంబు • నడపినావు
[illegible] ఫవవాలవహ్ని చే • గాల్చినావు
[illegible] యామిత్రపుత్రునకు [illegible] ప్రాణంబు • జోసినావు
[illegible] నీతులు [illegible] • స్వప్నమునను

సుగ్రీ.—

తే॥ గీ॥ అసమ కాంతిల నెలకొల్ల • [illegible] రించి
[illegible] • [illegible]
[illegible] • [illegible]
[illegible] • ముఖమునంగ॥

చ॥ ప్రియమగు బ్రాజ్యరాజ్యమును • వీడి సహింపఁగ నేర్తుఁగాని, యా
ప్రియతర్యుఁడైన మజ్జనకు • వీడిచరింపఁగ నోర్తుఁగాని మ
త్ప్రియ కడఁ బాసియెట్లో భ • రింపఁగఁ జాలుదుఁ గాని నన్నుఁ బా
సియరని మేషప్రీకవ • సింపఁగఁజాలను సుమ్ము లక్ష్మణా!॥

వాయునా, నాపైఁగినుమా? ఎంతోడవేమి? అరణ్య నాకేమియుఁ జెప్పకయే లేచిపోతివా? నన్నుఁగూడ నీవెంటఁగొనిపోరాదా? నన్ను క్షణమైనను విడవఁజాలని వాఁడవు నేఁడెట్లు నన్నుంచుదువు తండ్రీ?

సుగ్రీ—(లక్ష్మణుని స్పృశించి) ఇఁకను ప్రాణమున్నది భయము లేదు రామనా! విచారింపకుము ఊరడిల్లుము ఆంజనేయా! నీవుపోయి వెంటనే సంజీవకరణిఁ గొనితెమ్ము, ఆలస్యము సేయకుము.

ఆ.జ—ఇదే పోవుచుంటిని నేనిక్కడనున్నట్లుగ వచ్చెదను (నిష్క్రమించును)

రాము—అయ్యా విభీషణా! నీయన్న దరికి నీవు పోయియు నీకు నుపకారము చేయలేను. కపులారా! మీరుంగూడ మీమార్గమున బొండు. లక్ష్మణవిహీనుఁడ నగుచు నేమి కేవించెదను గలఁడు? పోతిమ్ముఁడా, లక్ష్మణా!

విభీ—దాశరథీ! ఊరడిల్లుము. హనుమంతుఁడు సంజీవికై వెళ్ళినాఁడిప్పుడే వచ్చును.

సుగ్రీ—అయ్యా శాంతిల్లుము మన మారుతి యీపాటికిఁ దిరిగి వచ్చియుండును.

రాము—అయ్యా! తోవలో నతనికేమి సంభవించినదో రాక్షసు లేమిహాయి చేసిరో లేకున్న నతఁడీపాటికి రాకుండునా?

సుగ్రీ—అదుగో వచ్చుచున్నాఁడు.

ఆంజ—(సంజీవితో ప్రవేశించి) ఇదిగో సంజీవకరణి.

సుగ్రీ—(లక్ష్మణునకు సంజీవినిచ్చును)

లక్ష్మ—అన్నయ్యా, నమస్కారము. ఏడీ రావణుఁడు?

షష్ఠాంకము.

సుగ్రీ—పావనీ ఇంత ఆలస్యము చేసితి వేల ?

ఆంజ—కాలనేమి యను రాక్షసుఁడు నన్నుఁ జిక్కులఁ బెట్టినాఁడు. ఆర క్కసి మునివేషముఁ దాల్చి [illegible] నాకొఱకై వల్లెఁ బెద్ద వనము [illegible] గల్పించినాఁడు. నే నాతని దాహమిమ్మని యడుగ నతండు [illegible] కమలాకరంబునకుఁ బొమ్మనుటయు వచ్చెయని నేఁబోవ గా నచట నే నొక మొసలిచేఁ బట్టువడితిని దానిఁ జంప నది యొక కన్యక యయ్యెను. [illegible] నాకాలస్యముఁ గల్పించవలెనని కాల నేమి యొనర్చిన మోసకృత్యము నెఱింగి వానిం బరిమార్చితి. ఈ మొదలైన కష్టము లెన్నియో సంభవించినవి. ఏమైననేమి మాటదక్కినది. మనలక్ష్మణస్వామి బ్రతికినాఁడు మనకంతయే కావలసినది.

రామ—అకటా ! పావనీ, ఎంతకష్టపడితివి.

తే. గీ. సుందరాకారుఁ గావింపు • మహితమతికిఁ
[illegible]పు సేయఁగఁ [illegible]తువు • [illegible]లవని
[illegible]ఫలపుష్పములనిచ్చు • [illegible]
బూని [illegible] • పుత్రులట్లు!

సీ. పదినాళ్ళ [illegible] • మముఁ జేర్చి కపిరాజు చెలికార మొనరింపఁ • గలిగినావు
భక్తి సీతాన్వేషణా • ర్థము గొప్ప మున్నీరు పల్వలంబుగ దాఁటి • వచ్చినావు
విరహార్తి దుఃఖిల్లు • వరదంపతులకు సంతసముగా దౌత్యంబు • నడపినావు
పౌలస్త్యులు మిడుతలై • పడి మాఁడ లంకను ఘనవా[illegible]చేఁ • గాల్చినావు
ఇప్పుడు సంజీవిఁ గొనితెచ్చి • యీ సుమిత్రా పుత్రునకు నిల్పి ప్రాణంబు • బోసినావు
వేగ భ్రాతృభిక్షను నాకుఁ • బెట్టినావు భళిర నీ మేలు మఱతునే • స్వప్నమునను

సుగ్రీ—

తే. గీ. అసురకాంతల నెఱికట్లు • వనుకరించి
యురులు విరిసెను; పరపక్షు • [illegible]ప్పనవ్వఁగ
బలుఁగు లోఁగఁగూసెఁ; దెలివారెదెఁ • బూర్వదిక్కు
మూర్ఛఁ దేరిన సౌమిత్రి • ముఖము నంగ!

విభీ—నాథా, ఇప్పుడు మాయన్న పాతాళహోమమును జేయ దీక్షి
  తుండై యున్నవాఁడు. ఆ హోమమునకు భంగము కలుగఁజే
  యవలెను. లేనిచో మనకు జయము సున్న.

సుగ్రీ—ఆహోమమును బాడుచేయుటెట్లు?

విభీ—అతనికిఁ గోపము మెండు. భార్యనీడ్పించి తెచ్చి యతనియెదుట
  నుంచినచో రోషముచే హోమమువిడిచి మనపైకివచ్చును

లక్ష్మ—మనయంగదు నాపనికి బంపుదము.

సుగ్రీ—నేఁబోయి అంగదు నందు కేర్పాటు చేసెదను,

(నిష్క్రమించును.)

రాము—రావణుఁడు పాతాళహోమము నెక్కడ చేయుచున్నాడు?

విభీ—దేవా, చూడు మానైఋతి పాతాళహోమ దీక్షితుండై
  దశకంఠుఁడు గూర్చుండియున్నవాఁడు.

(అంగదుఁడు మండోదరి కొప్పుఁబట్టి యీడ్చుకొనివచ్చును)

మండో—హా! నాథా!

చ॥ మయునకు ముద్దుకూతునను • [illegible] భవ [illegible]
  త్రియమునుఁ గెల్చినట్టి ఘను • [illegible]
  క్కయి వనుఁ గాంచనైతిమెక • [illegible]
  గయికొని భర్తకోర్చుమటఁ • [illegible]
  హామనోహరా

చ॥ క్రమముగ యుద్ధభూమిని బ • రాక్రమ [illegible]
  ఘనులనుఁ గూల్చఁగావలెను • [illegible]
  త్రియునకు నాహుతింబలెను • దద్దయ [illegible]
  విమతున కొప్పగించియుట • వేళ్ళ నొనర్చుట పౌరుషేయమే॥
  అకటా! నాకుమామఁడు [illegible] నాకుఅంది కుంభ
కర్ణుడైనను బ్రతికియుండి లేని యీవానిగుని దుండగము [illegible]వచ్చునా?
అకటా నేనెంతని ర్భాగ్యురాలను! హామనోహరా!

తే॥ గీ॥ రాముఁడనఁగఁ గేవలము నా • రాయణుండె
అవని క్రోఁతులే దేవత • లనుచు నీకుఁ
బెక్కు సార్లు చెప్పిన • వినక పోతి
వకట యిపుడైన సీత నీ • యంగరాదె.

(ప్రవేశము రావణుఁడు సక్రోధుఁడై)

రావ— ఉ॥ ఓరిమదాంధ! యోరికలు • పోక్కటవిగ్రహ యుద్ధమందు నీ
వ్రారక చప్పవిల్లివలె • నుంటివి నేఁ దశమావరిఁగచుకే
లారసి కశ్యపోహకుని • యాకృతి వానతి చీల్చి తెచ్చి పె
న్నారి యవట్టినావు నిను • గండలుగాఁ దెగఁగోతుఁ జూడరా॥

అంగ— (మండోదరిని విడిచి) ఓరోరీ మూర్ఖా!

ఉ॥ చేవయుఁబింక పెంపువిల • సిల్ల యధేచ్ఛగఁజోయి రాక్షసుల్
భావము లేదిచూడఁగ భ • వత్పతి వానరుఁడీల్చి తెచ్చి నీ
తావున నయుఁ జెగాడి మఱి • తస్కర తాపసవేషధారియై స్త్రీ
నీవలె దొంగిలించి యవ • నీజను క్రిందను ద్రొక్కలేనురా॥

రావ— ప్రియులారా!

మ॥ దివిజానీకము చేతనైన • యూ • దేవేంద్రుచేనైన నఁ గే
శవుచేనైనను భర్గుచేతనైన నేఁ • టాఁకుంచుకోఁ బ్లబ్జనం
భవుచేఁ గొంటిశరంబు దేవతల నా • స్త్రాణక్లంబుఁ జేకొన్న పె
న్దవరాన్ మర్త్యుఁడు గెల్చునన్న వెతమూ • ంగిట్టిపెట్టంగదే.

మఱి యూఁ చేసితివి!

తేగీ॥ కలవ రాముని పీకక్రమై • గెలువఁజాలిన
సమరతలమందు నతనిచేఁ • జచ్చినపుఁ
గావలయుఁగాని వేసమా • ర్గాబుఁదొక్క
నం తేనూ నానుదోవిశ్చ • యంబు వశఁపె॥

మనోహారిణీ! నీవిఁక బొమ్ము.

మండో— భాగ్యము. (నిష్క్రమించుచున్నది.)

రావ— ఓరోరి, నరాధమా, రామా! నీవా నన్ను జయించువాఁడవు!

తే॥ బ్రహ్మ మెప్పించి వరములఁ • బడసి నాక
విభుఁడు మున్నగువారిచే • వెట్టిఁగొనితి
ధీరుల న్జూచి హరిహాసల్ • ధృతిదొఱంగి
పారిపోదురు నీవెంత • పాలుఁ బోతి

రాము — ఓరీ రాక్షసాధమా!

ఆ॥ వర్ణశాలవద్ద • పాపమో దుర్మతి
విల్వైతి వొక్క • నిమిషమైన
మానసపర్య నీవు • నీసోదరులు సుతుల్
గూడియనుభవింత • గోరినావె ?

నానాదానవ వీరానీకంబుల రూపుమాపిన యీవిల్లు నీకై యెదురుచూచుచున్నది రమ్ము

రావ — ఏమిరా నీప్రగల్భములు?

సీ॥ సూక్ష్మంబుగా బట్టి • స్థూలభంబుగా నెట్టి విఱిచి వేయఁగ జీకు • విల్లుగాదు
జవసత్వములఁ జూపి • చయ్యనఁ గదలించి యవల నెట్టఁగ మొండి • శివముగాదు
తెలివితక్కువక్రోఁతి • బలఁగము ల్మెచ్చఁగా ధరఁగూల్చుటకు నేను • తాళ్లు గావు
చెంతకు రాలేక • చెట్టుచాటుననుండి కొట్టివేయుటకు — • క్రోఁతి గాదు
నిన్ను నీవిల్లు నీకేళ • నిచయములనుఁ గణములో రూపుమాపెదఁ • గనుము వాడు
హొరిలనీపటాటోపంబు • చాలువింక ఆఁడరక్కసిఁ జంపిన • యధమనరుఁడ!

రాము — అటులనా? ఐన నిదిగో కాచికొనుము [బాణము వేయును]

రావ — హా! హా! [అని నేలపైబడి]

మ॥ తనచే సర్వసురవ్రసంఘములచే • దైత్యాళిచే వజ్రిచే
ననవిల్కానివిరోధిచే • దురములో • నన్నేను చావకుండఁగా
వనజాతాసనుఁ డిచ్చినట్టి వరముం • బాటింపకీర్తిఁ దా
నను జంపించెఁ గాని లేక నరుఁడా • సన్నంపువాఁ డిద్ధరన్
అక్కటకటా ఎంతమోసము!

చ॥ అవసరమొంచకే నకట! • యజ్ఞతఁ దొట్టితి గుట్టుమట్టులన్
వివరముగా నెఱింగిన వి • భీషణుఁ జుల్కనఁ జూచి వాని నే
నవలకుఁ బంపఁబట్టితిమె క • దా ఫలియించెను నాకు నిట్టివి

ప్లవమిపుడింటిగుట్టు తుది • లంకకుఁ జేటొదవించె నక్కటా!
హా దైవమా!

31 సోదరవాక్యముల్ వినక • సూక్తులఁదెల్పిన కన్నతండ్రిఁ
జీదఱఁ జెంది కన్నుమని • సీనుమ్ముగోరిన భార్యనైన మ
ర్యాదగఁ బోషింపఁజీన మ • హాఘము యీవిధిఁ దెచ్చె జాలు నా
కో మరిలోపహార నను • నొయ్యనఁ జేకొనఁబోవు గానక్రక!
ఓతండ్రీ! జగద్రక్షకా!

నరుఁడీలోకము బాసిపోవునపుడ • న్నల్లనుల్లాంగ్రదు న్నుతుల్
వరసంబంధులు వెంటరారు మఱి దే • వా! నివుగాలి త్రిగెని
ర్భరపుణ్యమేముడి వెంబడింతు జగదీ • శా! నిక్కపుందండ్రి నా
భరమే నీయది యేమిచేసెదవో న • న్బాలించి రక్షింపవే!

॥ హా! సోదరవర్యా! (ప్రాణములు విడుచును)

హాదనుజాన్వయాభరణ • హాఘనసింహళి సార్వభౌమ! హా
సోదరవర్య! హాశ్రితస • ముత్కరపోషణ! హాధురంధరా!
హాదివిజౌఘభీకరమ • హాత్తరదోర్బలధీపరితాప! హా
మాదురదృష్టహేతువున • మానుడిఁ బట్టక పోతి వక్కటా!॥

రాము—విభీషణా! ఊరడిల్లుము. విచారించిన నేమిలాభము? రావణు
నిఁ గొనిపోయి దహనసంస్కారములఁ గావింపుము.

విభీ—(రావణునిఁ దీసికొనిపోవును).

సుగ్రీ—నేఁబోయి భూపుత్రికి మేలువార్త దెల్పెద (నిష్క్రమించును).
(సుగ్రీవ విభీషణులు సీతతోఁ బ్రవేశింతురు)

సీత—హానాథా! (అనిదగ్గఱకుఁ బోఁబోవ)

రాము—దూరముగానుండుము.

స్నేహముఁ జేసితీ ప్లవగ • శేఖరుతో మహితాబ్ధిదాఁటి నే
నాహవమొనర్చి దను • జాధిపుఁగూల్చితి వాదుకీలిశ
సాహసమొప్ప నిల్పుటకు • సాకితి నిన్నటుగాని నీపయిన్
మోహముచేత గాదుసుమి • మోదముగాఁ జను కొందుకేనియున్

సీత—హా నాథా! నాకష్టములకడ తేఱెనని కొంటిని. మీపాదారవింద
దర్శనమెప్పుడగునా యని యింతకాలము నిరీక్షించుచున్న నన్ను
పరిత్యజింపఁదగునా? నేను పతివ్రతాగుణము నన్నేలికొనుదును.

(పేర్చిన యగ్నికుండముఁ జూచి)

శా॥ నేనే సద్గుణధన్యనై మఱి నే నే రామభూపాలు సా
తేనిం జిత్తమునిల్పినట్టి సతినై • నేనిక్ మహాసాధ్వినై
తేనిం భూసతి నన్నుఁగన్నదియె చూడా • నేనిక్ జనాభీలమై
ధ్వానజ్వాలల వెల్గు విజ్వలనమే • పాపై ననుంగావుతన్॥

(అని యగ్నికుండములో దూఁకుచున్నది. అగ్ని చల్లాఱుటను
చూచి అందఱు నాశ్చర్యపడుదురు.)

రాము—ప్రేయసీ! నీవు మహాపతివ్రతవు. సందియము లేదు,

చం॥ దనుజునికొంగిలిన • దారనుఁ జేకొనె వెఱ్ఱిరాముఁడం
చనయముగా నినుం జనము • లాడకయుండఁగ నీమహాత్మ్యముం
గనఁబడఁజేసినాఁడ లల • నా! నినుఁ బాసి విమేమనైన నే
మనుదును? కడ్డకష్టములు • మాయఁగఁ గౌఁగిటఁ జేర్పవే నన్॥

(ఇద్దరు కౌఁగిలించుకొందురు.)

లంకారాజ్యమునకు విభీషణుని రాజుగాఁ జేసి మనమందఱము
సుఖముగా పుష్పకం బెక్కి అయోధ్యకుఁ బోవుదము.

మంగళ—

సీ॥ తల్లిదండ్రులయాజ్ఞఁ • జెల్లించి యీరామువలె ప్రజల్ సత్కీర్తిఁ • బడయుఁగాక
అన్నదండ్రిగా • నరసి యీసౌమిత్రివలెఁ ప్రజ ప్రఖ్యాతి • వెలయుఁగాక
పతిని దైవంబుగాఁ • బాటించి యీసీతవలె స్త్రీజనంబుల • మెలఁగుఁగాక
స్వామికార్యముఁ దీర్ప • భక్తి నీమారుతివలె ప్రజ స్వామిని • గొలుచుఁగాక
వాస్తవముగ సుగ్రీవు • వలెను ... స్నేహబంధంబు దైవారఁ • జెలఁగుఁగాక
జంకుగొంకులేక విభీ • షణునివలెను ప్రజయు ధర్మపథమున • నడచుఁగాక॥

అందఱు—తథాస్తు, తథాస్తు, తథాస్తు.

షష్ఠాంకము. సమాప్తము.



తప్పొప్పుల పట్టిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు	పుట	పంక్తి	తప్పు	ఒప్పు
8	6	డియ్యవని	శ్రీయుమని	68	8	దమజు	దనుజు
10	4	కలవర	కలరవ	68	18	సుగము	నగము
19	11	ఘోరముం	భుస్తలుం	70	14	జాలిదే	జాలనే
29	18	పచారము	పంచారము	72	9	వారము	పరవ
31	8	జ్ఞానభ క్తి	జ్ఞాన క్తి	72	21	సితా	సీత
31	8	మారిమి కాదు	మాలిమి కాదు	78	10	సుగ్రంబీ	సంగ్రంబీ
				83	12	గుంకమ	గుంకుము
				85	22	పేయును	పేయము
56	18	పెర్విని స్తున	పేగలదా నను	87	1	మదియు	మదయు
		నుండలేదో కో	పంచయమిార్వరా	9[illegible]	17	గర్వి	గార్వి
60	18	వదికి	దిన	92	16	స్థుగోళ్లు	స్థకింగోళ్లు
60	16	చింతలు	చిరుతలు	93	8	చుట్టును	చుట్టును
61	16	బ్రోలు	బ్రోలు	95	1	వలవి	వలగది
62	20	ఎవ్వరు	ఎవ్వరును	100	8	క్రమక్రమ	క్రమక్రమం
63	7	వేడె	లేడె	103	10	మద్దియుండు	మదియుసు
64	1	బుట్టె	పుట్టె	108	2	గేవమంద	భేవముంద
64	22	వారిధు	వారిధి	105	22	వచ్చినను	వచ్చినవ
64	28	పోవలె	పోవుదె	109	8	పళ్ళ	పళ్ళి
65	2	నాగలి	లేల	110	7	కేళ	కేళి
65	7	నేల	సుకృతి	111	4	నైన	నేన
65	8	సుకృజే	శిలమోల	112	5	[illegible]	లేక
65	19	శిలహారమిచి	ఇడి	112	24		

ఇందువచ్చు పాత్రలు

పురుషులు.

1 దశరథుడు
2 వసిష్ఠుడు
3 రాముడు
4 లక్ష్మణుడు
5 భరతుడు
6 [illegible]
7 గుహుడు
8 మొ॥ పల్లెవాడు
9 రెం॥ పల్లెవాడు
10 రావణుడు
11 కుంభకర్ణుడు
12 విభీషణుడు
13 ఇంద్రజిత్తుడు
14 ఆంజనేయుడు
15 సుగ్రీవుడు
16 శార్దూలుడు
17 ఋషి
18 ఋషులు
19 బాలకుడు

స్త్రీలు.

1 కైక
2 మంథర
3 సీత
4 కౌసల్య
5 శూర్పణఖ
6 త్రిజట
7 కైకసి
8 మండోదరి
